పేజీలు :12
వెల :5/-

# మీడియా టుడే

జాతీయ తెలుగు దినపత్రిక
www.mediatodaydaily.com

మన మీడియా - మన సమాజం

N 24 NEWS
AWJA NEWS
MEDIA TODAY

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Rajamandri, Chittur, Visakhapatnam prakasham

సంపుటి : 01 | సంచిక : 26 | ఆదివారం 26-4-2026 | పేజీలు 12 | వేల 5/-



పేజీలు :12
వెల :5/-

జాతీయ తెలుగు దినపత్రిక www.mediatodaydaily.com

# మీడియా టుడే

మన మీడియా - మన సమాజం

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Rajamandri, Chittur, Visakhapatnam prakasham

సంపుటి : 01 | సంచిక : 26 | ఆదివారం 26-4-2026 | పేజీలు 12 | వెల 5/-

# మారిన మనిషి..
# మరమనిషి



## కేసీఆర్ రాజకీయ పరిణతి కోల్పోయి మాట్లాడుతున్నారు

**అవినీతి చేసిన పందికొక్కులను పక్కనే పెట్టుకొని.. నన్ను పార్టీ నుంచి సస్పెండ్ చేశారు.**

**3.5 కోట్ల మందికి అమ్మనవుతా**

**మునీరాబాద్ సభలో కవిత**

**పార్టీ పేరు 'తెలంగాణ రాష్ట్ర సేనగా' ప్రకటన**

**పసుపు, నీలం, ఆకుపచ్చ రంగులతో పార్టీ జెండా**

**కేటీఆర్‌కు పెద్దగా ఏమీ తెలియదని తీసిపారేసిన కవిత**

హైదరాబాద్, మేడ్చల్, ఏప్రిల్ 25 మీడియా టుడే

"బీఆర్ఎస్ కోసం నా చెమట, రక్తం, సమయం ధారపోసి పనిచేశా. కష్టపడి తెలంగాణ తెచ్చుకున్నం. కానీ, మనం కలలు కన్న తెలంగాణ రాలేదు. మన కలలు ఇప్పటికీ నిజం కాలేదు. కేసీఆర్ ఆధ్వర్యంలో ఉద్యమ రథం దారి తప్పింది. సామాజిక రథ చక్రం విరిగి ముక్కలైంది. ఆనాటి కేసీఆర్ వేరు. ఈనాటి కేసీఆర్ వేరు. ఆనాడు చేనేత కార్మికులు చనిపోతే.. బిచ్చమెత్తి సాయం చేసిన వ్యక్తి కేసీఆర్. ఈనాటి కేసీఆర్ మర మనిషి, మారిన మనిషి" అంటూ తండ్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై కల్వకుంట్ల కవిత తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఆయన మన మనిషి కాదని, గుంట నక్కలు, తోడేళ్ల చేతిలో బందీగా ఉన్నారని, ఆత్మ లేని మరబొమ్మగా మారారని ఆక్షేపించారు. ఇవి సంతోషంతో చెబుతున్న మాటలు కాదని, దుఃఖంతో చెబుతున్న మాటలని అన్నారు. మేడ్చల్ జిల్లా మునీరాబాద్‌లోని అద్వయ కన్వెన్షన్‌లో శనివారం ఉదయం పార్టీ ఆవిర్భావ సభను నిర్వహించారు. తమ పార్టీ పేరును తెలంగాణ రాష్ట్ర సేన (టీఆర్ఎస్)గా ప్రకటించారు. అనంతరం సభలో మాట్లాడుతూ.. ఈరోజు తన జీవితంలో మరచిపోలేని రోజు అవుతుందని చెప్పారు. బీఆర్ఎస్‌లో ఆత్మ పోయిందని, అందుకే తన పార్టీకి తెలంగాణ రాష్ట్ర సేన అనే పేరు పెట్టానని చెప్పారు. 'బీఆర్ఎస్ నుంచి కేసీఆర్ తొలి ముఖ్యమంత్రి అయ్యారు. మంచి సాలు తీయాల్సి ఉండె. నీళ్లు, నిధులు, నియామకాల నినాదంతో తెచ్చుకున్న తెలంగాణలో పదేళ్లలో నీళ్ల కోసం బీఆర్ఎస్ లక్షా 89 వేల కోట్లు ఖర్చు చేసింది. కేవలం 14 లక్షల ఎకరాలకు మాత్రమే నీళ్లు ఇచ్చింది. పాలమూరు, కాళేశ్వరం ప్రాజెక్టుల కోసమే లక్షా 21 వేల కోట్లు ఖర్చు చేసింది. కేంద్రంతో గొడవ పెట్టుకోకపోయి ఉంటే పాలమూరు- రంగారెడ్డి పూర్తయ్యేది" అని వ్యాఖ్యానించారు.



**పిల్లలు తప్పు చేస్తే వదిలేస్తామా!?**

ప్రజలకు కష్టం వస్తే కూడా కేసీఆర్ బయటకు రావడం లేదని, 'అయ్యా కేసీఆర్ రావాలి' అని పిలిచినా రావట్లేదని కవిత తప్పుబట్టారు. "వెలుగుమట్లలో, హైదరాబాద్‌లో ఇళ్లు కూల్చేస్తే వచ్చారా!? 'అయ్యా కేసీఆర్' రావాలి అంటే కూడా రాలేదు. నాడు ఆర్డీఎస్ కోసం పాదయాత్ర చేశారు. కానీ, పాలమూరు కోసం ఏమీ చేయలేదు. ఆనాటి కేసీఆర్ అయితే అక్కడే కుర్చీ వేసుకొని దాన్ని పూర్తి చేసేవారు. ఆనాటి కేసీఆర్ వేరు. ఈనాటి కేసీఆర్ వేరు. నాడు చేనేత కార్మికులు చనిపోతే బిక్షమెత్తి సాయం చేశారు. సింగరేణి గనిలో కార్మికుడు చనిపోతే చూసి వచ్చారు. ఇప్పుడు ఎక్కడ చిన్న కష్టం వచ్చినా ఆ సారు రారు. చేవెళ్ల దగ్గర కష్టమ్మొస్తే వచ్చారా? ఇప్పుడు ఆయన మారిన మనిషి. మర మనిషి. తెలంగాణ ఏర్పాటు తర్వాత ఆ ప్రేమ ఏమైంది!? అధికారం ముందు మమకారం తగ్గిపోయిందా!?" అని నిలదీశారు. ఎప్పుడైతే అధికారం వచ్చిందో అప్పుడే బీఆర్ఎస్‌లో అమ్మతనం, మమకారం పోయిందన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో కర్కోటక పాలకుడి పాలన నడుస్తోందని, అర్ధరాత్రి ఇళ్లు కూలగొడుతుంటే ఆదుకోవాల్సిన మన పాత కేసీఆర్ ఎక్కడ ఉన్నాడని నిలదీశారు. తనను ఓడించడం ద్వారా ప్రజలు తప్పు చేశారని కేసీఆర్ అంటున్నారని, మన పిల్లలు తప్పు చేస్తే వదిలేస్తామా!? అని నిలదీశారు. కేసీఆర్ రాజకీయ పరిణతి కోల్పోయి మాట్లాడుతున్నారని విమర్శించారు. మారిన కేసీఆర్ పంజాబ్,గుజరాత్, బిహార్‌కు పోయారని, రాష్ట్రంలో మొత్తం పీకి కట్టలు కట్టామని నేషనల్ పార్టీ అంటూ వెళ్లారని ఎద్దేవా చేశారు. అధికారంలో ఉన్నప్పుడు తెలంగాణ ప్రజలను పట్టించుకోలేదని, పట్టించుకుని ఉంటే పాలమూరు రంగారెడ్డి పారకపోయేదా!? అని ప్రశ్నించారు. ఇక, కేటీఆర్‌కు పెద్దగా ఏమీ తెలియదని కవిత తీసిపారేశారు.

# బకాసుర పార్టీ.. బీజేపీ

## ఎంత తిన్నా ఆకలి తీరదు

**శివసేన (ఉద్ధవ్‌థాకరే) నేత సంజయ్‌రౌత్..**

ముంబై, ఏప్రిల్ 25: మీడియా టుడే



ఒక్క రోజులో ఏకంగా ఏడుగురు రాజ్యసభ ఎంపీలు బీజేపీలోకి వెళ్లిపోయిన నేపథ్యంలో.. ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్)కి పలు విపక్ష పార్టీలు సంఘీభావం ప్రకటించాయి. శివసేన (ఉద్ధవ్‌థాకరే) నేత సంజయ్‌రౌత్.. బీజేపీని బకాసురునితో పోల్చారు. మహాభారతంలో బకాసురుడనే రాక్షసుడికిఎంత తిన్నా తీరనంత ఆకలి ఉంటుందని, ప్రస్తుతం బీజేపీ కూడా అలాగే తయారైందన్నారు. బీజేపీకిలోకి ఫిరాయించిన ఏడుగురు ఆప్ ఎంపీలు పేజ్ 3 నాయకులని (మీడియాలో కనిపించే సెలబ్రిటీలు), ఆర్థిక ప్రయోజనాలు కాపాడుకునేందుకే వాళ్లు పార్టీ మారారని ఆరోపించారు. అన్ని పార్టీల్లో ఉన్న చెత్త అంతా ఈ విధంగా బీజేపీలోకి వెళ్లిపోవటమే మంచిదని, దీంతో బీజేపీ డంపింగ్‌యార్డుగా మారుతుందన్నారు. బీజేపీలోకి ఫిరాయించిన ఆప్ ఎంపీ రాఘవ్‌చద్దా.. ఒకప్పుడు బీజేపీని గూండాల పార్టీగా అభివర్ణించారని గుర్తు చేశారు. చద్దాతోపాటు పార్టీ మారిన మరో ఆప్ ఎంపీ, లౌలీ యూనివర్సిటీ వ్యవస్థాపకుడు అశోక్ మిత్తల్‌పై ఈడీ దాడులు జరిగిన నేపథ్యాన్ని ప్రస్తావిస్తూ.. బీజేపీ రాజకీయాలు ఎంత సిగ్గుమాలినవో అందరికీ తెలుసన్నారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇటీవల భారత్‌ను నరకంతో పోల్చిన విషయాన్ని పేర్కొంటూ.. నరకం అంటే ఎలా ఉంటుందో బీజేపీ చూపిస్తోందని రౌత్ విమర్శించారు. తన ను కూడా మనీల్యాండరింగ్ పేరుతో ఓ తప్పుడు కేసులో ఇరికించి, బీజేపీలోకి రావాలని తీవ్ర ఒత్తిడి తెచ్చారని, జైలుకు వెళ్లటానికైనా సిద్ధమేగానీ.. పార్టీకి ద్రోహం చేయనని చెప్పానని రౌత్ పేర్కొన్నారు. 2022లో రౌత్ సదరు కేసులో అరెస్టై జైలుపాలైన సంగతి తెలిసిందే. ఇండియా కూటమికి చెందిన మరో పార్టీ డీఎంకే కూడా ఈ పరిణామాలపై తీవ్రంగా స్పందించింది. భారతదేశంలోనే అత్యంత నీచమైన రాజకీయ పార్టీ బీజేపీ అని డీఎంకే అధికార ప్రతినిధి ఇళన్ గోవన్ పేర్కొన్నారు. 'అధికారంలోకి రావటానికి వాళు ఎలాంటి తప్పుడు పనులకైనా, రాజ్యాంగ వ్యతిరేక, ప్రజాస్వామ్య వ్యతిరేక కార్యకలాపాలకైనా పాల్పడుతారు. ఎంపీలను, ఎమ్మెల్యేలను పెద్ద ఎత్తున కొనుగోలు చేస్తారు. పలు రాష్ట్రాల్లో బీజేపీలో ఉన్న ఎంపీలు, ఎమ్మెల్యేలు ఇతర పార్టీలకు చెందినవారేనని విషయం దీనిని నిరూపిస్తోంది' అని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ ఎక్స్‌లో స్పందిస్తూ.. 'మోదీ వాషింగ్ పౌడర్‌తో బీజేపీ వాషింగ్ మెషిన్ మళ్లీ వచ్చింది. సిద్ధాంతం, నైతికత అని కబుర్లు చెప్పేవారి అసలు స్వరూపం బట్టబయలైంది' అని పేర్కొన్నారు. ఇదిలా ఉండగా, పార్టీ ఫిరాయించిన ఏడుగురు ఎంపీలపై అనర్హత వేటు వేయాలని రాజ్యసభ చైర్మన్‌ను కోరుతామని ఆప్ ఎంపీ సంజయ్‌సింగ్ శనివారం పునరుద్ఘాటించారు.

# 47 మంది మావోయిస్టుల
# లొంగుబాటు

**డీజీపీ సమక్షంలో లొంగిపోయిన దక్షిణ బస్తర్.. డివిజన్ కమిటీ ఇన్‌చార్జి హేమ్లా ఐతు బృందం**

**ఆ పార్టీలో మిగిలిన తెలంగాణ వారు నలుగురే**

**ఆయుధాల డంప్‌ల కోసం గాలిస్తున్నాం: డీజీపీ**



హైదరాబాద్, ఏప్రిల్ 25 మీడియా టుడే

ఛత్తీస్‌గఢ్‌కు చెందిన 47మంది మావోయిస్టులు డీజీపీ శివధర్ రెడ్డి సమక్షంలో శనివారం లొంగిపోయారు. దక్షిణ బస్తర్ డివిజన్ కమిటీ ఇన్‌చార్జి హేమ్లా ఐతు అలియాస్ విజ్జా తన బృందంతో కలిసి లొంగిపోవడంతో దక్షిణ బస్తర్ డివిజన్ కమిటీ, పీఎల్‌జీఏ బెటాలియన్-1 కనుమరుగైనట్టేనని డీజీపీ తెలిపారు. వీరి లొంగుబాటుతో ఛత్తీస్‌గఢ్ సైతం మావోయిస్టు రహిత రాష్ట్రమైందని, తెలంగాణలోనైతే ఒక్క మావోయిస్టు కూడా అడవుల్లో లేరని స్పష్టం చేశారు. తెలంగాణ ప్రాంతానికి చెందిన మావోయిస్టు పార్టీ అగ్రనేత కేంద్ర కమిటీ సభ్యుడు గణపతి ఆయన భార్య రత్నాభాయి, ఒడిశాలో పనిచేస్తున్న కేంద్ర కమిటీ సభ్యుడు పసునూరి నరహరి అలియాస్ సంతోష్, రాష్ట్ర కమిటీ సభ్యుడు వార్తా శేఖర్ అలియాస్ మంగ్తు మాత్రమే జనజీవన స్రవంతిలో కలవాల్సి ఉందన్నారు. గణపతి ఆయన భార్య మాత్రం అడవుల్లో లేరన్న సమాచారం ఉందన్నారు. 2023లో కేంద్ర, రాష్ట్ర కమిటీల్లో తెలంగాణకు చెందిన వారు 125 మంది ఉంటే ప్రస్తుతం నలుగురే మిగిలారని వివరించారు. శనివారం లొంగిపోయిన వారికి తాత్కలికంగా ఒకొక్కరికి రూ.25వేలు ఇచ్చామని, బ్యాంకు ఖాతాలు తెరిచిన తర్వాత నిబంధనల ప్రకారం వారిపై ఉన్న రివార్డులు అందజేస్తామని చెప్పారు. మావోయిస్టుల ఆయుధాల డంప్‌ల కోసం బలగాలు అడవులను జల్లెడ పడుతున్నాయని తెలిపారు. తెలంగాణను మావోయిస్టురహిత రాష్ట్రంగా ప్రకటించడానికి కృషి చేస్తున్న అధికారులను డీజీపీ ప్రశంసించారు. మావోయిస్టు పార్టీ పేరిట విడుదలైన లేఖ ఉత్తరాది నుంచి వచ్చినట్లు అనుమానిస్తున్నామని తెలిపారు.

## నీతి ఆయోగ్ వైస్ చైర్మన్‌గా అశోక్‌కుమార్ లాహిరి



న్యూఢిల్లీ, ఏప్రిల్ 25 మీడియా టుడే

దేశ అత్యున్నత విధాన నిర్ణాయక సంస్థ అయిన నీతి ఆయోగ్‌ను కేంద్రప్రభుత్వం పునర్వ్యవస్థీకరించింది. పశ్చిమబెంగాల్‌లో బీజేపీ ఎమ్మెల్యే, కేంద్రప్రభుత్వ మాజీ ప్రధాన ఆర్థిక సలహాదారు డాక్టర్ అశోక్ కుమార్ లాహిరిని నీతి ఆయోగ్ వైస్ చైర్మన్‌గా నియమించింది. పూర్తిస్థాయి సభ్యులుగా ఎయిమ్స్ డైరెక్టర్ ఎం.శ్రీనివాస్, క్యాబినెట్ మాజీ కార్యదర్శి రాజీవ్ గౌబా, ప్రముఖ శాస్త్రవేత్తలు కె.వి.రాజు, డాక్టర్ గోబర్ధన్ దాస్, కేంద్ర సైన్స్ అండ్ టెక్నాలజీ కార్యదర్శి అభయ్ కరందీకర్‌లను నియమించింది. ప్రధాని మోదీ శనివారం సాయంత్రం ఎక్స్ వేదికగా ఈ విషయాన్ని ప్రకటించారు. నీతి ఆయోగ్ సభ్యులుగా నియమితులైన వారికి శుభాకాంక్షలు తెలిపారు. కాగా.. అశోక్‌కుమార్ శనివారం మోదీని కలిశారు.

# చర్చలపై పీటముడి..

**పాకిస్థాన్‌కు వచ్చి వెళ్లిపోయిన అరాఘ్చీ**

**ఆ దేశ ప్రధాని, సైన్యాధ్యక్షుడితో సమావేశం**

**మరోవైపు, అమెరికా ప్రతినిధుల పర్యటన రద్దు**



ఇస్లామాబాద్ ఏప్రిల్ 25: మీడియా టుడే

అమెరికా- ఇరాన్ మధ్య రెండోదఫా చర్చలపై పీటముడి వీడటం లేదు. ఆదివారం చర్చలు ఉంటాయని అంతా భావిస్తున్న సమయంలో ఎటువారు అటే ఆగిపోయారు. శుక్రవారం రాత్రి పాకిస్థాన్‌కు వచ్చిన ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాఘ్చీ.. పాక్ ప్రధాని షహబాజ్ షరీఫ్, సైన్యాధ్యక్షుడు అసిమ్ మునీర్‌ను కలిసి శనివారం తిరిగి వెళ్లిపోయారు. అబ్బాస్ పాక్ రావటంతో చర్చల కోసం తమ ప్రతినిధులు జారెడ్ కుష్నర్, స్టీవ్ విట్‌క్ష్?ఫను కూడా పంపుతున్నట్లు ప్రకటించిన అమెరికా.. చివరి నిమిషంలో వారి పర్యటనను రద్దుచేసింది. దీంతో చర్చల ప్రయత్నాలకు విఘాతం కలిగింది. అంతకుముందు తాము అమెరికా ప్రతినిధులతో నేరుగా చర్చలు జరుపబోమని ఇరాన్ ప్రకటించింది. తమ అభిప్రాయాలను, ఆందోళన ను పాకిస్థాన్ ప్రతినిధులకు చేరవేస్తామని ఇరాన్ విదేశాంగ శాఖ ప్రతినిధి ఎస్మాయిల్ బఖయి శనివారం ట్వీట్ చేశారు. కానీ, ఇరాన్ నేతలతో నేరుగా చర్చలు జరిపేందుకు కుష్నర్, విట్‌క్ష్?ఫలను పంపుతున్నట్లు ట్రంప్ రాయిటర్స్ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో వెల్లడించారు. అబ్బాస్ మధ్యలోనే స్వదేశానికి వెళ్లిపోయిన తర్వాత ట్రంప్ ఫాక్స్ న్యూస్ వార్తా సంస్థతో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. 'పాక్‌కు వెళ్లేందుకు మావాళ్లు సిద్ధమయ్యారు. అయితే, కొద్దిసేపటి క్రితమే వారికి అక్కడికి వెళ్లవద్దని చెప్పాను. ఏ ప్రయోజనమూ లేనిదానికి 18 గంటలపాటు ప్రయాణం చేసి వెళ్లాల్సిన అవసరం లేదని చెప్పాను. మావద్ద అన్ని రకాల కార్డులు ఉన్నాయి. వాళ్లకు (ఇరాన్) ఇష్టమైనప్పుడే మాకు కాల్ చేయనివ్వండి' అని పేర్కొన్నారు.

**మలక్కాలోనూ టోల్ వసూలు: ఇండోనేషియా**

హోర్ముజ్‌లో వాణిజ్య నౌకల నుంచి ఇరాన్ టోల్ వసూలు చేస్తున్నట్లు ప్రకటించటంతో మలక్కా జలసంధి నుంచి వెళ్లే నౌకల నుంచి తాము కూడా టోల్ వసూలు చేస్తామని ఇండోనేషియా ఆర్థిక మంత్రి పర్బయా యుధి సదెవా శనివారం ప్రకటించారు. ఈ జలసంధి ఇండోనేషియా, మలేషియా, సింగపూర్ సరిహద్దుల్లో ఉంది. మరోవైపు, ఇరాన్ నుంచి చమురు కొనుగోలు చేస్తున్న చైనాకు చెందిన దాదాపు 40 సంస్థలు, చమురు ట్యాంకర్లు, చమురు శుద్ధి కేంద్రాలపై కఠిన ఆంక్షలు విధించనున్నట్లు అమెరికా ఆర్థిక మంత్రి స్కాట్ బెసెంట్ ప్రకటించారు. ముఖ్యంగా అత్యధికంగా ఇరాన్ ముడి చమురును కొనుగోలు చేస్తున్న హెంగ్లి పెట్రోకెమికల్ రిఫైనరీపై తొలిగా ఆంక్షలు విధించినట్లు చెప్పారు. కాగా, ఇరాన్ ప్రభుత్వం టెహ్రాన్ విమానాశ్రయం నుంచి శనివారం పౌర విమాన సర్వీసులను ప్రారంభించింది.

## అమిత్‌షాపై లీగల్ కేసు వేస్తా మమతా బెనర్జీ



హుగ్లీ: మీడియా టుడే

పశ్చిమబెంగాల్ అసెంబ్లీ ఎన్నికల రెండో విడత పోలింగ్ ప్రచారంలో రాజకీయ ఉద్రిక్తతలు చోటుచేసుకుంటున్నారు. కేంద్ర హోం మంత్రి అమిత్‌షా చేసిన హింసాత్మక వ్యాఖ్యలపై లీగల్ కేసు వేయనున్నట్టు పశ్చిమబెంగాల్ మమతా బెనర్జీ తెలిపారు. హుగ్లీలో శనివారంనాడు జరిగిన ఎన్నికల ప్రచార సభలో ఆమె మాట్లాడుతూ, ఎన్నికలు ముగిసిన తర్వాత టీఎంసీ కార్యకర్తలను 'తలకిందులుగా వేలాడదీస్తాం' అంటూ అమిత్‌షా చేసిన వ్యాఖ్యలు ఒక హోం మంత్రి స్థాయికి తగవని, ఇలాంటి దురుసు పోగడలతో బెంగాల్ ఓటర్ల మనసులు గెలుచుకోలేరని అన్నారు. 'హోం మంత్రి వాడుతున్న భాషను ఏమనాలి? ఎన్నికల తర్వాత జనాలను తలకిందులుగా వేలాడదీస్తామంటూ ఆయన చేసిన వ్యాఖ్యలు ఎంతమాత్రం ఆమోదయోగ్యం కాదు. ఇలాంటి మైండ్‌సెట్ ఉన్న వాళ్లు బెంగాల్‌లో ఎప్పటికీ గెలవలేరు' అని మమత అన్నారు.

# బీఆర్ఎస్ దోపిడీలో కవితకూ భాగస్వామ్యం

**దానిపై ఎందుకు వివరణ ఇవ్వలేదు?: మహేశ్‌కుమార్ గౌడ్**



హైదరాబాద్, ఏప్రిల్ 25 మీడియా టుడే

బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో జరిగిన దోపిడీలో కవితకూ ప్రత్యక్ష భాగస్వామ్యం ఉందని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ ఆరోపించారు. ఆ దోపిడీపై కవిత ఎందుకు వివరణ ఇవ్వడంలేదని ప్రశ్నించారు. తెలంగాణలో ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్ని కొత్త పార్టీలు వచ్చినా తమకు అభ్యంతరమేమీ లేదని, కవిత కొత్త పార్టీ పెట్టడాన్ని స్వాగతిస్తున్నామని చెప్పారు. కేసీఆర్ చుట్టూ గుంటనక్కలు ఉన్నాయా లేక పందికొక్కులు ఉన్నాయా అనే విషయం పదేళ్లు అధికారంలో ఉన్నప్పుడు కవితకు తెలియదా అని నిలదీశారు. సీఎం రేవంత్‌రెడ్డిపై ఆమె చేస్తున్న వ్యాఖ్యలు పూర్తిగా అర్థరహితమన్నారు. రాష్ట్రంలో మహిళా కేంద్రంగా ప్రజాపాలన సాగుతోందని, మహిళా సాధికారతకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. కేటీఆర్‌కు రాజకీయం తెలియదని కవిత చేసిన వ్యాఖ్యల్లో నిజం ఉండొచ్చని చమత్కరించారు. పదేళ్లు అధికారంలో ఉన్నప్పుడు మౌనంగా ఉన్న కవిత.. ఇప్పుడు బయటకు రావడం వెనుక దోచుకున్న సొమ్ము పంచుకోవడంలో వచ్చిన తేడాలే కారణమని కాంగ్రెస్ ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి ఆరోపించారు. సీఎం రేవంత్‌రెడ్డిని కర్కోటకుడు, హిట్లర్ అని విమర్శిస్తే కవితకు మార్కులు పడవని, ఆమె ఎన్ని నాటకాలు ఆడినా ప్రజలు నమ్మరని ఆయన అన్నారు. కేసీఆర్ పదేళ్ల పాలనలో జరిగిన వేల కోట్ల అవినీతిని కవిత పరోక్షంగా అంగీకరించారని కాంగ్రెస్ ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. కాళేశ్వరంలో అవినీతి జరిగిందని తాము మొదటి నుంచీ చెబుతున్నామని, ప్రసంగాలు కాకుండా కవిత అప్రూవర్‌గా మారి ఫిర్యాదు చేయాలని సవాల్ విసిరారు.

# కేఏ పాల్ కూడా పార్టీ పెట్టారు

**ఎన్ని పార్టీలు వచ్చినా బీజేపీకి ఇబ్బంది లేదు: రాంచందర్ రావు**

హైదరాబాద్, ఏప్రిల్ 25: మీడియా టుడే



రాష్ట్రంలో ఎన్ని పార్టీలు వచ్చినా బీజేపీకి ఇబ్బంది లేదని, వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో తమ పార్టీ అధికారంలోకి రావడం ఖాయం అని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు అన్నారు. కల్వకుంట్ల కవిత ప్రకటించిన తెలంగాణ రాష్ట్ర సేనపై ఆయన.. స్పందిస్తూ.. కోదండరాం, కేఏ పాల్ కూడా పార్టీ పెట్టారని వ్యాఖ్యానించారు. శనివారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన జిల్లాస్థాయి నాయకుల శిక్షణ తరగతుల్లో ఆయన మాట్లాడుతూ.. ఎవరు పార్టీ ఏర్పాటు చేసినా, ప్రజల గురించి ఏ పార్టీ ఆలోచిస్తుందన్నది ముఖ్య మని అన్నారు. 'గతంలో టీఆర్ఎస్.. ఇప్పుడు బీఆర్ఎస్.. ఈ పార్టీకి పుట్టబోయే బిడ్డ పేరు కూడా టీఆర్ఎస్ అట.. ! వీరంతా కూడా రాష్ట్రాన్ని దోచుకోవడమే తప్ప చేస్తున్నదేమిటి?' అని ప్రశ్నించారు. రిటైర్డు ఉద్యోగుల బకాయిలను మంత్రుల వేతనం నుంచి ఎన్నాళ్లు ఇస్తారని, మీరు దోచుకున్నమొత్తాన్ని ఇస్తే చాలని సీఎం రేవంత్‌రెడ్డిని ఉద్దేశించి ఆయన వ్యాఖ్యానించారు. తెలంగాణాలో కేసీఆర్‌ది పిట్టలదొర పాత్ర అయితే, కల్వకుంట్ల కవితది పిట్టల దొరసాని పాత్ర అని ఎంపీ ధర్మపురి అర్వింద్ అన్నారు. నిజామాబాద్‌లో ఆమెకు రాజకీయ సమాధి కట్టిందే బీజేపీ అని పేర్కొన్నారు.

# బిడ్డ గడ్డపార దిగుడ్డి

### ఇలాంటి వాళ్ళని ఏంచేయాలి

### రోడ్డుపై అదుపు లేని డ్రైవింగ్ - పక్కనే వెళ్లే వారి లిప్రాణాలు ..ప్రమాదంలో పడేలా వ్యవహారం



**జగిత్యాల మీడియా టుడే- ఏప్రియల్ 25..**
జగిత్యాల పట్టణం లో ప్రధాన రహదారి పై నిత్యం ఇదే తంతు.పొట్ట కుటి కోసం పని చేసుకుంటే ఎవరు వద్దు అనరు.. కానీ వారి రోజువారీ జీవితం ఇతరుల కు యమపాషం కాకూడదు..వాహనం మీద ఇనుప సువళు ,... బయటికి పొడుచుకు కనిపించేలా తీసుకెళ్తూ ప్రయాణం. అలాంటి వాహనదారులు ఎప్పుడైనా ఎదురుపడితేపక్కగా వెళ్లే వాహనాలకు, చిన్న తగిలింపుకే పెద్ద ప్రమాదం జరిగే అవకాశాలు ఉంటాయి.రోడ్డుపై భద్రతా నియమాలు లేకుండా ఇలా ప్రయాణించడం చట్టవిరుద్ధం మాత్రమే కాదు... ప్రాణాంతకం కూడా.ఇలాంటి వాహనాలను వెంటనే ఆపి చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.ప్రజలు అప్రమత్తంగా ఉండాలి... ఇలాంటి ప్రమాదకర వాహనాల్ని చూసిన వెంటనే ట్రాఫిక్ పోలీసులకు సమాచారం ఇవ్వాలి. జరగబోయే ప్రమాదాలని అడ్డుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు..

**గడ్డపారలు వాహనాలకు తగిలించకూడదు... ట్రాఫిక్ ఎస్ఐ మల్లేష్.**
ఇదిలా ఉండగా ఇదే విషయంపై జగిత్యాల పట్టణ ట్రాఫిక్ ఎస్ఐ మల్లేష్ మాట్లాడుతూ ద్విచక్ర వాహనాలకు ఇనుపసువ్వలు, గడ్డపారలు తగ్గించుకొని వెళితే పక్కనుండి ప్రయాణించే వారికి ప్రమాదమని. ఇకపై అలా వాహనాలు నడిపినట్లయితే సీజ్ చేస్తామని హెచ్చరించారు.

# మలేరియాపై యుద్ధానికి సంకల్పం

### - ప్రపంచ మలేరియా దినోత్సవం 2026 - ప్రజల్లో అవగాహన పెంపే లక్ష్యం

### - జాగ్రత్తలతోనే మలేరియాకు చెక్ - ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకం

**ఉప్పల్, ఏప్రిల్ 25 (మీడియా టుడే ప్రతినిధి):**
ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా మలేరియా వ్యాధి నిర్మూలనపై ప్రజల్లో అవగాహన పెంచడం అత్యంత అవసరమని అధికారులు పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం ఏప్రిల్ 25న నిర్వహించే ఈ దినోత్సవం మలేరియా నివారణ, నియంత్రణ మరియు నిర్మూలనపై దృష్టి సారించేందుకు ఉద్దేశించబడింది.మలేరియా వ్యాధి వివరాలుమలేరియా ఒక ప్రాణాంతక సంక్రమణ వ్యాధి. ఇది ప్లాస్మోడియం అనే పరాన్నజీవి వల్ల కలుగుతుంది. ఆడ అనోఫెలిస్ దోమ కాటు ద్వారా ఈ వ్యాధి వ్యాపిస్తుంది. సరైన సమయంలో చికిత్స అందించకపోతే తీవ్రమైన ఆరోగ్య సమస్యలకు దారితీసే ప్రమాదం ఉంది.

**జాగ్రత్తలు - నివారణ చర్యలు**
ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూడాలని, దోమల కాటుకు గురికాకుండా మస్కిటో నెట్స్ వినియోగించాలని, దోమల నివారణ స్ప్రేలు ఉపయోగించాలని అధికారులు సూచించారు. జ్వరం వంటి లక్షణాలు కనిపించిన వెంటనే సమీప ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలని కోరారు.థీమ్ 2026"డ్రైవన్ టు ఎండ్ మలేరియా, నౌ వి కేన్ నౌ వి మస్ట్" అనే థీమ్‌తో ఈ సంవత్సరం కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.మలేరియా నిర్మూలనలో ప్రతి




ఒక్కరి భాగస్వామ్యం కీలకమని, పరిశుభ్రత పాటిస్తూ ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటే వ్యాధిని పూర్తిగా నివారించవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో డీఎంహెచ్ఓ డాక్టర్ ఉమా గౌరి, పీఓ డాక్టర్ నాగరాజు, ఉప్పల్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సుశీల్య రాణి మరియు సిబ్బంది పాల్గొన్నారు.ముగింపు సందేశం:"మలేరియాను అరికట్టండి – ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మిద్దాం!"

# శోభాయమానంగా రామాలయం టెంపుల్ నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం

### - మందుముల పరమేశ్వర్ రెడ్డి సమక్షంలో ఘనంగా నిర్వహణ

### - హబ్సీగూడ, రామంతాపూర్ నేతల భారీ హాజరు



**ఉప్పల్, ఏప్రిల్ 25 (మీడియా టుడే ప్రతినిది**
హబ్సీగూడ స్ట్రీట్ నెంబర్ 1లోని మహంకాళి మరియు శ్రీరామ మందిరంలో నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం అట్టహాసంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా టెంపుల్ ఇన్‌స్పెక్టర్ ప్రణీత్, ఈవో వెంకన్న ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన టెంపుల్ చైర్మన్ చింతల బాబురావు, ధర్మకర్తలు డాక్టర్ మాల్యాద్రి రమాకాంత్ రెడ్డి, సింగమనేని రఘు, పెద్దోళ్ల విజయ లక్ష్మి, విపిన్ కుమార్ అగర్వాల్, రామేశ్వరం ధర్మరాజు, మేక అమ్రావాణి ప్రమాణ స్వీకారం చేశారు.నూతన చైర్మన్ చింతల బాబురావు మరియు కార్యవర్గ సభ్యులకు మందుముల పరమేశ్వర్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేసి, టెంపుల్ అభివృద్ధికి అందరూ కలిసి కృషి చేయాలని కోరారు. అభివృద్ధికి తాను సహకరిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు కంది శ్రవణ్ కుమార్ రెడ్డి హాజరై నూతన కమిటీకి అభినందనలు తెలిపారు. అదనంగా సీనియర్ కాంగ్రెస్ నాయకులు కంది ఆగి రెడ్డి, బొప్పనపల్లి సుధాకర్ రెడ్డి, గన్నారం విజయ్ కుమార్, వల్లపు శ్రీకాంత్ యాదవ్, మంద మురళీ రెడ్డి, గణేష్ నాయక్, ధర్మా నాయక్, లక్ష్మా రెడ్డి, రమేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# చిన్నచెరువు సుదరీకరణకు వేగం

### హైడ్రా కమిషనర్‌ను కలిసిన ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి - అభివృద్ధి పనులకు శాంక్షన్ కోరుతూ కీలక చర్చలు

### - ప్రజలకు ఆహ్లాదకర వాతావరణం కల్పించడమే లక్ష్యం

**ఉప్పల్, ఏప్రిల్ 25 (మీడియా టుడే ప్రతినిధి)**
రామంతాపూర్ డివిజన్ ఇంద్రానగర్ చిన్నచెరువు సుదరీకరణ పనులకు శాంక్షన్ మంజూరు చేయాలనే ఉద్దేశంతో ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి హైడ్రా కమిషనర్ రంగనాథ్‌ను మరోసారి కలిసి వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చెరువుల సుందరీకరణ ద్వారా ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించాలనే సంకల్పంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. చెరువుల వద్ద సాయంకాలం, సెలవు రోజుల్లో ప్రజలు విశ్రాంతిగా



గడపడానికి అవసరమైన అన్ని వసతులు కల్పించాలన్నారు. కట్ట విస్తరణ, గ్రీనరీ, లైటింగ్, బెంచీలు, పూల మొక్కలు ఏర్పాటు చేసి చెరువును అందంగా తీర్చిదిద్దాలని సూచించారు.ఈ విషయంపై హైడ్రా కమిషనర్ రంగనాథ్ సానుకూలంగా స్పందించి, సాధ్యమైనంత త్వరలో పనులు ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు గంధం నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

# రామకోటి రామరాజు రామభక్తి అమోఘం

### పద్మకులరత్న చిలుక నర్సప్ప గురుస్వామి

**గజ్వేల్ మీడియా టుడే ఏప్రిల్ 25**
సిద్దిపేట జిల్లా గజ్వేల్ కు చెందిన శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు రామకోటి రామరాజు సేవలను గుర్తించి శనివారం నాడు కరీంనగర్ లో పద్మకులరత్న చిలుక నర్సప్ప గురుస్వామి దంపతులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా కరీంనగర్ జిల్లాలో ప్రతిరోజూ వేలాది



భక్తులచే రామమాన్ని లిఖిస్తున్నామంటే దానికి మూల కారకులు రామకోటి రామరాజే అని వారి సేవలు అమోఘం అని కొనియాడి ఘనంగా సన్మానించారు.యువతి యువకుల వృద్ధులు రామ నామాన్ని లిఖిస్తున్నారంటే రామ నామం ఎంత గొప్పదో అర్ధమౌతుందన్నారు. శాశ్వతమైనది భగవంతుని సేవే అన్నారు.

# స్మశానంలో ముగిసిన మాతృత్వం

**నెలల పసి గుడ్డును వదిలేసిన తల్లి**

**కంటతడి పెట్టించిన హృదయ విధాకర ఘటన.**

**బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్.**

**సర్వేలు ఎక్కడ పర్యవేక్షణ లోపం ఎవరది**



మణుగూరు,ఏప్రిల్25(మీడియా టుడే):
పేగు బంధాన్ని తెంపుకుని నవజాత శిశువుల పట్ల కర్కశంగా వ్యవహరించిన దారుణ ఘటన గుట్ట మల్లారం స్మశాన వాటిక లో చోటుచేసుకుంది.ఈ హృదయవిదారక ఘటన స్థానికులను కన్నీళ్లు పెట్టించింది.కన్న ప్రేమకు మించినది ఈ లోకంలో ఏదీ లేదు అంటారు..ఈ ఘటన తల్లి ప్రేమను ప్రశ్నించేలా ..సమాజాన్ని కలచివేసేలా నిలిచింది.ఆరు నెలల పసికందును నిర్లక్ష్యంగా వదిలివేయడం మానవత్వానికే సవాలుగా మారింది. వివరాల్లోకి వెళితే..ఏ తల్లి కన్న బిడ్డో.. క్షణికావేశంలో చేసిన ఆ తల్లి తప్పో...లేక ఏ కాంమాంధుడి చేతిలో మోసపోయిందే తెలియదు కాని నవ మాసాలు మోయాల్సిన పసి గుడ్డ ను అడ్డు తొలగించు కోవాలనుకున్నారు.అభం శుభం తెలియని ఆరు నెలల పిండాన్ని గుట్ట మల్లారం వైకుంఠ ధామం స్మశాన వాటిక లోని బాత్రూం లో వదిలేసి వెళ్లారు. గమనించిన స్థానికులు అధికారులకు సమాచారమిచ్చారు. కాగా, ఎవరైనా పిల్లలు వద్దనుకుంటే తమకు సమాచారం ఇవ్వాలని బాలల పరిరక్షణ అధికారులు సూచించారు.సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామన్నా రు. అంతేతప్పా రోడ్లపై అనాథలుగా చిన్నారులను వదిలివెళ్లడం సరైంది కాదన్నారు.పిల్లలు లేని వారికి చట్టబద్ధంగా అందజేస్తామన్నారు.

**లిసర్వేలు ఎక్కడ బాధ్యులు ఎవరు**

**ఇది కేవలం నిర్లక్ష్యం కాదు బాధ్యతారాహిత్యం**
అంగన్‌వాడీ, ఆశా వర్కర్లు, వైద్య సిబ్బంది పర్యవేక్షణలో లోపం జరిగిందా? సర్వేలు కేవలం పత్రాలపైనే మిగిలిపోయాయా? అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి.ప్రతి గర్భిణి, ప్రతి శిశువు ప్రభుత్వ రికార్డుల్లో ఉన్నారని చెబుతున్న అధికార వ్యవస్థ... ఈ పసికందును ఎలా గుర్తించ లేకపోయింది? అసలు అంగన్‌వాడీ రికార్డుల్లో ఉందా? ఆశా వర్కర్ల ట్రాకింగ్‌లో ఉందా? లేక సర్వేలు పేరుకు మాత్రమే చేస్తున్నారా, నిర్లక్ష్యం ఉందా అని ప్రజలు నేరుగా ప్రశ్నిస్తున్నారు. ఇక పర్యవేక్షణ వ్యవస్థపై కూడా తీవ్ర సందేహాలు వ్యక్తమవు తున్నాయి .గర్భిణీ దశ నుంచి శిశువు వరకు ట్రాకింగ్ ఉండాల్సిన సమ యంలో, ఈ కేసు ఎలా బయటపడకుండా మిగిలిందనే అంశంపై అధికారులు సమాధానం చెప్పాల్సిన పరిస్థితి ఏర్పడింది.అధికారులు కేవలం ప్రకటనలతో పరిమితం కాకుండా,ఈ ఘటనపై వెంటనే సమగ్ర విచారణ చేపట్టి, సంబంధిత విభాగాల పనితీరును సమీక్షించి, లోపం ఎక్కడ జరిగిందో నిర్ధారించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# బీరప్ప గడ్డలో అభివృద్ధికి నాంది

### 36 లక్షల సిసి రోడ్డు పనుల పూర్తి

### - మాజీ కార్పొరేటర్ బన్నాల గీతా పర్యవేక్షణలో వేగవంతమైన పనులు

### - బస్తీవాసుల ప్రశంసలు... మాట నిలబెట్టుకున్న నాయకత్వం



**ఉప్పల్, ఏప్రిల్ 25 (మీడియా టుడే ప్రతినిధి)**
బీరప్ప గడ్డలో తేనె లక్ష్మీనరసింహస్వామి ఆలయం నుండి బ్యాంక్ కాలనీ పార్క్ వరకు సుమారు రూ.36 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న సిసి రోడ్డు పనులను మాజీ కార్పొరేటర్, జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యురాలు బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ పర్యవేక్షించారు.ఈ సందర్భంగా ఉదయం 5 గంటల నుంచే పనులు ప్రారంభమయ్యాయి. పనుల నాణ్యతపై ప్రత్యేక దృష్టి సారించాలని జీహెచ్ఎంసీ అధికారులకు ఆమె సూచించారు. కాంట్రాక్టర్ నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ పనులు చేపట్టాలని, ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈనెల 30న జరుగనున్న తేనె లక్ష్మీనరసింహస్వామి కళ్యాణ మహోత్సవాన్ని దృష్టిలో ఉంచుకుని కమిటీ సభ్యుల అభ్యర్థన మేరకు రోడ్డు పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయించామని బన్నాల గీతా తెలిపారు. "మాట ఇచ్చా... పని పూర్తి చేశా" అంటూ తన మాట నిలబెట్టుకున్నట్లు పేర్కొన్నారు.రోడ్డు పనులను వేగంగా పూర్తి చేసిన కాంట్రాక్టర్‌ను ఆమె అభినందించారు. స్థానిక బస్తీవాసులు కూడా అభివృద్ధి పనులు పూర్తి చేసినందుకు బన్నాల గీతాను అభినందించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కొక్కొండ జగన్, ఏదుల్ల కొండల్ రెడ్డి, బింగి శ్రీనివాస్, గోవు ఆనంద్, ముద్దం శ్రీనివాస్ యాదవ్, ఇంద్రసేనారెడ్డి, బాలకృష్ణ గౌడ్, శ్యామ్, బంటి గౌడ్, బీరప్ప గడ్డ బాలు, మైసలు, బొమాక్ శ్రీనివాస్, మొతుకుపల్లి రాజు తదితరులు, బస్తీ మహిళలు పాల్గొన్నారు.

# అనారోగ్య బాధితులకు అండగా నిలుస్తున్న ఎమ్మెల్యే జారె

### పాముకాటు బాధితునికి 2,00,000 రూపాయల ఎల్ఓసి.



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో వాసు,ఏప్రిల్25(మీడియా టుడే):**
అనారోగ్యంతో బాధపడుతున్న నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే జారె ఆదినారాయణ అండగా నిలుస్తున్నారు. హైదరాబాద్‌లోని నిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న బాధితులను పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు.అశ్వారావుపేట మండలం ఆసుపాక గ్రామానికి చెందిన బోడా రవి, దమ్మపేట మండలం పెద్దగొల్లగూడెం గ్రామానికి చెందిన రాజిని సూరమ్మ, చంద్రుగొండ మండలం గుర్రంగూడెం గ్రామానికి చెందిన పద్దం సులోచన ఎల్ఓసి ద్వారా ఉచిత చికిత్స పొందుతున్నారు. వారిని పరామర్శించిన ఎమ్మెల్యే త్వరలో కోలుకోవాలని ఆకాంక్షిస్తూ అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.అదేవిధంగా చంద్రుగొండ మండలం దామరచర్ల గ్రామానికి చెందిన గౌర పెద్దిరాజు పాముకాటుకు గురై చికిత్స పొందుతుండగా, అవసరమైన రూ.2 లక్షలను ఎల్ఓసి ద్వారా మంజూరు చేయించి బాధితునికి అందజేశారు. మెరుగైన వైద్యం అందించాల్సిందిగా వైద్యులకు సూచించారు.ప్రజల ఆరోగ్యం పట్ల ప్రభుత్వం కట్టుబడి ఉందని, అవసరమైన వారికి వైద్య సహాయం అందించడంలో ఎలాంటి వెనకడుగు ఉండదని ఎమ్మెల్యే తెలిపారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మిక తనిఖీ చేసిన సబ్-కలెక్టర్

**రైతులకు సౌకర్యాలు మెరుగుపరచాలని అధికారులకు సూచన**



**అశ్వాపురం ,ఏప్రిల్25(మీడియా టుడే):**
రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా సాగాలని భద్రాచలం సబ్-కలెక్టర్ ఆదేశించారు. శనివారం అశ్వాపురం మండలంలోని అమ్మగారిపల్లె,గొందిగూడెం పాక్స్ పరిధిలోని కొనుగోలు కేంద్రాలను ఆయన ఆకస్మికంగా సందర్శించి పరిస్థితులను సమీక్షించారు.ఈ సందర్భంగా కొనుగోలు విధానం, తూకం ప్రక్రియ, ధాన్యం నాణ్యత తనిఖీలు వంటి అంశాలను పరిశీలించారు. రికార్డుల నిర్వహణలో ఎటువంటి లోపాలు లేకుండా ఇన్‌చార్జ్లు వ్యవహరించాలని, అవసరమైన మార్గదర్శకత్వాన్ని వ్యవసాయ అధికారులు అందించాలని సూచించారు.రైతులకు ముందుగానే సమాచారం అందేలా చర్యలు తీసుకోవాలని, కేంద్రాల్లో ప్రమాణాలను కచ్చితంగా అమలు చేయాలని స్పష్టం చేశారు. ముఖ్యంగా వేసవి తీవ్రత దృష్ట్యా తాగునీటి సౌకర్యం, నీడ ఏర్పాట్లు తప్పనిసరిగా ఉండాలని సూచించారు.అదనంగా, ప్రతి కొనుగోలు కేంద్రంలో ఓఆర్ఎస్ ప్యాకెట్లను తప్పనిసరిగా అందుబాటులో ఉంచాలని తహసీల్దార్‌కు ఆదేశాలు జారీ చేశారు. రైతులు ఎండ వేడిలో ఇబ్బందులు పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు.రైతుల నుంచి వచ్చే సమస్యలను వెంటనే పరిష్కరించే విధంగా అధికారులు స్పందించాలనీ, ఆలస్యం లేకుండా ధాన్యం కొనుగోలు పూర్తిచేయాలని ఆయన స్పష్టం చేశారు. ఎక్కడైనా నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో అశ్వాపురం తహసీల్దార్, సివిల్ సప్లై డీటి శివకుమార్, వ్యవసాయ శాఖ అధికారులు ,సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

## రసాయన శాస్త్రంలో ఎం.కిషోర్‌కు పీహెచ్.డీ

**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, ఏప్రిల్ 25 :**



హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్, రసాయన శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థి ఎం. కిషోర్ డాక్టరేట్ కు అర్హత సాధించారు. 'పెరోవ్ స్కైట్ సౌర సెల్స్ కోసం బెంజోళి1,2-ఎ:4,5-ఎ'రిడైథయోఫేన్ ఆధారిత నూతన రంధ్ర వాహక పదార్థాలు: సంశ్లేషణ, వర్గీకరణ, అనువర్తనాల'పై ఆయన సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ రసాయన శాస్త్ర విభాగం ప్రొఫెసర్ రాంబాబు గుండ్ల శనివారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. పునరుత్పాదక శక్తి రంగంలో అభివృద్ధి చెందుతున్న, ఆశాజనకమైన సాంకేతికత అయిన పెరోవ్ స్కైట్ సోలార్ సెల్స్ కోసం అధునాతన రంధ్ర వాహక పదార్థాల( హెచ్టిఎంఎస్ ) రూపకల్పన, అభివృద్ధిపై ఈ పరిశోధన కేంద్రీకృతమైందని తెలియజేశారు. నవీనమైన బెంజెళి1,2-ఎ:4,5-ఎఃరిడైథయోఫేన్ ఆధారిత సేంద్రియ పదార్థాలను సంశ్లేషించడం ద్వారా, సౌర సెల్స్ పనితీరులో సామర్థ్యం, స్థిరత్వానికి సంబంధించిన కీలక సవాళ్లను ఆయన పరిష్కరించారన్నారు. కొత్తగా అభివృద్ధి చేసిన రంధ్ర వాహక పదార్థాలు అద్భుతమైన ఉష్ణ స్థిరత్వాన్ని సమర్థవంతమైన ఆవేశ రవాణాను, అనుకూలమైన శక్తి అమరికను ప్రదర్శిస్తాయని ఈ అధ్యయనం నిరూపించినట్టు పేర్కొన్నారు. ముఖ్యంగా, ఈ పదార్థాలను వినియోగించుకున్న డోపెంట్-రహిత పెరోవ్ స్కైట్ సౌర సెల్స్, మెరుగైన కార్యాచరణ స్థిరత్వంతో పాటు, 21.14 శాతం వరకు విద్యుత్ మార్పిడి సామర్థ్యాన్ని సాధించాయని తెలిపారు. తక్కువ ఖర్చుతో కూడిన, అధిక పనితీరు గల సౌర సాంకేతికతలను అభివృద్ధి చేయడంలో, సుస్థిర ఇంధన పరిష్కారాలకు దోహదపడటంలో, వినూత్న అణు రూపకల్పన యొక్క సామర్థ్యాన్ని ఈ పరిశోధన నొక్కి చెప్పిందన్నారు. డాక్టర్ కిషోర్ సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రెజా, రసాయన శాస్త్ర విభాగాధిపతి డాక్టర గౌసియా బేగం, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## సాయి రామ్ నగర్ కాలనీలో పర్యటించిన పటాన్ చెరు మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్

**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, ఏప్రిల్ 25 :**



పటాన్ చెరు డివిజన్ పరిధిలోని సాయిరామ్ నగర్ కాలనీలో డ్రైనేజీ సమస్య ఉందని కాలనీ వాసులు తెలియజేయగా శనివారం పటాన్ చెరు మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ సాయిరాం నగర్ కాలనీలో పర్యటించారు. ఈ సందర్భంగా మెట్టు కుమార్ యాదవ్, హెచ్ఎం డబ్ల్యూ ఎస్ ఎస్ బి మేనేజర్ ప్రేమ్ కుమార్ తో కలిసి కాలనీలో డ్రైనేజీ సమస్యను పరిశీలించారు. పలు చోట్ల డ్రైనేజీ వ్యర్థాలతో పూడుకుపోయి మురుగు నీరు రోడ్లపై ప్రవహిస్తుండడం వల్ల కాలనీవాసులు ఇబ్బంది పడుతున్నారని వెంటనే డ్రైనేజీ పూడికతీత పనులు నిర్వహించి, సమస్యను పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఎం డబ్ల్యు ఎస్ ఎస్ బి అధికారులు, సాయిరామ్ నగర్ కాలనీ వాసులు పాల్గొన్నారు.

## కరీంనగర్ కార్పొరేషన్ కో ఆప్షన్ ఎన్నికల్లో చక్రం తిప్పిన బండి



**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , ఏప్రిల్ 25 :**
కరీంనగర్ నగర కార్పొరేషన్ కో ఆప్షన్ ఎన్నికల్లో బండి సంజయ్ చక్రం తిప్పి తనదైన శైలిలో అభ్యర్థులను గెలుపు కోసం కృషి చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఐదింటికి 5 స్థానాలను బిజెపి కైవసం చేసుకున్నామన్నారు. నిలువునా చీలిన బీఆర్ఎస్4 గురు కార్పొరేటర్లు బీజేపీ అభ్యర్థులకు జై కొట్టిన వైనంతో మొత్తం 38 మంది బీజేపీ అభ్యర్థులకు మద్దతు ప్రకటించారని తెలిపారు.బీజేపీ కో అప్షన్ సభ్యుల గెలుపు పట్ల కేంద్ర మంత్రి బండి సంజయ్ హర్షం వ్యక్తం చేశారు. కాషాయ జెండా మోసిన కార్యకర్తలకే పదవుల పట్టంఆచితూచి ఎంపిక చేయాలనే బండి ఆదేశాలను పక్కాగా అమలు చేసిన అభ్యర్థులు ఎంపిక కమిటీ సభ్యులు.అభ్యర్థుల ఎంపిక పై సంతోషం వ్యక్తం చేసిన బీజేపి కార్పొరేటర్లు, పార్టీ శ్రేణులుపోటీకి కాంగ్రెస్ దూరంగా ఉండాలని నిర్ణయం తీసుకుంది. ఓటింగ్ లో డీలాపడ్డ బీఆర్ఎస్,చెమట ఓడ్చిన కార్యకర్తలకే పట్టం కట్టడంపై బీజేపీ లో సంబురాలు అంబరాన్నంటాయి. అభ్యర్థుల ఎంపికపై ఆశ్చర్యాన్ని గురైన ఇతర పార్టీల నాయకులు సైతం తమ హర్షం వ్యక్తంచేశారు. మైనార్టీ విభాగంలో,పార్టీని నమ్ముకుని పని చేసిన ముజీబ్ తల్లికి ప్రధాన్యం ఇవ్వడం, గత రెండు దశాబ్దాలుగా సామాన్య కార్యకర్తగా బిజెపిలో ఉన్న ముజీబ్ కు పార్టీ లో సముచిత స్థానం కల్పించారు. ముజీబ్లాంటి కార్యకర్తకు కో ఆప్షన్ ఇవ్వడం గొప్ప నిర్ణయం అని బిజెపి శ్రేణులు చెబుతున్నాయి. మైనార్టీ విభాగంలో మరో సీటులో బల్బీర్ సింగ్ కి అవకాశం దక్కింది.పట్టణంలో సిక్కుల ప్రాధాన్యత దృష్ట్యా. సామాన్య కార్యకర్తకు కోఆప్షన్ సభ్యుడిగా అవకాశం కల్పించడంతో కీలక పదవి తనకు ఇవ్వడం పై అవాక్కైనా బల్వీర్ సింగ్.పార్టీని నమ్ముకుని ప్రజల్లో తిరుగుతున్న బల్వీర్ సింగ్ కి పదవి ఇవ్వడం పట్ల సిక్కులు హర్షం వ్యక్తంచేశారు.అత్యంత సామాన్య కార్యకర్త నిరుపేద అయిన నందన్ కుమార్ కు మరో కో ఆప్షన్ పదవి వరించింది. బొమ్మకల్ ప్రాంతానికి చెందిన నందన్ కుమార్ అత్యంత సామాన్య కార్యకర్త కనీసం ఉండడానికి సరైన ఇల్లు లేదు.నందకుమార్ ఎంపికపై నిర్ఘాంత పోయిన ఇతర పార్టీలు ప్రజలు..ఈ ఎంపికతో బిజెపి కార్యకర్తలకు ఎంతటి ప్రాదాన్యతని ఇస్తుందని అర్థమవుతుందని పలువురు ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు . పార్టీ జెండా మోస్తూ..బిజెపి నీ ప్రాణంగా భావిస్తున్న నంద కుమార్ కు కీలక పదవి ఇవ్వడంపై శ్రేణుల్లోనూ సంబరాలు చేసుకుంటున్నారు. ఎస్సీ మహిళా విభాగంలో చిగురు రవి తల్లి చిగురు వెంకటమ్మకు అవకాశం ఇచ్చిన బిజెపి.మాజీ కార్పొరేటర్ గా ప్రజలకు మంచి పని చేసిన సామన్యురాలికి మరోసారి కార్పొరేషన్ లో అడుగుపెట్టే అవకాశం ఇచ్చింది. ఆర్యవైశ్య కమ్యూనిటీ కి చెందిన చెందిన కన్న కృష్ణకు అవకాశం ఇచ్చిన బిజెపి, పట్టణంలో మంచిపట్టున్న కన్న కృష్ణకు పదవి రావడం పట్ల ఆర్యవైశ్యుల్లో ఆనందం వెల్లివిరిసింది.పదవుల పంపిణీలో సామాజిక సమీకరణాలు పాటించిన బండి సంజయ్.ఓటింగ్ కు హాజరై భంగపడ్డ బిఆర్ఎస్,ఎలాగూ గెలవమని ఓటింగ్ కు హాజరు కాకుండా పరువు నిలబెట్టుకున్న కాంగ్రెస్.సామాన్యులకు అవకాశం ఇవ్వడం పట్ల లోలోపల ప్రశంసలు కురిపిస్తున్నారు.

## గిరిజన విద్యార్థులకు సమ్మర్ క్యాంప్ ప్రారంభం

**విద్యార్థులు క్రీడలు,కళల్లో రాణించాలి - ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు.**

**సమ్మర్ క్యాంప్ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి: పీఓ రాహుల్.**

**భద్రాచలం ,ఏప్రిల్25(మీడియా టుడే):**
గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాలలో చదువుతున్న గిరిజన విద్యార్థిని, విద్యార్థులు చదువుకుంటూ తనకు నచ్చిన క్రీడలలో తర్ఫీదు పొంది నేషనల్ స్థాయిలో పాల్గొనడంతో పాటు కళల పట్ల కూడా మక్కువ చూపించి మీలోని ప్రతిభను నైపుణ్యాలను పదిమంది గుర్తుంచుకునే విధంగా ప్రయత్నం చేయాలని భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు అన్నారు.శనివారం భద్రాచలం పట్టణంలోని గిరిజన సంక్షేమ శాఖ బాలికల ఆశ్రమ పాఠశాలలో గిరిజన సంక్షేమ శాఖ ఐటీడీఏ ఆధ్వర్యంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఉమ్మడి ఖమ్మం జిల్లా గిరిజన ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాలలో చదువుతున్న గిరిజన విద్యార్థినీ విద్యార్థుల వేసవి శిక్షణ శిబిరాల సదస్సుకు ముఖ్య అతిథిగా పాల్గొని ఐటీడీఏ పీవో బి రాహుల్ తో కలిసి ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, విద్యార్థులు తల్లిదండ్రుల ఆశలను నెరవేర్చేలా కృషి చేయాలని, భవిష్యత్తుకు స్పష్టమైన లక్ష్యం ఏర్పరుచుకుని కష్టపడి చదవాలని సూచించారు. సమ్మర్ క్యాంప్‌ల ద్వారా విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయడమే లక్ష్యమని, అందరూ వాటిని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ఐటిడీఏ పీఓ రాహుల్ మాట్లాడుతూ, ఈనెల 25 నుంచి వచ్చే నెల 9 వరకు 15 రోజులపాటు క్యాంప్ నిర్వహించనున్నట్లు తెలిపారు. యోగ, క్రీడలు, డాన్స్, ఆర్ట్స్ అండ్ క్రాఫ్ట్స్, వ్యాసరచన, ప్రసంగాలు, దేశభక్తి గీతాలు వంటి పలు



కార్యక్రమాల్లో శిక్షణ ఇవ్వనున్నట్లు చెప్పారు. ఈ శిక్షణలతో విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెరిగి, స్టేజ్ ఫియర్ తగ్గుతుందని పేర్కొన్నారు.డిడి ట్రైబల్ వెల్ఫేర్ అశోక్ మాట్లాడుతూ, ఐటిడీఏ పరిధిలోని 50 పాఠశాలల నుంచి 200 మంది విద్యార్థులను ఎంపిక చేసి, బాలికలకు గిరిజన పాఠశాలలో, బాలురకు వికాసం పాఠశాలలో శిబిరాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. క్యాంప్‌ల నిర్వహణకు ప్రత్యేక ఇన్‌చార్జీలు, నిపుణులైన ఆర్పీలు నియమించినట్లు చెప్పారు.అనంతరం విద్యార్థులకు క్రీడా పరికరాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఏసీఎంవో రమేష్, జి సి డి ఓ అలివేలు మంగతాయారు, క్యాంప్ ఇంచార్జ్ సుభద్ర, నాగరాజు ,విద్యార్థినీలు తదితరులు పాల్గొన్నారు.

## ఏజెన్సీ ప్రాంతాల్లో మంచినీటి సమస్య రాకుండా చర్యలు: కలెక్టర్ అంకిత్.

**భద్రాచలం ,ఏప్రిల్25(మీడియా టుడే):**
ఎండలు తీవ్రంగా ఉన్న నేపథ్యంలో ఏజెన్సీ మండలాల్లో గిరిజనులకు మంచినీటి సమస్య తలెత్తకుండా చూడాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టర్ కార్యాలయం నుంచి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఎంపీడీవోలు, తహసీల్దార్లు, ఆర్డబ్ల్యూఎస్ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలాలలోని ఎంపీడీవోలు, ఎమ్మార్వోలు, ఎంపీఓలు, స్పెషలాఫీసర్లు, ఆర్డబ్ల్యూఎస్ ఈఈ లు సమన్వయంతో ఉండి ప్రజలకు మంచినీటి సమస్య లేకుండా చూడాలని, మంచినీటి సరఫరాకు సంబంధించిన మిషన్ భగీరథ పైప్ లైన్లు కానీ మోటార్స్ రిపేర్ లో ఉంటే 24 గంటల్లో మరమ్మత్తులు చేయించి 24 గంటల్లో మంచినీటి సరఫరా జరిగేలా చూడాలని, దానికి సంబంధించిన ప్రతి స్టేటస్ తనకు పంపించాలని అన్నారు.అలాగే మంచినీటి సరఫరా చేసే ట్యాంకర్లు, అవసరమైన జనరేటర్లు అందుబాటులో ఉంచుకోవాలని, ఎంపీడీవోలు మంచినీటికి సంబంధించిన ప్రతి సమాచారము



కచ్చితంగా అందించాలని అన్నారు. ఏజెన్సీలోని మారుమూల మండలాలు చర్ల దుమ్ముగూడెం లలో పూసగుప్ప, బోధ వెల్లి, కూర్నవల్లి, లక్ష్మీపురం, సుబ్బంపేట గ్రామాలలో మంచినీటి సమస్య రాకుండా చూడాలని, అవసరమైతే ప్రత్యామ్నాయంగా ట్యాంకర్ల ద్వారా నీరు సరఫరా చేయాలని అన్నారు. ప్రతి ఎంపీడీవో, ఎమ్మార్వో, మున్సిపల్ కార్యాలయంలలో హెల్ప్ లైన్లు ఏర్పాట్లు చేసుకోవాలని అన్నారు.గ్రామాలలో ఎక్కడైనా మంచినీటి సమస్య తలెత్తితే వెంటనే జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన హెల్ప్ లైన్ కు సమాచారం అందించాలని అన్నారు.ఏజెన్సీ మండలాలు చర్ల, దుమ్ముగూడెం లోని మారుమూల గ్రామాలలో మంచినీటి సమస్య తలెత్తితే సంబంధిత ఈ ఈ ఆర్డబ్ల్యూఎస్ అధికారులతో మానిటరింగ్ చేయించి సమస్య పరిష్కరిస్తానని, అలాగే మంచినీటి సరఫరాకు కరెంటు సమస్య, సోలార్ రిపేర్, బోర్వెల్ రిపేర్ ఏమైనా ఉంటే తప్పకుండా మరమ్మత్తులు చేయించి గిరిజనులకు మంచినీటి సమస్య పరిష్కరిస్తానని ఐటీడీఏ పీవో బి రాహుల్ జిల్లా కలెక్టర్ కు తెలిపారు.

## బాల్య వివాహాలు అరికట్టడం మన అందరి బాధ్యత



**జోగులాంబ గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి ఏప్రిల్ 25**
జోగులాంబ గద్వాల జిల్లాలో బాల్యవివాహాల నిర్మూలన లక్ష్యంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో గుంటిపల్లి గ్రామ పంచాయతీ ప్రాంగణంలో అవగాహన కార్యక్రమం నిర్వహించరూ ఈ కార్యక్రమంలో సమాజంలో బాల్యవివాహాల వల్ల కలిగే దుష్పరిణామాలు, చట్టపరమైన నిబంధనలు, పిల్లల హక్కుల పరిరక్షణపై విస్తృతంగా చర్చించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ వి.రాజేందర్ మాట్లాడుతూ బాల్యవివాహాలు పిల్లల భవిష్యత్తును దెబ్బతీసే సామాజిక సమస్య అని పేర్కొన్నారు. చిన్న వయసులో వివాహం జరగడం వల్ల పిల్లల విద్య మధ్యలోనే ఆగిపోవడం, ముఖ్యంగా బాలికల ఆరోగ్యం మానసిక స్థితిపై ప్రతికూల ప్రభావం పడుతుందని అన్నారు బాల్యం అనేది చదువు,ఎదుగుదల,వ్యక్తిత్వ వికాసానికి కీలక దశ అని, ఆ దశలో వివాహ బంధంలోకి నెట్టడం వారి హక్కుల ఉల్లంఘనతో సమానమని తెలిపారు. భారతదేశంలో అమల్లో ఉన్న బాల్య వివాహాల నిరోధక చట్టాల గురించి అవగాహన కల్పిస్తూ, అబ్బాయికి కనీస వివాహ వయస్సు 21 సంవత్సరాలు, అమ్మాయికి 18 సంవత్స రాలు అని గుర్తుచేశారు.ఈ నిబంధనలను ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు.ఈ కార్య క్రమంలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు .బాల్యవివాహాలను అరికట్టడంలో సమాజంలోని ప్రతి ఒక్కరి భాగస్వామ్యం అవసరమని, పిల్లల విద్యను ప్రోత్స హించడం ద్వారా మాత్రమే ఈ సమస్యను పూర్తిగా నిర్మూలించవచ్చని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్స్ శ్రీనివాసులు, లక్ష్మన్న స్వామి, సర్పంచ్ శివకుమార్, పంచాయతీ సెక్రెటరీ శశికళ, అంగన్వాడి టీచర్లు ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

# సమాజ భాగస్వామ్యంతోనే మలేరియా నియంత్రణ సాధ్యం

## కలెక్టర్ డా. సత్య శారదా దేవి




**వరంగల్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 25,మీడియా టుడే.**
ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా వరంగల్ జిల్లాలో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఎంజీఎం నర్సింగ్ స్కూల్ నుంచి ప్రారంభమైన మలేరియా అవగాహన ర్యాలీని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా మెజిస్ట్రేట్ డాక్టర్ సత్య శారదా దేవి జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ఎంజీఎం అకాడమిక్ హాల్‌లో జరిగిన సమావేశానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, సమాజ భాగస్వామ్యంతోనే మలేరియా నియంత్రణ సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకటించిన ఈ సంవత్సర నినాదం "మలేరియాను అంతం చేసే దిశగా కృషి -- ఇప్పుడు మనం చేయగలం, ఇప్పుడు మనం తప్పక చేయాలి" స్ఫూర్తితో 2030 నాటికి మలేరియా రహిత సమాజం సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఆరోగ్య కార్యకర్తలు, మున్సిపల్ సిబ్బంది వంటి వారు కీటక జనిత వ్యాధులకు ఎక్కువగా గురయ్యే అవకాశం ఉన్నందున తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నీరు నిల్వ ఉండే ప్రాంతాల్లో యాంటీ లార్వల్ చర్యలు చేపట్టడం, పరిసరాల పరిశుభ్రత పాటించడం ద్వారా మలేరియా వంటి వ్యాధులను నివారించవచ్చని తెలిపారు. ప్రజలు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు సామూహిక పరిశుభ్రతపై దృష్టి పెట్టాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా మలేరియా విభాగం ఏర్పాటు చేసిన అవగాహన ప్రదర్శనశాలను కలెక్టర్ పరిశీలించి పలు సూచనలు చేశారు. మలేరియా నివారణపై రూపొందించిన కరపత్రాలను ఆవిష్కరించి పంపిణీ చేశారు.జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి. సాంబశివరావు మాట్లాడుతూ, జిల్లాలో మలేరియా నివారణకు తీసుకుంటున్న చర్యలను వివరించారు. ఈ సంవత్సరం ఇప్పటివరకు జిల్లాలో కేవలం ఒక కేసు మాత్రమే నమోదైందని, అది మేడపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోనిదని తెలిపారు. వ్యాధి ప్రభావిత ప్రాంతాల్లో నిరంతరం పరీక్ష శిబిరాలు నిర్వహించడం ద్వారా ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.ఎంజీఎం సూపరింటెండెంట్ డాక్టర్ హరీష్ చంద్ర రెడ్డి మాట్లాడుతూ, మలేరియా రోగులకు ఆసుపత్రిలో అందిస్తున్న వైద్య సేవలను వివరించారు. జిల్లా మలేరియా అధికారి శ్రీమతి కే. రజిని మలేరియా లక్షణాలు, నివారణ చర్యలపై అవగాహన కల్పిస్తూ, ప్రజలు ప్రతి శుక్రవారం "డ్రై డే" పాటించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్ఓలు డాక్టర్ ప్రకాష్, డాక్టర్ కొమురయ్య, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ విజయ్ కుమార్, డిప్యూటీ డెమో అనిల్ కుమార్, మలేరియా విభాగం సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది, ఆశా కార్యకర్తలు, నర్సింగ్ విద్యార్థులు తదితరులు భారీగా పాల్గొన్నారు.

# సాంప్రదాయ నృత్యంలో ఉచిత శిక్షణ

## ఆర్ట్ అండ్ క్రాఫ్ట్‌లో కూడా ఉచిత శిక్షణ

**మహబూబ్‌నగర్. ఏప్రిల్25(మీడియా టుడే):-**
మహబూబ్‌నగర్ ఫస్ట్ కార్యాలయంలో వివిధ కోర్సుల్లో శిక్షణ పొందుతున్న మహిళలు తమ చిన్నారులను వెంట తీసుకుని వస్తున్న నేపథ్యంలో, చిన్నారుల కోసం వేసవి ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి సూచనల మేరకు వేసవి కాలాన్ని సద్వినియోగం చేసుకునేలా చిన్నారులకు సాంప్రదాయ నృత్యం మరియు ఆర్ట్ అండ్ క్రాఫ్ట్‌లో ఉచిత శిక్షణ అందిస్తున్నారు. ఈ శిక్షణను నిష్ణాతులైన శిక్షకుల ద్వారా నిర్వహిస్తున్నట్లు మహబూబ్‌నగర్ ఫస్ట్ పర్యవేక్షకులు గుండా మనోహర్ తెలిపారు. అదేవిధంగా సంప్రదాయ సంగీతం, నృత్యం , చిన్నతనం నుండే నేర్చుకోవాలి. ఈ కార్యక్రమం ద్వారా మహిళలు తమ శిక్షణను ఎలాంటి అంతరాయం లేకుండా కొనసాగించగలుగుతున్నారు. అదే సమయంలో చిన్నారులు కొత్త నైపుణ్యాలను నేర్చుకుంటూ వేసవి సెలవులను సద్వినియోగం చేసుకుంటున్నారు. ప్రత్యేకంగా గ్రామీణ మరియు ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు చెందిన పిల్లలకు ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగకరంగా



మారిందని తెలిపారు. చిన్నారుల్లో సృజనాత్మకతను పెంపొందించడం, సాంప్రదాయ కళలపై ఆసక్తి కలిగించడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా వివిధ కోర్సుల్లో శిక్షణ పొందుతున్న మహిళలు ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. పిల్లల భవిష్యత్తు కోసం తీసుకుంటున్న ఈ చర్యలు అభినందనీయమని వారు తెలిపారు.

# లిఫ్ట్ ఇరిగేషన్ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

## నాణ్యతతో పాటు గడువులో పనులు పూర్తి చేయాలని ఆదేశం

**అశ్వాపురం,ఏప్రిల్ 25(మీడియా టుడే):**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం మారెళ్ళపాడు గ్రామంలో కొనసాగుతున్న లిఫ్ట్ ఇరిగేషన్ పనులను ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా పనుల పురోగతిని అధికారులతో సమీక్షిస్తూ, నాణ్యతతో పాటు నిర్ణీత గడువులో పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ ప్రాజెక్ట్ పూర్తయితే రైతులకు సాగునీరు సమృద్ధిగా అంది, వ్యవసాయ ఉత్పత్తి పెరుగుతుందని తెలిపారు. రైతుల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకొని, వాటి పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని హామీ ఇచ్చారు.ప్రాంతీయ వ్యవసాయాభివృద్ధికి ఈ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ కీలకమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. రైతులకు నీటి కొరత సమస్య శాశ్వతంగా తగ్గేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, సర్పంచులు, రైతులు పాల్గొని ప్రాజెక్ట్ త్వరితగతిన పూర్తయ్యేలా కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ఓరుగంటి బిక్షమయ్య,సీనియర్ నాయకులు గాదే కేశవరెడ్డి, ఓరుగంటి రమేష్ బాబు, ఊసా అనిల్ కుమార్, కోమటిరెడ్డి వెంకటరెడ్డి , సర్పంచ్ లు యేనిక ఉషారాణి,



తెల్లం నాగమణి, మచ్చా నరసింహ రావు, సబ్కా పిచ్చయ్య,తుక్కాని మధుసూదన్ రెడ్డి,లంకమల్ల కొండలరావు,తూము వీరరాఘవులు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ గృహసౌకర్యం కల్పిస్తాం: ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో వాసు,ఏప్రిల్25(మీడియా టుడే):**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం ముసలమడుగు గ్రామపంచాయతీ పరిధిలోని సందేళ్ల రామాపురం గ్రామంలో జరిగిన ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పాల్గొని గృహ యజమాని కుటుంబాన్ని ఆశీర్వదించారు.గృహప్రవేశం విజయవంతంగా పూర్తవ్వాలని, కుటుంబ సభ్యులు సుఖశాంతులతో జీవించాలని ఆకాంక్షించారు. పేద ప్రజలకు సొంత ఇల్లు కల సాకారం చేయడమే ప్రభుత్వ ముఖ్య లక్ష్యమని ఈ సందర్భంగా పేర్కొన్నారు.ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన ప్రతి కుటుంబానికి గృహ సౌకర్యం అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే



తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో నివాస వసతులు మెరుగుపడటం ద్వారా ప్రజల జీవన ప్రమాణాలు పెరుగుతాయని చెప్పారు. ఈ కార్యక్ర మంలో అధికారులు, స్థానిక నాయ కులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు .ఈ కార్యక్రమంలో ఎంపీడీవో, ఎమ్మార్వో, హౌసింగ్ ఏఈ, మండల ముఖ్య నాయకులు, సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మలేరియా నివారణపై అవగాహన



**జోగులాంబ గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి ఏప్రిల్ 25**
జోగులాంబ గద్వాల జిల్లాలో ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా శనివారం అవగాహన ర్యాలీ నిర్వహించారు.అడిషనల్ కలెక్టర్ బి.నర్సింగ్ రావు జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు.జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ సంధ్య కిరణమై ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో హెల్త్ సిబ్బంది ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు మలేరియా నివారణపై అవగాహన కల్పిస్తూ దోమల నియంత్రణ,వ్యక్తిగత రక్షణ లక్షణాల గుర్తింపు పూర్తి చికిత్స అవసరాన్ని అధికారులు వివరించారు.

# దేశ సేవలో తెలంగాణ బీసీ బిడ్డకు గౌరవం

**ఐఏఎస్ నరహరి నియామకంపై అభినందనలు**

**- కేంద్ర భూ వనరుల శాఖలో జాయింట్ సెక్రటరీగా బాధ్యతలు స్వీకారం**

**- తెలంగాణ సంపత్ నుంచి హృదయపూర్వక శుభాకాంక్షలు**



**ఉప్పల్, ఏప్రిల్ 25 (మీడియా టుడే ప్రతినిధి)**
తెలంగాణ బీసీ బిడ్డగా ఎదిగి దేశ సేవలో కీలక బాధ్యతలు చేపట్టిన ఐఏఎస్ అధికారి పరికిపండ్ల నరహరిని తెలంగాణ ఉద్యమ నాయకుడు, చిలుక నగర్ డివిజన్‌కు చెందిన తెలంగాణ సంపత్ కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.మధ్యప్రదేశ్ కేడర్‌కు చెందిన 2001 బ్యాచ్ ఐఏఎస్ అధికారిగా ఉన్న నరహరి, కేంద్ర భూ వనరుల శాఖలో జాయింట్ సెక్రటరీగా నియమితులవడం గర్వకారణమని ఈ సందర్భంగా తెలిపారు. ఆయన సేవలు మరింత ఉన్నత స్థాయికి చేరాలని ఆకాంక్షిస్తూ తెలంగాణ సమాజం తరపున అభినందనలు తెలియజేశారు.దేశ సేవలో మరింత పేరు ప్రతిష్టలు సాధించాలని కోరుకుంటూ తెలంగాణ సంపత్ శుభాకాంక్షలు తెలిపారు.

# రైతులకు ఇబ్బందులు లేకుండా కొనుగోలు చేయాలి

**సన్నరకాలు సాగు చేయాలి - ప్యాడీ క్లీనర్లు వినియోగించాలి**

**జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని పెద్దూర్ మెప్మా కొనుగోలు కేంద్రంలో పరిశీలన**



**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , ఏప్రిల్ 25**
రైతులకు ఇబ్బంది లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. మెప్మా ఆధ్వర్యంలో సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని పెద్దూర్ లో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ శనివారం పరిశీలించారు. ముందుగా ధాన్యం కుప్పలు, వసతులు పరిశీలించి.. పలు సూచనలు చేశారు..టార్పాలిన్లు గన్ని సంచులు, నీటి వసతి, ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఉన్నాయా అని ఆరా తీసి.. పరిశీలించారు. ఇప్పటిదాకా ఎంత ధాన్యం వచ్చింది? సన్న రకం వడ్లు వచ్చాయా? అని అడిగి తెలుసుకున్నారు. రైస్ మిల్లుల కేటాయింపు.. ఆన్లైన్లో వివరాల నమోదు పై ఆరా తీశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తీసుకు వచ్చే రైతులు ప్యాడీ క్లీనర్లు వినియోగించాలని సూచించారు. నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ ధాన్యం కొనుగోలు చేయాలని నిర్వాహకులకు సూచించారు. కేటాయించిన మిల్లులకు ధాన్యాన్ని పంపించాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో ఎటువంటి సమస్యలు రాకుండా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని సూచించారు. ఎప్పటికప్పుడు ఆన్లైన్లో నమోదు చేయాలని తెలిపారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా సాగేలా ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్లాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. రైతులు సన్నరకం వడ్లు సాగు చేయాలని సూచించారు. పరిశీలనలో జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి బుచ్చిబాబు, మేనేజర్ నరసింహ, మెప్మా ఏవో మీర్జా ఫసహత్ అలీ బేగ్, తహసీల్దార్ మహేష్ కుమార్ వ్యవసాయ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహం అడ్డుకున్న అధికారులు

## సిడబ్ల్యుసి ఎదుట హాజరు పరిచేందుకు బాలిక తరలింపు

**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , ఏప్రిల్ 24**
: ఎల్లారెడ్డిపేట మండలంలోని పోతిరెడ్డిపేట గ్రామంలో జరుగుతున్న బాల్యవివాహాన్ని శనివారం అధికారులు అడ్డుకున్నారు . గ్రామంలో బాల్య వివాహం జరుగుతోందని రెండు రోజుల క్రితం 1098కు సమాచారం అందడంతో తహసీల్దార్ సుజాత ఐ . సి.డీ.ఎస్. సిరిసిల్ల సీడీపీఓ ఉమారాణి , సూపర్ వై జర్ వనిత ,డీ.సి.పీ.ఓ కవిత , చైల్డ్‌లైన్ కోఆర్డినేటర్ ప్రవంతి , పోలీసు సిబ్బంది గ్రామానికి చేరుకున్నారు బాలిక తల్లిదండ్రులను వివరాలు అడిగినా తల్లి తండ్రులు సహకరించకపోగా తప్పుదోవ పట్టించే సమాచారం ఇచ్చారు.దీంతో అధికారులు బాలిక చదివిన పాఠశాల నుంచి రికార్డులు సేకరించగా, 24-08-2009న జన్మించినట్లు ధృవీకరించారు. బాలిక



వయస్సు చట్టపరంగా వివాహానికి తక్కువగా ఉండటంతో తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ చేసి వివాహాన్ని నిలిపివేశారు. ఈ సమయంలో బాలిక బంధువులు అడ్డుకోవడంతో తీవ్ర వాగ్వివాదం చోటుచేసుకుంది. అంగన్వాడి టీచర్ సమాచారం ఇచ్చిందని ఆరోపిస్తూ ఆమెపై దౌర్జన్యం చేయడానికి ప్రయత్నించిన ఘటన కూడా జరిగింది.అనంతరం బాలికను బాలల సంరక్షణ కమిటీ ఎదుట హాజరు పరిచేందుకు సిరిసిల్లకు తరలించారు. ఈ సందర్భంగా అధికారులు గ్రామస్తులకు బాల్యవివాహాలు చట్టవిరుద్ధమని స్పష్టం చేస్తూ, అలాంటి వివాహాల వల్ల బాలికల ఆరోగ్యం, విద్య, భవిష్యత్తుపై కలిగే దుష్ప్రభావాలపై అవగాహన కల్పించారు. బాల్యవివాహాలను నిరోధించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు.

# ఆర్టీసీ కార్మికుల ఐక్య విజయం

**మద్దతు ఇచ్చిన అన్ని రాజకీయ పార్టీ, కుల సంఘాలకు ధన్యవాదాలు.**

**శంకర్ గౌడ్ కు ఈ విజయం అంకితం బివారి త్యాగం వెలకట్టలేనిది.**

**ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేసిన అఖిలపక్ష జేఏసీ,పార్టీ నాయకులు.**




**మణుగూరు ,ఏప్రిల్25(మీడియా టుడే):**
ఆర్టీసీ కార్మికుల దీర్ఘకాల పోరాటానికి ఫలితంగా ప్రభుత్వం సానుకూలంగా స్పందించడంతో మణుగూరులో ఆర్టీసీ కార్మికులు, అఖిలపక్ష జేఏసీ నాయకులు విజయోత్సాహం వ్యక్తం చేశారు. శనివారం తెల్లవారుజామున మణుగూరు ఆర్టీసీ డిపో ఎదుట కృతజ్ఞత సభ నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడం సహా పలు డిమాండ్ల పరిష్కారం దిశగా ప్రభుత్వం ముందడుగు వేయడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. ఈ విజయాన్ని ఆర్టీసీ కార్మికుల ఐక్యతకు నిదర్శనంగా పేర్కొన్నారు.డ్రైవర్ శంకర్ గౌడ్ త్యాగాన్ని స్మరించుకుంటూ, ఈ విజయాన్ని ఆయనకు అంకితం చేస్తున్నట్లు తెలిపారు. ఆయన త్యాగం వెలకట్టలేనిదని భావోద్వేగంగా నివాళులర్పించారు.ఆందోళన సమయంలో మద్దతుగా నిలిచిన అన్ని రాజకీయ పార్టీలు, కుల సంఘాలు, కార్మిక సంఘాలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యంగా సిపిఐ, సిపిఎం, తెలుగుదేశం, సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్, బీసీ సంఘాల నాయకులు, ఇతర కార్మిక సంఘాల పాత్రను కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఆర్టీసీ జేఏసీ నాయకులు రాంబాబు, కృష్ణ, పవన్, సిపిఐ పట్టణ కార్యదర్శి దుర్గాల సుధాకర్, ఏఐటీయూసీ మండల కార్యదర్శి గడ్డం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. అలాగే ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు మురళి రాంబాబు, కార్మికులు సిద్ధులు, లింగయ్య, ఉపేందర్, రమాదేవి, స్వరూప రాణి, కె.వి.ఆర్.రావు తదితరులు హాజరయ్యారు.భవిష్యత్తులో ఆర్టీసీ కార్మికుల ఏ సమస్య వచ్చినా ఐక్యంగా పోరాడాలని, కార్మికుల హక్కుల సాధన కోసం అందరూ కలిసి ముందుకు సాగాలని నాయకులు పిలుపునిచ్చారు.

# దేశ అంతరిక్ష పరిశోధనలో ప్రైవేటు రంగంలో రూపొందించి అభివృద్ధి చేసిన మొట్టమొదటి రాకెట్

**ఏరోస్పేస్ రంగంలో ప్రపంచ అగ్రగామిగా తెలంగాణ ఉండాలి - ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**

**బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, ఏప్రిల్ 25:**
ప్రముఖ ఎరోస్పేస్ సంస్థ స్కైరూట్ అత్యంత ప్రతిష్టాత్మకంగా రూపొందించిన విక్రం-1 ఆర్బిటల్ రాకెట్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. హైదరాబాద్ నుంచి అంతరిక్షం పేరుతో స్కైరూట్ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి డి.శ్రీధర్ బాబు సంస్థ ప్రతినిధుల సమక్షంలో ముఖ్యమంత్రి గారు విక్రం-1 రాకెట్‌ను ప్రారంభించారు.ఏరోస్పేస్ రంగంలో ప్రపంచ అగ్రగామిగా నిలవాలన్న తెలంగాణ లక్ష్య సాధనలో ఇదొక కీలక మైలురాయిగా నిలుస్తుందని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి గారు అన్నారు. జెండా ఊపి లాంఛనంగా ప్రారంభించడంతో ఈ రాకెట్‌ను శ్రీహరికోటలోని సతీష్ ధావన్ చూఖూజ అంతరిక్ష కేంద్రంలో ఉన్న ప్రయోగశాలకు తరలిస్తారు.హైదరాబాద్ మామిడిపల్లిలోని జీఎంఆర్ ఏరోస్పేస్ -- ఇండస్ట్రియల్ పార్క్‌లో నెలకొల్పిన స్కైరూట్‌ూా కు చెందిన మాక్స్-క్యూ డిజైన్ ఫెసిలిటీలో విక్రం-1 రాకెట్‌ను రూపొందించారు. దేశ అంతరిక్ష పరిశోధనలో ప్రైవేటు రంగంలో రూపొందించి అభివృద్ధి చేసిన మొట్టమొదటి రాకెట్ కావడం గమనార్హం.ఈ సందర్భంగా స్కైరూట్ బృందాన్ని ముఖ్యమంత్రి గారు అభినందించారు. ఈ రాకెట్‌ను పూర్తిగా హైదరాబాద్‌లోనే రూపొందించి, అభివృద్ధి చేయడం ఎంతో గర్వకారణమని పేర్కొన్నారు.ముఖ్యమంత్రి గారు ముందుగా స్కైరూట్ సంస్థ ప్రతినిధులతో సమావేశమై విక్రం-1 ఆర్బిటల్ రాకెట్ వివరాలను తెలుసుకుని వారితో మాట్లాడారు. అనంతరం స్కైరూట్ ఫెసిలిటీ సెంటర్ పరిశీలించారు.”ఉపగ్రహాలను అంతరిక్షంలోకి తీసుకువెళ్లేందుకు భారతదేశపు మొట్టమొదటి ప్రైవేటు ఆర్బిటల్ రాకెట్‌ను స్కైరూట్ అభివృద్ధి చేసింది. సంస్థ 2022లో తన తొలి రాకెట్‌ను ప్రయోగించగా, ఇంత తక్కువ సమయంలోనే ఆర్బిటల్ ప్రయోగ దశకు చేరుకోవడం ఒక అద్భుతమైన విజయం” అని ముఖ్యమంత్రి గారు అభినందనలు తెలిపారు.ఏరోస్పేస్ రంగంలో దేశంలో తెలంగాణ మొదటి స్థానంలో ఉందని, బోయింగ్, ఎయిర్‌బస్, సాఫ్రాన్ వంటి ప్రపంచ స్థాయి సంస్థలు ఇప్పటికే మన రాష్ట్రంలో ఉన్నాయని గుర్తుచేశారు. ఏరోస్పేస్‌ను కీలక వృద్ధి రంగంగా పరిగణిస్తూ, 2047 నాటికి ఈ రంగంలో ప్రపంచ అగ్రగామిగా నిలవడమే తెలంగాణ లక్ష్యమని చెప్పారు.డిసెంబర్ 2023 నుంచి ఇంజనీరింగ్ ఎగుమతుల్లో తెలంగాణ అసాధారణ ప్రతిభ కనబరిచిందని ముఖ్యమంత్రి గారు ప్రస్తావించారు. “కేంద్ర ప్రభుత్వ గణాంకాల ప్రకారం, 2023-24, 2024-25 మధ్య ఇంజనీరింగ్ ఎగుమతుల్లో తెలంగాణ 117.9% అత్యధిక వృద్ధిని నమోదు చేసింది. ఈ వృద్ధికి విమాన విడిభాగాలు, రక్షణ పరికరాలు ప్రధానంగా దోహదపడ్డాయి.” అని చెప్పారు.ప్రపంచ విశ్వవిద్యాలయాలు, పారిశ్రామిక దిగ్గజాలతో భాగస్వామ్యాల ద్వారా ఏరోస్పేస్ రంగం కోసం యువతకు నైపుణ్య శిక్షణ ఇవ్వడంపై ప్రభుత్వం దృష్టి సారిస్తోందని ముఖ్యమంత్రి గారు చెప్పారు. పటిష్టమైన విధానాలు, మౌలిక సదుపాయాలు, ప్రతిభ, చైతన్యవంతమైన పర్యావరణ వ్యవస్థతో స్కైరూట్ వంటి కంపెనీలకు మద్దతు ఇవ్వడానికి తమ




ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు.పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా ప్రతిభావంతులకు నైపుణ్య శిక్షణ ఇవ్వాల్సిన ఆవశ్యకతను ముఖ్యమంత్రి గారు నొక్కిచెప్పారు. యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ (#YISU), అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లు (చూఖూజం) మరియు త్వరలో ఆధునీకరించనున్న పాలిటెక్నిక్ కళాశాలల ద్వారా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ నైపుణ్య శిక్షణా కార్యక్రమాలను వివరించారు.పాఠ్యప్రణాళిక పరిశ్రమల ఆధారితంగా, అన్ని కోర్సులలో ఏకరూపంగా ఉండేలా చూసేందుకు, ATC లు, పాలిటెక్నిక్ కళాశాలలు రెండింటినీ ˉ×ూఖ పరిధిలోకి తీసుకురావాలన్న ప్రభుత్వ ప్రణాళికలను వెల్లడించారు.“ఈ సంస్థలలోని శిక్షకులకు అత్యుత్తమ శిక్షణ ఇవ్వడంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నాం. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ూాజ ల్లోని యువతకు టాటా టెక్నాలజీస్ శిక్షణ అందిస్తోంది” అని ముఖ్యమంత్రి గారు వివరిస్తూ హైదరాబాద్‌లోని మల్లేపల్లిలో ఉన్న ఏటీసీని సందర్శించాల్సిందిగా స్కైరూట్ నాయకత్వాన్ని ఆహ్వానించారు.ముఖ్యమంత్రి గారి ప్రతిపాదనపై స్కైరూట్ ఏరోస్పేస్ సీఈఓ, సహ వ్యవస్థాపకుడు పవన్ చందనా స్పందిస్తూ, ˉ×ూఖతో కలిసి పనిచేయడానికి ఆసక్తితో ఉన్నట్టు తెలిపారు. “స్కిల్స్ యూనివర్సిటీ ఆలోచన ప్రత్యేకమైంది. ప్రతిభావంతుల అవసరాలకు ఇది సరిగ్గా సరిపోతుంది. మేము ఎదుర్కొంటున్న అతిపెద్ద సమస్య నైపుణ్య శిక్షణే. ˉ×ూఖతో భాగస్వామ్యం కావడం మాకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుంది” అని అన్నారు.అంతరిక్ష సాంకేతిక రంగంలోని స్కైరూట్ ఏరోస్పేస్ సంస్థ గతేడాది ముఖ్యమంత్రి గారు దావోస్ పర్యటన సందర్భంగా ప్రభుత్వంతో అవగాహన ఒప్పందం (వీశీఖ) కుదుర్చుకున్న విషయం తెలిసిందే. విక్రం-1 ఆర్బిటల్ రాకెట్ తేలికైనదే కాకుండా అత్యంత దృఢమైనదిగా రూపొందించారు. బహుళ ఉపగ్రహాలను ప్రయోగించగలిగే సామర్థ్యం ఈ రాకెట్ కలిగిఉంది.ఈ కార్యక్రమంలో స్కైరూట్ సీఈఓ పవన్ కుమార్ చందన గారు, సహ వ్యవస్థాపకుడు చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ భరత్, గ్రీన్ కో వ్యవస్థాపకుడు శ్రీ అనిల్ కుమార్ చలమలశెట్టి గారు, ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి శ్రీ బి. అజిత్ రెడ్డి గారితో పాటు స్కైరూట్‌కు చెందిన ఇతర ప్రతినిధులు పాల్గొన్నారు.

# గురుకులాల ప్రగతిలో గురువుల పాత్ర అమోఘం

**క్రమశిక్షణే ఆభరణం - విజయమే గమ్యం - స్వేరో జిల్లా అధ్యక్షులు తగరం శ్రీకాంత్ స్వేరో**

**గురుకుల విద్యార్థులకు స్వేరో నెట్వర్క్ ఘన వీడ్కోలు - సెలవుల్లోనూ 'లక్ష్యం' వీడొద్దు**

**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**
గురుకులాల ప్రగతిలో గురువుల పాత్ర అమోఘం అని, ఖమ్మం జిల్లాలోని గురుకుల పాఠశాలల్లో విద్యా సంవత్సరాన్ని అత్యంత క్రమశిక్షణతో, ఉత్తమ ఫలితాలతో పూర్తి చేసుకున్న విద్యార్థినీ విద్యార్థులకు స్వేరో జిల్లా అధ్యక్షులు తగరం శ్రీకాంత్ స్వేరో శనివారం ఓ ప్రకటనలో శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు తగరం శ్రీకాంత్ స్వేరో మాట్లాడుతూ.. విద్యార్థులను కేవలం పాఠాలకే పరిమితం చేయకుండా, వారిని బాధ్యతాయుతమైన పౌరులుగా తీర్చిదిద్దుతున్న జోనల్ ఆఫీసర్ అలివేలు, వివిధ పాఠశాలల ప్రిన్సిపాల్స్‌కు, అహర్నిశలు శ్రమిస్తున్న ఉపాధ్యాయ బృందానికి, సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. నాణ్యమైన విద్యతో పాటు, విద్యార్థుల ఆరోగ్య సంరక్షణలో వారు చూపిస్తున్న చొరవ అభినందనీయమని కొనియాడారు.

**సెలవుల్లోనూ 'లక్ష్యం' వీడొద్దు :**
వేసవి సెలవుల కోసం ఇళ్లకు వెళ్తున్న విద్యార్థులు సమయాన్ని వృథా చేయకుండా, తమ ఆరోగ్యాన్ని కాపాడుకుంటూనే కొత్త నైపుణ్యాలను



పెంపొందించుకోవాలని స్వేరో నెట్వర్క్ ఆకాంక్షిస్తుందన్నారు. సెలవుల్లో పిల్లల పట్ల తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని, వారి బంగారు భవిష్యత్తుకు పునాది వేసేలా సముచిత మార్గదర్శకత్వం అందించాలని కోరారు. కొత్త లక్ష్యాలతో, రెట్టింపు ఉత్సాహంతో తదుపరి విద్యా సంవత్సరానికి సిద్ధం కావాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ?ఈ సందర్భంగా స్వేరో జిల్లా కమిటీ తరుపున విద్యార్థులందరికీ ఉజ్వల భవిష్యత్తు ఉండాలని ఆకాంక్షించారు.

# ఆరోగ్య మే మహా భాగ్యం ఎంపిడిఓ నాగ శేషాద్రి సూరి

**పౌష్టికాహార లోపం నిర్మూలనే ప్రభుత్వ లక్ష్యం**

**గ్రామసర్పంచ్ దూలం మమత సతీష్ గౌడ్**



**జనగామ జిల్లా కొడకండ్ల మీడియా టుడే ఏప్రిల్25:**
ఆరోగ్యమే మహా భాగ్యం అని కొడకండ్ల ఎంపీడీఓ నాగ శేషాద్రి సూరి అన్నారు. శనివారం రోజు మండల కేంద్రంలోనీ అంగన్వాడి కేంద్రాల్లో సామూహిక శ్రీమంథాలు, గ్రాడ్యూషన్ డే కోసం సర్పంచ్ దూలం మమత సతీష్ గౌడ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ మహిళలు ఆరోగ్యం గా పోషక ఆహార పదార్థాలను తీసుకోవాలని సూచించారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ పౌష్టికాహార లోపం సమస్య నిర్మూలనే ప్రజా పాలన ధ్యేయం అని కొడకండ్ల సర్పంచ్ దూలం మమత సతీష్ గౌడ్ అన్నారు. మత శిశు సంక్షేమం కోసం నిరంతరం ప్రభుత్వం కృషి జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ సరళ, అంగన్వాడి టీచర్లు, ఏఎన్ ఎం సైదమ్మ తదితరులు పాల్గొన్నారు.

# మలేరియా రహిత గ్రామంగా కొడకండ్లను తీర్చిదిద్దు కుందాము

**సర్పంచ్ దూలం మమత సతీష్ గౌడ్**




**జనగామ జిల్లా మీడియా టుడే ఏప్రిల్ 25:**
కొడకండ్లను మలేరియా రహితంగా గ్రామంగా తీర్చి దిద్దుకుందాం అని సర్పంచ్ దూలం మమత సతీష్ గౌడ్ అన్నారు. శనివారం రోజు మండల కేంద్రంలోనీ జీపీ కార్యాలయం లో ఏర్పాటు చేసిన మలేరియా అవగాహన గ్రామ సభలో మాట్లాడుతూ దోమల నివారణ కోసం చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ప్రతి ఇంటిలో దోమల నివారణ మందులు స్ప్రే చేస్తున్నామని ,మురికి నీటి గుంతలు , పొదల తొలగింపు, వంటి అనేక రకాల కార్యక్రమాలు చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం వైద్య అధికారి భారతి తో కలిసి అవగహనా ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వార్డ్ సభ్యులు వంశీ తదితరులు పాల్గొన్నారు.

# కొట్లాడి సాధించుకున్న తెలంగాణ ఆగమైపోతుంది

**-తెలంగాణ రాష్ట్రీయ లోక్ దళ్ పార్టీ అధ్యక్షులు కపిలవాయి దిలీప్ కుమార్ ఆవేదన**

**-ఖమ్మంలో రాష్ట్రీయ లోక్ దళ్ పార్టీ జిల్లా కార్యాలయం ప్రారంభం.**




**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**
కొట్లాడి సాధించుకున్న తెలంగాణ నేడు ఆగమైపోతుందని, కెసిఆర్ కుటుంబ పాలనతో తెలంగాణ కబంధహస్తాల్లో చిక్కుకుందని అటువంటి తెలంగాణను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలంగాణ రాష్ట్రీయ లోక్ దళ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ కపిలవాయి దిలీప్ కుమార్ అన్నారు.ఖమ్మం నగరంలోని మామిళ్ల గూడెంలో తెలంగాణ రాష్ట్రీయ లోక్ దళ్ పార్టీ జిల్లా నూతన కార్యాలయాన్ని కపిలవాయి దిలీప్ కుమార్ శనివారం అట్టహసంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం చేసిన ఉద్యమాలలో ఆనాడు చురుకైన పాత్రను తను పోషించానని, కెసిఆర్ తో కలిసి చేసిన ఉద్యమాలు రాష్ట్రంలో ఉవ్వెత్తిన ఎగిసి పడిందని గుర్తు చేశారు. కొట్లాడి సాధించుకున్న తెలంగాణకు తొలి ముఖ్యమంత్రిగా కేసీఆర్ అయ్యారని, ఉద్యమ సమయంలో దళితుడే ముఖ్యమంత్రి అని ప్రకటించిన కేసీఆర్ దళితులకు ఇవ్వకుండా తానే ముఖ్యమంత్రిగా ఉండి దళితులకు ఇచ్చిన మాట తప్పి కుటుంబ పాలన కొనసాగించాడని విమర్శించారు. కెసిఆర్ పాలనలో ఈ రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి చెందకుండా ఆగమై పోయిందని ఆరోపించారు. ఇందిరమ్మ రాజ్యం అంటూ రేవంత్ రెడ్డి కొనసాగిస్తున్న పాలన ప్రజాభీష్టం మేరకు కొనసాగించాలని, ప్రజా వ్యతిరేక విధానాలు కొనసాగిస్తే ఏ ప్రభుత్వం అయినా ఎల్లకాలం కొనసాగలేవని అన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న తాజా రాజకీయ పరిణామాలను తమ పార్టీ నిశితంగా పరిశీలిస్తుందని, ప్రజల పక్షాన నిలబడి కొట్లాడి సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. రాష్ట్ర ప్రజలు తమ పార్టీని ఆదరించి మరింత ముందుకు కొనసాగించేందుకు తమ సహాయ సహకారాలు అందించి ఆశీర్వదించాలని పిలుపునిచ్చారు .ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్రీయ లోక్ దళ్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి బీరప్ప, కోశాధికారి కె .గిరీష్, యూత్ ప్రెసిడెంట్ రాజ్ కుమార్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు డాక్టర్ విక్రమ్ శర్మ, సూర్యాపేట అధ్యక్షులు డాక్టర్ సోమ గాని నరేందర్, ఖమ్మం జిల్లా అధ్యక్షులు జానీ మహమ్మద్, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం వెంకటేశ్వర చారి, స్టేట్ సెక్రెటరీ ఎన్. భాస్కరరావు, ఆర్ ఎల్ డి స్టేట్ జనరల్ సెక్రెటరీ సుధాకర్ యాదవ్, స్టేట్ జనరల్ సెక్రెటరీ నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## 252 జీ ఓ ప్రకారం అర్హులైన జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు జారి

### జిల్లా కలెక్టర్ హరిత



**కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్25 (మీడియా టుడే)**
జిల్లాలో 252 జి ఓ ప్రకారం అర్హులైన జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు అంధ జేస్తామని కలెక్టర్ హరిత అన్నారు. శనివారం సమీకృత కలెక్టరేట్ భవన సముదాయంలోని సమావేశ మందిరం లో జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటి సమావేశానికి కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 2026 సవత్సరము నకు గాను కమిటి ఆద్వర్యంలో మొదటి విడతలో 94 నూతన అక్రిడిటేషన్ కార్డులు మంజూరి చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. అక్రిడిటేషన్ కార్డుల జారి నిరంతర ప్రక్రియ అని తెలిపారు. అక్రిడిటేషన్ కార్డు కొరకు ధరఖాస్తు చేసుకున్నవారు 252 జి ఓ లో పేర్కొన్న అవసరమైన దృవ పత్రాలను సమర్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిపిఆర్ఓ ఎస్ సంపత్ కుమార్ , జిల్లా మీడియా అక్రిడేషన్ కమిటీ సభ్యులు అబ్దుల్ రహమాన్, రవి నాయక్, తుకారాం, సంతోష్, ప్రకాష్ గౌడ్, చందు, ఆబిద్ అహ్మద్, వినయ్ కుమార్, బి రాజు, అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి హరీష్ రావుకు ఆహ్వాన పత్రిక అందజేత



**మర్కుక్ ఏప్రిల్ 25 (మీడియా టుడే)**
సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం శివార్ వెంకటాపూర్ గ్రామ సర్పంచ్ మండల సర్పంచ్ ల పోరం అధ్యక్షుడు తుమ్మల కనకయ్య ముదిరాజ్ఆదివారం రోజు నూతన గృహప్రవేశం సందర్భంగా మాజీ మంత్రి హరీష్ రావు కు నూతన గృహప్రవేశానికి హాజరుకావాలని మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు కర్ణాకర్ రెడ్డి తో కలిసి నూతన గృహప్రవేశ ఆహ్వాన పత్రిక ను తుమ్మల కనకయ్య అందజేశారు. ఈ సందర్భంగా మండల సర్పంచ్ ల పోరం అధ్యక్షుడు తుమ్మల కనకయ్య మాట్లాడుతూ మాజీ మంత్రి హరీష్ రావు సానుకూలంగా స్పందించి గృహప్రవేశానికి తప్పకుండా హాజరవుతానని తెలిపారని అన్నారు. ఈ కార్యక్రమం లో కుమార్ తదితరులు ఉన్నారు.

## సైబరాబాద్ పోలీసులు ఎస్ ఎస్ సంయుక్తంగా "కాఫీ విత్ ఎ కాప్" అనే నెలవారీ కార్యక్రమాన్ని ప్రారంభించాయి



**బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, ఏప్రిల్ 25:**
ఇది Gen-Z మరియు యువ నిపుణులు సంభాషించడానికి,అనుసంధానం కావడానికి,మరియుసహకరించుకోవడానికి ఉద్దేశించబడింది. ఈ కార్యక్రమం ముఖ్య ముఖ్యాంశాలు,నిపుణుల అభిప్రాయాలు: శ్రీమతి శిఖా గోయల్, ఐపీఎస్ (డీజీ వీడఈ) మరియు డా. ఎం. రమేష్, ఐపీఎస్ (సీపీ సైబరాబాద్) మరియు మహిళల భద్రతపై విద్యార్థులు ఒ కార్పొరేట్ నాయకులతో సంభాషించారు. యువతకు సాధికారత: స్టార్టప్ భద్రత నుండి పురుషాధిక్య సమాజంలో మనుగడ సాగించడం వరకు, సంస్కృతి, ఐషా, మరియు ఎం. అద్వైత్ వంటి విద్యార్థులు కీలకమైన ప్రశ్నలను లేవనెత్తారు.ప్రత్యక్ష ప్రదర్శనలు: ఇంటరాక్టివ్ స్టాల్స్‌లో ట్రాఫిక్ పల్స్, షీ టీమ్స్, భరోసా సెంటర్, మరియు సైబర్‌క్రైమ్ అవగాహన సాధనాలను ప్రదర్శించారు.మౌలిక సదుపాయాలు అభివృద్ధి చెందుతున్నాయి,కానీ భద్రత అనేది సామాజిక భాగస్వామ్యంతోనే మొదలవుతుంది అని అన్నారు.

## మహాత్మా జ్యోతిరావు పూలే-సావిత్రిబాయి పూలే విగ్రహాల ఆవిష్కరణ చేసిన ఆసిఫాబాద్ ఎమ్మెల్యే



**కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతి నిధి, ఏప్రిల్25(మీడియా టుడే)**
వాంకిడిమండలం, నార్లాపూర్ గ్రామంలో మహాత్మా జ్యోతిరావు పూలే మరియు సావిత్రిబాయి పూలే గారి విగ్రహాలను ఎమ్మెల్యే కోవ లక్ష్మి ఆవిష్కరించారు. కార్యక్రమాన్ని ముందుగా జెండా ఆవిష్కరణ మరియు జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించి, అనంతరం శిలా ఫలకాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే పూలే దంపతుల విగ్రహాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వాంకిడి మండల ప్రజాప్రతినిధులు, వివిధ స్థాయిల నాయకులు, రాష్ట్ర,జిల్లా-మండల మాలి సంఘ నాయకులు మరియు నార్లపూర్ గ్రామ ప్రజలు

## దారుణ హత్య కేసులో (02) నిందితులను అరెస్టు చేసిన చిలకలగూడ గూడ పోలీసులు



**బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే,ఏప్రిల్ 25:**
హైదరాబాద్ నగరంలోని సికింద్రాబాద్ జోన్,చిలకలగూడ పోలీసులు,ఒక దారుణ హత్య కేసుకు సంబంధించి నజ్ముద్దీన్ ఏ జహంగీర్ (ఎ1) మరియు సయ్యద్ ఇలియాస్ (ఎ2) అనే ఇద్దరు నిందితులను 25.04.2026న ఉదయం సుమారు 0730 గంటలకు ముషీరాబాద్‌లోని గోల్డెన్ క్రౌన్ హోటల్ వద్ద అరెస్టు చేశారు.విశ్వసనీయ సమాచారం ఆధారంగా ఈ అరెస్టు జరిగింది. విచారణలో,ఇద్దరు నిందితులు తాము ఈ నేరంలో పాలుపంచుకున్నట్లు స్వచ్ఛందంగా అంగీకరించారు.మృతుడు,ఏసీ టెక్నీషియన్ అయిన మహ్మద్ అలీమ్ (43 సంవత్సరాలు), 23.04.2026న పద్మారావు నగర్‌లోని కేవీకే వైన్స్ సమీపంలో రక్తపు మడుగులో పడి ఉండగా కనుగొనబడ్డాడు. గాంధీ ఆసుపత్రికి తీసుకువచ్చిన వెంటనే అతను మరణించినట్లు వైద్యులు ప్రకటించారు.విచారణలో వెల్లడైన వివరాల ప్రకారం, మృతుడికి తెలిసిన నిందితులు, సంఘటన జరిగిన రోజున కలిసి మద్యం సేవించి, మద్యం మరియు జూదానికి సంబంధించిన చిన్నపాటి ఆర్థిక వివాదాల కారణంగా పాత కక్షల వల్ల గొడవ పడ్డారు. తమ ఉద్దేశాన్ని నెరవేర్చుకునే క్రమంలో, ఏ2 సయ్యద్ ఇలియాస్ పదునైన కత్తితో మృతుడిపై దాడి చేసి, ప్రాణాంతక గాయాలు చేశాడు. మృతుడు అక్కడికక్కడే గాయాలతో మరణించాడు. విచారణలో భాగంగా, ఒక పదునైన కత్తి (నేరానికి ఉపయోగించిన ఆయుధం), నిందితుడికి చెందిన రక్తపు మరకలున్న చొక్కా, మరియు గోధుమ రంగు యాక్టివా స్కూటర్‌ను స్వాధీనం చేసుకున్నారు. ముషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎఫ్ఐఆర్ నెం. 259/2025 కింద నమోదైన ఒక క్రిమినల్ కేసులో ఏ2కు గతంలో ప్రమేయం ఉన్నట్లు కూడా గమనించబడింది. చిలకలగూడ పోలీసులు వేగవంతమైన, సమర్థవంతమైన దర్యాప్తు ద్వారా ఈ కేసును ఛేదించారు. సికింద్రాబాద్ జోన్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్, ఐపీఎస్ అధికారిణి శ్రీమతి రక్షిత కృష్ణమూర్తి, అదనపు డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ శ్రీ జె. నర్సయ్య, మరియు చిలకలగూడ డివిజన్ ఏసీపీ కె. శశాంక్ రెడ్డిల పర్యవేక్షణలో ఈ ఆపరేషన్ నిర్వహించబడింది. చిలకలగూడ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ శ్రీ వి.రామకృష్ణ తన బృందంతో కలిసి ఈ దర్యాప్తునకు నాయకత్వం వహించారు, వారి కృషి ప్రశంసనీయం.డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ సికింద్రాబాద్ జోన్, హైదరాబాద్ నగరం

## సెన్సెస్ 2027లో భాగంగా ఏప్రిల్ 26 నుండి స్వీయ గణన ప్రక్రియ ప్రారంభం

### - జిల్లా కలెక్టర్ హైమావతి



**చిగురుమామిడి మండల రిపోర్టర్ : మీడియా టుడే , ఏప్రిల్ 25 :**
తహసిల్దార్లు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్ లకు జిల్లా కలెక్టర్ కె. హైమావతి జూమ్ సమావేశం ద్వారా దిశా నిర్దేశం చేశారు . ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భారత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సెన్సస్ 2027లో భాగంగా,జిల్లాలో స్వీయ గణన ప్రక్రియను ఏప్రిల్ 26, 2026 నుండి మే 10, 2026 వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.సెల్ఫ్ ఎమ్యునరేషన్ ప్రక్రియ ప్రచారం చెయ్యడానికి ఏప్రిల్ –26 రోజున జిల్లాలోని స్థానిక ఎమ్మెల్యే, ఏంపి, జడ్జి, ఏంఎల్ సి లకు ముందస్తు సమాచారం అందించి వారి స్వగృహం లో నిర్దేశిత వెబ్‌సైట్ శింవ.ఫవఅంబం.స్రశీజ.ఱఅరిలో సెల్ఫ్ ఎమ్యునరేషన్, జియో టాగింగ్ ప్రక్రియ ఎమ్యునరేటర్లు చేయించాలని అధికారులను ఆదేశించారు.ఇప్పటికే రెండు బ్యాచ్ వారిగా ఎమ్యునరేటర్లకు శిక్షణ అందించామని తెలిపారు. ప్రతి మండలంలో గ్రామాల వారిగా గ్రామాల్లో సర్పంచ్, గ్రామాల్లో పలువురు ప్రముఖులు, మహిళ సమాఖ్య అధ్యక్షులు, సెల్ఫ్ ఎమ్యునరేషన్, జియో టాగింగ్ ప్రక్రియ చేసుకునేల చర్యలు తీసుకోవాలని తహసిల్దార్, ఏంపిడిఓ లను ఆదేశించారు. అలాగే మున్సిపాలిటీలో మున్సిపల్ చైర్ పర్సన్, కౌన్సిలర్లు లచే సెల్ఫ్ ఎమ్యునరేషన్ చేయించాలని కమిషనర్ లకు ఆదేశించారు. ప్రభుత్వ ఉద్యోగులు వారి స్వంత గృహాల వద్ద సెల్ఫ్ ఎమ్యునరేషన్ చేసుకోవాలని తెలిపారు.ఈ డిజిటల్ విధానం ద్వారా పౌరులు ఎటువంటి ఆటంకం లేకుండా, ఇంట్లోనే ఉండి ఆన్‌లైన్ ద్వారా తమ ఇంటి వివరాలను నమోదు చేసుకోవచ్చని, తద్వారా గణన ప్రక్రియ మరింత పారదర్శకంగా, ఖచ్చితంగా మరియు వేగంగా జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. జిల్లా ప్రజలందరూ సెల్ఫ్ ఎమ్యునరేషన్ ఈ డిజిటల్ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, సెన్సస్ 2027 కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు.అనంతరం రాష్ట్ర ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు ఎలక్ట్రోరల్ మ్యాపింగ్ ప్రక్రియ జిల్లాలో వేగం పెంచాలని ఆదేశించారు. రోజు వారిగా ఇచ్చిన టార్గెట్ ఆధారంగా ఈ నెల 30 వరకు ఎలెక్టోరల్ మ్యాపింగ్ ప్రక్రియ తప్పనిసరిగా పూర్తి పూర్తి చెయ్యాలని తహసిల్దార్, మున్సిపల్ కమిషనర్ లను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ నాగరాజమ్మ, జెడ్పీసిఈఓ రమేష్, డిపిఓ రవీందర్, సెక్టోరల్ అధికారి రామస్వామి, సూపరిండేంట్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## మలేరియా అంతం చెద్దాం

### ఆరోగ్య మైన సమాజన్ని నిర్మిద్దాం - జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రజిత



**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాప్ రిపోర్టర్ : మీడియా టుడే , ఏప్రిల్ 24:**
శనివారం రోజు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్ రజిత , ప్రపంచ మలేరియా దినోత్సవం ఏప్రిల్ 25 "మలేరియా అంతం చేద్దాం- ఆరోగ్యమైన సమాజాన్ని నిర్మిద్దాం" నినాదంతో ముస్తాబాద్ మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో ప్రపంచ మలేరియా దినోత్సవం అవగాహన కార్యక్రమం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎస్ రజిత అధ్యక్షతన నిర్వహించడమైనది. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మాట్లాడుతూ మలేరియా ను జయిద్దాం- ప్రతి ఒక్కరూ కలిసి కృషి చేద్దాం అని, మలేరియా అంతం చేసే దిశగా ఇప్పుడు మనం చేయగలం, ఇప్పుడు తప్పక చెయ్యాలి. జాగ్రత్తలతోటే మలేరియా దూరమవుతుందని, అన్నారు మలేరియా నివారణ కు పాటించవలసిన ముఖ్యమైన చర్యలు ఇళ్లల్లో, పరిసరాలలో నీరు నిల్వ ఉండకుండా చూడాలని, నీటి ట్యాంకులు, డబ్బాలు మూత లతో మూసి ఉంచాలని, కొబ్బరి చిప్పలు, కూలర్లు, నీటి నిల్వ తొట్టిలు కనీసం వారమునకు ఒక్కోసారి శుభ్రం చేసుకోవాల్సిందిగా దీని ద్వారా వృద్ధి చెందదని, దోమతెరలు వాడాలని, ఇంటి కిటికీలకు మెష్ డోర్లు బిగించాలని, దోమలు పెరగకుండా నివారణ కొరకు మందులు చెల్లించాలని, ఒకవేళ దోమ కాటు వల్ల వణుకు జ్వరం , తలనొప్పి, ఒళ్ళు నొప్పులు, వాంతులు అలసట అనిపిస్తే వెంటనే దగ్గర్లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రక్తపరీక్ష చేసుకోవాల్సిందిగా సూచించారు జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో విధిగా మంగళవారం, శుక్రవారం డ్రై డే పాటించవలసిన ఆశాలకు, ఏఎన్ఎంలకు సూచించారు. ఈ సందర్భంగా మనమంతా కలిసి మలేరియా రహిత జిల్లాను నిర్మించాలని, అవగాహన కల్పించినారు. ఈ కార్యక్రమానికి పోతుగల్లు సర్పంచ్ యాదమ్మ, ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ సంపత్, డాక్టర్ నహిమ, ప్రాథమిక కేంద్ర వైద్యాధికారులు డాక్టర్ ఆఫీజ, డాక్టర్ గీతాంజలి, డిప్యూడెమో రాజ్ కుమార్ మరియు సూపర్వైజర్లు, ఏఎన్ఎంలు, ఆశలు పాల్గొన్నారు.

## శాతవాహన ఆచార్యునికి పేటెంట్

### పరిశోదనలలో ముందుకు సాగాలి - ఆచార్య ఉమేశ్



**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , ఏప్రిల్ 25 :**
శాతవాహన విశ్వవిద్యాలయంలోని ఉర్దూ విభాగంలో పనిచేస్తున్న డాక్టర్ నజీముద్దీన్ మునవర్ కెనడా ప్రభుత్వ పేటెంట్ ను " చక్ బస్త కవిత్వంలో వాక్ స్వాతంత్రం, ఐక్యత, దేశభక్తి పట్ల ప్రేమ" అనే శీర్షిక పై పొందారు. ఈ సందర్భంగా ఉపకులపతి ఆచార్య ఉమేష్ కుమార్ మాట్లాడుతూ విశ్వవిద్యాలయంలో మౌలిక వసతులతో పాటు విద్యా ప్రమాణాలు పెరుగుతున్నాయని దానికి నిదర్శనమే ఈ పేటెంట్ అని తెలియజేసారు.డాక్టర్ నజీముద్దీన్ మున్వర్ ఉర్దూలో 21 సంవత్సరాలకు పైగా బోధనా అనుభవంతో ప్రస్తుతం శాతవాహన ఉర్దూ విభాగంలో సహాయ ఆచార్యులుగా పనిచేస్తు ఉర్దూ భాషా చరిత్ర, సర్ సయ్యద్ అహ్మద్ ఖాన్, మౌలానా అబుల్ కలాం ఆజాద్‌ల మేధో సాహిత్య కృషి అనే పుస్తకాలకు సంపాదకత్వం చేసారు.తన బోధనా బాధ్యతలతో పాటు, డాక్టర్ మున్వర్ ఉర్దూ విభాగాధిపతి, బోర్డ్ ఆఫ్ స్టడీస్ ఛైర్మన్‌తో సహా స్పోర్ట్స్ బోర్డ్ సెక్రటరీ, చీఫ్ వార్డెన్ గా కొనసాగుతున్నారు.డాక్టర్ మున్వర్ పరిశోధన, సాహిత్యానికి విశేషమైన కృషి చేస్తూ 25 పరిశోధన వ్యాసాలు, 15 పుస్తక అధ్యాయాలు, 3 పుస్తకాలతో పాటు వ్యాసాల అనువాదాలు కూడా చేస్తున్నారు. ఆధునిక భాషా విద్య పట్ల ఆయన దృక్పథాన్ని ప్రతిబింబిస్తూ, భాషా అభ్యసన పరికరం కోసం యునైటెడ్ కింగ్‌డమ్ నుండి ఒక అంతర్జాతీయ పేటెంట్‌ను పొందారు. ఆయన అనేక సదస్సులలో పాల్గొని, సెమినర్లు కూడా నిర్వహించి ముగ్గురు పీహెచ్‌డీ పరిశోధకులకు విజయవంతంగా మార్గదర్శకత్వం వహిస్తున్నారు. విశేష కృషికి ప్రభుత్వ సంస్థల నుండి జీవిత సాఫల్య పురస్కారం, ఉత్తమ ఉర్దూ ఉపాధ్యాయ పురస్కారం అందుకున్నారు.

## ఈనెల 28న జగనున్న హిందూ సమ్మేళనను జయప్రదం చేయండి



మర్కుకు ఏప్రిల్ 25 (మీడియా టుడే)

హిందువులంతా ఏకతటి పైకి రావడం కోసమే హిందూ సమ్మేళనాలు దోహదపడుతున్నాయని మర్కుక్ మండల హిందూ సమ్మేళన అధ్యక్షులు రాజన్న గారి సుధాకర్ రెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని ఎర్రవల్లి గ్రామంలో నీ అంబేద్కర్ చౌరస్తాలో హిందూ సమ్మేళన కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ . మంగళవారం మర్కుకు మండల కేంద్రంలో నీ రంగనాయకుల గుడి ఆవరణంలో సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని అన్నారు. హిందూ సమాజం అనేది సంస్కృతి, సాంప్రదాయం తో కూడిన ధర్మం కలిసిన పవిత్ర సమూహం అని అన్నారు. ఈ దేశానికి ఆత్మ హిందూ ధర్మమే అని అన్నారు. హిందూ అనేది మతం కాదని అది సనాతన ధర్మం అని, అనాదిగా సమాజాన్ని చైతన్యవంతం చేయడం కోసం ఎందరో ఋషులు, గురూజీలు ధర్మస్థాపన కోసం నిరంతరం శ్రమిస్తున్నారని అన్నారు. అందులో భాగంగానే హిందూ కుటుంబాల మహా సమ్మేళనాలు దేశం వ్యాప్తంగా జరుగుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా శ్రీ దుర్గా నందపురి స్వామీజీ మాతృమూర్తి భార్గవి కళ్యాణి, వక్తగా ఆర్ఎస్ఎస్ ప్రాంత సేవ ప్రముఖ శివశంకర్, ఈ కార్యక్రమంలో నిర్వాహకులు, ఏగొండ, అంజిరెడ్డి, తుమ్మ కృష్ణ, కుంట సత్యం, వివిధ గ్రామ సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## ప్రపంచ మలేరియా దినోత్సవ ర్యాలీ

( మీడియా టుడే గరిడేపల్లి ఏప్రిల్ 25



మలేరియా దినోత్సవం సందర్భముగా గరిడేపల్లి ఉపకేంద్రము పరిధిలో ర్యాలీ తీయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ నరేష్, మాట్లాడుతూ దోమలు పుట్టకుండా, కుట్టకుండా తగిన చర్యలు తీసుకోవాలని మరియు నిలువ నీరు ఉండకుండా మన ఇంటి పరిసర ప్రాంతాల్లో చెత్త, కంపచేట్లు లేకుండా పరిశుభ్రంగా ఉంచుకోవాలని చెప్పడం జరిగింది. దోమ తెరలు వాడాలని, ఇలా చేస్తే డెంగ్యూ, మలేరియా, ఫైలేరియా, జ్వరాలు రాకుండా ఉంటాయి అని వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సి హెచ్ ఓ నరసింహ , హెచ్ ఎస్ అంజయ్య, రమణ , బిల్ కలెక్టర్ వెంకన్న , ఏఎన్ఎం కవిత , అంజలీ గారు, ఆశాలు గ్రామ ప్రజలు పాల్గొనటం జరిగింది.

## రఘు అన్న చేరికకు గిరిజనులు భారీగా తరలి రావాలి

### బిఆర్ఎస్ మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు సందీప్ నాయక్

( మీడియా టుడే గరిడేపల్లి ఏప్రిల్ 25)



ఓజో ఫౌండేషన్ అధినేత హుజూర్నగర్ నియోజకవర్గంలో పలు సేవా కార్యక్రమాలు చేస్తూ అనేకమంది మన్నులు పొందిన పిల్లుట్ల రఘు రేపు టిఆర్ఎస్ పార్టీలో చేరుతున్న సందర్భంగా గరేడేపల్లి మండల పరిధిలో ఉన్న గిరిజనులందరూ భారీగా తరలివచ్చి రఘు అన్న చేరికను విజయవంతం చేయాలని బిఆర్ఎస్ మండల పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షులు గుగులోతు సందీప్ నాయక్ అన్నారు గరేడేపల్లి లో మాట్లాడుతూ పిల్లుట్ల రఘు అనేక సేవా కార్యక్రమాలు చేసి హుజూర్నగర్ నియోజకవర్గం లో యువత బడుగు బలహీన వర్గాలకు చేయూతనందిస్తూ అందరికీ అందుబాటులో ఉంటూ ప్రతి ఒక్క సామాన్య కార్యకర్తను పలకరించే వ్యక్తి పిలుట్ల రఘు అని అన్నారు రేపు టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు నల్గొండ జిల్లా అభివృద్ధి ప్రదాత సూర్యపేట శాసనసభ్యులు గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి మరియు జిల్లా పార్టీ అధ్యక్షులు బడుగుల లింగయ్య యాదవ్ హుజూర్నగర్ నియోజకవర్గం సమన్వయకర్త ఒంటెద్దు నరసింహారెడ్డి అందరి సమక్షంలో టిఆర్ఎస్ పార్టీలో చేరుతున్న సందర్భంగా గిరిజనులు గిరిజన మహిళలు యువకులు ప్రతి ఒక్కరు రావాలని కోరుకుంటున్నారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జిపి వర్కర్స్ పెండింగ్ వేతనాలు వెంటనే విడుదల చేయాలి



( మీడియా టుడే గరిడేపల్లి ఏప్రిల్ 25)

గరిడేపల్లి ఈరోజు జిపి వర్కర్స్ పెండింగ్ వేతనాలు వెంటనే విడుదల చేయాలని సిఐటియు ఆధ్వర్యంలో గరిడేపల్లి మండల సూపర్డెంట్ మల్లికార్జున్ రెడ్డి కి వినతి పత్రం ఇయటం జరిగినది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిఐటియు జిల్లా నాయకులు ఎస్.కె యాకూబ్ మాట్లాడుతూ ఇంకా మండలంలో రామచంద్రపురం లచ్చ తండా కొత్తగూడెం తాళ్ల మల్కాపురం గ్రామాల్లో ఐదు ఆరు నెలల పెండింగులు ఉన్నాయని అన్నారు వెంటనే ఈ పెండింగులు చివరి నాటికి విడుదల చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో సిఐటి యూనియన్ అధ్యక్షులు కొండ సైదులు కార్యదర్శి అమరవరపు శ్రవణ్ కుమార్ ఉపాధ్యక్షులు పచ్చ వీరస్వామి రామారావు వెంకన్న వెంకటేశ్వర్లు నరసయ్య పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాల్లోనే రైతులకు మద్దతు ధర లభిస్తుంది

### - మంథని ఏఎంసీ చైర్మన్ కుడుదుల వెంకన్న



మంథని రూరల్, ఏప్రిల్ 25 (మీడియా టుడే)

ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే రైతులకు మద్దతు ధర లభిస్తుందని మంథని ఏఎంసీ చైర్మన్ కుడుదుల వెంకన్న అన్నారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మంథని అధ్వర్యంలో మండలంలోని విలోచవరం గ్రామంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సర్పంచ్ కొండ ప్రేమలత - రవీందర్ తోకలిసి మంథని ఏ ఎంసీ చైర్మన్ కుడుదుల వెంకన్న శుక్రవారం సాయంత్రం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంథని ఏ ఎంసీ చైర్మన్ కుడుదుల వెంకన్న మాట్లాడుతూ రైతులు అరుగాలం శ్రమించి పండించిన పంటను దళారులకు విక్రయించరాదని, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి ప్రభుత్వ మద్దతు ధర పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు అయిలి ప్రసాద్, నాయకులు సాదుల శ్రీకాంత్, ఎరుకల ప్రవీణ్, పర్శవేణి మోహన్, కోరవేన రవి కుమార్, రైతులు, సంఘ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులు, గర్భిణుల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలి

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

మంచిర్యాల జిల్లా ప్రతినిధి తేళ్ల విజయ్ / మీడియా టుడే,ఏప్రిల్ 25, 2026:

చిన్నారులు, గర్భిణుల ఆరోగ్యకరమైన భవిష్యత్తుపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన పోషణ్ పక్వాడ 8వ విడత కార్యక్రమానికి జిల్లా సంక్షేమ శాఖ అధికారి రౌఫ్ ఖాన్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. అనిత లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పోషణ్ పక్వాడ 8వ విడత కార్యక్రమం ఈనెల 9 తేదీ నుండి 23వ తేదీ వరకు నిర్వహించడం జరిగిందని తెలిపారు. పిల్లలలో మొదటి 6 సంవత్సరాల కాలంలో మెదడు అభివృద్ధి గరిష్టంగా ఉంటుందని, ఈ విషయం ప్రధాన అంశంగా పరిగణలోకి తీసుకుని ప్రత్యేక దృష్టి సాధించడం జరిగిందని తెలిపారు. చిన్నారుల సమగ్ర అభివృద్ధికి పోషకాహారం అత్యవసరమని, గర్భిణి స్త్రీలు, చిన్నపిల్లలకు సరైన ఆహారం అందించడం ద్వారా ఆరోగ్యకరమైన భవిష్యత్తు నిర్మించవచ్చని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా గ్రామస్థాయిలో అవగాహన కార్యక్రమాలు మరింత విస్తృతంగా నిర్వహించాలని తెలిపారు. గర్భిణులు, బాలల పోషకాహారం పై అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని, తొలి వేయి రోజులలో సరైన పోషణ, శిశు అభివృద్ధిపై దృష్టి సారించాలని, అంగన్వాడి కేంద్రాల ద్వారా ఆటల ఆధారిత విద్యను ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు.



పోషణ పంచాయతీలు, సామాజిక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, పిల్లలలో స్క్రీన్ టైమ్ తగ్గించే దిశగా తల్లిదండ్రులకు మార్గదర్శకాలు అందించాలని తెలిపారు. నలుగురు గర్భిణీ స్త్రీలకు శ్రీమంతం, బాలలకు అక్షరాభ్యాసం, గ్రాడ్యుయేషన్ ధ్రువపత్రాల అందజేత కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం ఏర్పాటు చేసిన స్టాళ్లను సందర్శించారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా స్థానిక సమాజం, తల్లులు, సంరక్షకులను భాగస్వామ్యం చేస్తూ పోషకాహారం పై విస్తృత ప్రచారం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, అంగన్వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మేడేను జయప్రదం చేయండి

### సిపిఐ మండల నాయకులు సిహెచ్ సీతారామ్

మునగాల, ఏప్రిల్ 25 (మీడియా టుడే)-:

ప్రపంచ కార్మికుల దినోత్సవం మే దేను జయప్రదం చేయాలని సిపిఐ మండల నాయకులు సిహెచ్ సీతారామ్ కార్మికులకు పిలుపునిచ్చారు, శనివారంమండల కేంద్రంలోని స్థానిక చిల్లంచర్ల రఘునాథం స్మారక భవన్ నందు నిర్వహించిన ఏఐటీయూసీ మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ, అమెరికాలోని చికాగో నగరంలో లక్షలాదిమంది కార్మికులు ఎనిమిది గంటల పని దినాల కోసం పోరాటం చేస్తుండగా ఆనాటి పాలక ప్రభుత్వాలు కార్మికులపై జరిపిన



కాల్పుల్లో నేలకొరిగిన కార్మికుల గుండెల్లో నుండి చిందిన రక్తం నుండి పుట్టిందే ఎర్రజెండా అని, ఆనాటి నుండి కార్మిక దినోత్సవం గా మేడే ఉత్సవాన్ని ప్రతి సంవత్సరం మే 1న నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు,.ఈ సమావేశంలో ఏఐటియుసి మండల అధ్యక్ష కార్యదర్శులు జక్కుల వీరశేఖర్, సారెడ్డి రాఘవరెడ్డి, దుస్స కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## దోమల వృద్ధి అరికట్టేందుకు పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలి

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



మందమర్రి / మీడియా టుడే,ఏప్రిల్ 25, 2026:

దోమల ద్వారా వ్యాప్తి చెందే మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా వంటి వ్యాధులను నిరోధించేందుకు దోమల వృద్ధిని అరికట్టాలని, ఇందు కొరకు ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం ప్రపంచ మలేరియా దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లాలోని మందమర్రి మండలం ఊరు మందమర్రిలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అవగాహన శిబిరానికి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. అనిత, ప్రోగ్రాం అధికారులు డా. సుధాకర్ నాయక్, డా. ప్రసాద్ లతో కలిసి హాజరై కార్యక్రమ సంబంధిత గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా వ్యాధులకు చికిత్స అందుబాటులో ఉన్నప్పటికీ ముందస్తు జాగ్రత్తలు పాటించడం ద్వారా వ్యాధులను పూర్తిగా నిరోధించవచ్చని తెలిపారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికా కార్యాచరణలో భాగంగా ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని, వర్షాకాలంలో మురుగు కాలువలలో నీరు నిల్వ ఉండకుండా ప్రవహించేలా చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. దోమల అభివృద్ధిని అరికట్టేందుకు బ్లీచింగ్ పిచికారి, ఆయిల్ బాల్స్, స్ప్రే కార్యక్రమాలు చేపట్టాలని, ప్రజలు వ్యక్తిగత పరిశుభ్రత పాటించేలా అవగాహన కల్పించాలని, డ్రై డే కార్యక్రమాలలో పాల్గొనేలా ప్రజలను ప్రోత్సహించాలని తెలిపారు. జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో వ్యాధులను నియంత్రణపై ప్రజలకు అవగాహన కల్పించాలని, గ్రామపంచాయతీ, మున్సిపాలిటీలలో ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. గ్రామీణ గిరిజన ప్రాంతాలలో ప్రభావిత ప్రాంతాలలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి వైద్య సేవలు అందించాలని, ఇంటి పరిసరాలలో నీరు నిలువ ఉండే ప్రదేశాలను గుర్తించి వాటిని తొలగించాలని, వీధులన్నీ శుభ్రంగా ఉంచాలని, మురుగు కాలువలలో చెత్తాచెదారం తొలగించాలని తెలిపారు. మలేరియా పరీక్ష కొరకు ఆరోగ్య కార్యకర్తల దగ్గర ఉచిత రక్త పరీక్ష కిట్ల ద్వారా చర్యలు చేపట్టి, ఉచిత మందుల సరఫరా చేయడం జరుగుతుందని తెలిపారు. వేసవిలో ఉష్ణోగ్రత అధికంగా ఉన్న నేపథ్యంలో ప్రజలు సమయపాలన పాటిస్తూ తగు ఆరోగ్య జాగ్రత్తలు తీసుకోవాలని, వడదెబ్బకు గురికాకుండా అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. అనంతరం కీటక జనిత వ్యాధుల నియంత్రణ కొరకు పని చేసి ఉత్తమ సేవలు అందించిన వైద్యులు, వైద్య సిబ్బందికి జ్ఞాపికలు, ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్యశాఖ మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్లు, సిహెచ్ఓలు కాకిరాల వెంకటేశ్వర్లు, నామ్ దేవ్, అల్లాడి శ్రీనివాస్, వైద్యాధికారులు, వైద్యులు, ఆరోగ్య, ఆశ కార్యకర్తలు, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



## హనుమంత ఆలయ ప్రారంభోత్సవ కరపత్ర ఆవిష్కరణ



అనంతగిరి ఏప్రిల్ 25 మీడియా టుడే -: హనుమాన్ జయంతిని పురస్కరించుకొని మే 12న పాలవరం గ్రామంలో స్వయంభూ హనుమంత ఆలయ ప్రారంభోత్సవం నిర్వహించనున్నట్లు పురోహితుడు నందుల సత్యనారాయణ శర్మ తెలిపారు. ఇంతకు ముందు మే 9 నుంచి 11 వరకు ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరుగనున్నాయని పేర్కొన్నారు. శనివారం కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నరేశ్ గౌడ్, ఎన్ఆర్ఐ రవి తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 27న ప్రజావాణి రద్దు

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి తేళ్ల విజయ్ / మీడియా టుడే,ఏప్రిల్ 25, 2026:**
ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు సంబంధించిన గృహ నిర్మాణ, రెవెన్యూ శాఖల సమస్యలపై ప్రభుత్వం ఈ నెల 27వ తేదీన హైదరాబాద్ లో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసినందున 27వ తేదీన రద్దు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ప్రకటనలో తెలిపారు. ప్రజలు, దరఖాస్తుదారులు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని, మే 4వ తేదీ సోమవారం నుంచి ప్రజావాణి కార్యక్రమం యధావిధిగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

## పాలేరునురాష్ట్రానికే మోడల్‌గా తీర్చిదిద్దుతాం

**ప్రజాసమస్యలపరిష్కార వేదికే ప్రజా దర్బార్**

**రాష్ట్ర రెవిన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**



**నేలకొండపల్లి ఏప్రిల్25 మీడియా టుడే**
ప్రజా సంక్షేమం, అభివృద్ధిలో పాలేరు నియోజకవర్గాన్ని తెలంగాణ రాష్ట్రానికే మోడల్ గా తీర్చిదిద్దుతామని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. శనివారం మండలంలోని రాయిగూడెం గ్రామంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు తాము ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం నిత్యం అధికారులు, ప్రభుత్వ కార్యాలయాలచుట్టూ తిరగకుండా సత్వరమే పరిష్కరించేందుకు ప్రజాదర్బార్వేదిక ఉపయోగపడు తుందన్నారు. ప్రజా ప్రభుత్వంలో ప్రజలకు మేలు చేయాలనే సదుద్దేశంతోనే ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని రూపొందించామన్నారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా జిల్లాస్థాయి అధికారులను గ్రామాలకు రప్పించి సత్వరమేప్రజల అర్జీలనుపరిష్కరించేందుకుకృషిచేస్తున్నామన్నారు. ప్రజలు అందించిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలిస్తూ నిర్ణీత గడువులోగా సమస్య పరిష్కరించేందుకు సంబంధిత అధికారులనుఆదేశించామన్నారు. ప్రభుత్వ కార్యాలయాలకు ప్రజలు తిరిగే పరిస్థితి నుండి ప్రజల ముంగిటకే ప్రజా ప్రభుత్వాన్ని తీసుకొచ్చి స్వయంగా సమస్యలను అడిగి తెలుసుకుని పరిష్కరించే రోజులు వచ్చాయన్నారు. ఎన్నికల వరకు మాత్రమే రాజకీయాలని అనంతరం రాజకీయాలకతీతంగా ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో ప్రజా ప్రభుత్వం అహర్నిశలు కృషిచేస్తుందన్నారు. ప్రజల కష్టాలు, బాధలు వినగలిగితే ఎలాంటి ఫలితాలు వస్తాయో ప్రతి ఎన్నికల్లో చూస్తున్నామని, ఇప్పుడిప్పుడే రాష్ట్ర ఆర్థిక అభివృద్ధి మెరుగవుతుందని అన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందిస్తామని హామీ ఇచ్చారు. ఈనెల 27 నుండి ప్రతి ఉమ్మడి జిల్లా ప్రజా ప్రతినిధులతో చర్చించి రెవెన్యూ,హౌసింగ్ సమస్యలు పరిష్కరించే విధంగా చర్యలు చేపడతామన్నారు. ప్రజల విశ్వాసం కోల్పోయే విధంగా వ్యవహరించకుండాప్రతి విషయంలో ప్రజల కష్టసుఖాలలో పాలుపంచు కునేలా ప్రజాప్రతినిధులు అండగా నిలవాలన్నారు. ఫోటోలు, మీడియా ప్రకటనల కోసం తాపత్రయ పడకుండా క్షేత్రస్థాయిలో ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్, అడిషనల్ కలెక్టర్ శ్రీజ, శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, వివిధ శాఖల అధికారులు,మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, ఎంపీడీవో ఏం ఎర్రయ్య, తహసిల్దార్ రాంప్రసాద్, మండల వ్యవసాయ అధికారి ఎం రాధా, వైద్యాధికారి డాక్టర్ రాజేష్, మంగళ, ఎంపీఓ శివ, డిప్యూటీ తాసిల్దార్ కే నరసింహరావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కొడాలి గోవిందరావు, నెల్లూరి భద్రయ్య, శాఖమూరి రమేష్, వేగినాటి లక్ష్మీ నరసయ్య, కొమ్మూరు నరేష్,గుండా బ్రహ్మం, బచ్చలకూరి నాగరాజు, జెర్రిపోతుల అంజని, ప్రజాప్రతినిధులు బోయిన వేణు, కట్టెకోల నాగార్జున,ఇతర ప్రజా ప్రతినిధులు,సిబ్బంది పాల్గొన్నారు.



# తాగునీటి సమస్య రాకుండా చర్యలు తీసుకుంటాం

### ప్రతి ఒక్కరూ నీటిని పొదుపుగా వాడుకోవాలి- సర్పంచి బల్గూరి స్నేహ దుర్గయ్య



**కోదాడ, ఏప్రిల్ 25 (మీడియా టుడే)-:**
వచ్చే వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని గ్రామ ప్రజలకు త్రాగునీరు, నిత్య అవసరాలకు అవసరమైన నీరుకు ఎలాంటి ఇబ్బంది లేకుండా సంబంధిత అధికారులు నిత్యం అందుబాటులో ఉండేలా చర్యలు చర్యలు తీసుకుంటు న్నామని సర్పంచి బల్గూరి స్నేహ దుర్గయ్య అన్నారు. మండల పరిధిలోని గణపవరం గ్రామంలో రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని తాగునీటి సమస్య రాకుండా ఉండాలనే ఉద్దేశ్యంతో గ్రామీణ జల సరఫరా శాఖ (ఆర్డబ్ల్యూఎస్) అధికారులు డిఈ దేవబిక్షం, మిషన్ భగీరథ డి ఈ అభినయ్, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ రవి నాయక్ లను గ్రామానికి ఆహ్వానించి వినతి పత్రం అందించిన సర్పంచి స్నేహ దుర్గయ్య . ఈ సందర్భంగా గ్రామంలో ఉన్న తాగునీటి పరిస్థితులను వారికి వివరించి, బోర్ బావులు, చేతి పంపులను, వాటర్ ట్యాంకులను అధికారులతో కలిసి ప్రత్యక్షంగా పరిశీలించారు. అలాగే అవసరమైన ప్రాంతాల్లో కొత్త బోర్లు, చేతి పంపులు ఏర్పాటు చేయుటకు ఎస్టిమేట్లు ఇవ్వాలని అధికారులను అభ్యర్థించడం జరిగింది. గ్రామ ప్రజలకు వేసవి కాలంలో త్రాగునీటి సమస్యలు రాకుండా ఉండేందుకు ముందస్తు చర్యల్లో భాగంగా అధికారులకు వివరించడం జరిగిందని అన్నారు. అధికారులు స్పందించి సమస్యను పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడం జరిగింది. నీటి సమస్యను త్వరగా పరిష్కరించుకునేలా ప్రజలు సహకరించి ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, గ్రామపంచాయతీ సిబ్బంది, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పొంగులేటి, “ప్రజా దర్బార్ “

**-ప్రజా దర్బార్ లో వచ్చిన ప్రతి న్యాయబద్ధమైన సమస్యను పరిష్కరిస్తాం**

**-పేద ప్రజల సంక్షేమమే ప్రభుత్వ అజెండా -- భద్రత, భరోసా కల్పనపై దృష్టి**

**-ప్రజల వద్దకే వెళ్లి సమస్యలు స్వీకరించడం మంచి పరిపాలనకు నిదర్శనం.**

**-ప్రతి క్లస్టర్‌లో ప్రజా దర్బార్ ద్వారా ప్రజల సమస్యలపై ప్రత్యక్ష అవగాహన**

**-తిరుమలాయపాలెం మండలం సుబ్లేడు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి పొంగులేటి.**




**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**
తిరుమలాయపాలెం : ప్రజా దర్బార్‌లో వచ్చిన ప్రతి న్యాయబద్ధమైన సమస్యను గరిష్టంగా మూడు నెలలలోపు పరిష్కరిస్తామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు.శనివారం తిరుమలాయపాలెం మండలం సుబ్లేడు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో సిపి సునీల్ దత్, అదనపు కలెక్టర్లు డాక్టర్ పి. శ్రీజ, పి.శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి మంత్రి పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

**ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ**

పేద ప్రజల సంక్షేమానికి భద్రత, భరోసా కల్పించడమే అజెండాగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం పని చేస్తోందని తెలిపారు. అభివృద్ధిని ఎక్కడా చిన్న చూపు చూడకుండా పెండింగ్ పనులను పూర్తి చేస్తూ, గత ప్రభుత్వం అమలు చేసిన మంచి కార్యక్రమాలను కొనసాగిస్తూ ఎన్నికల హామీలను అమలు చేస్తున్నామని పేర్కొన్నారు.పేద ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగకుండా ప్రభుత్వం ఏర్పడిన తొలినాళ్ల లోనే అధికారులను ప్రజల వద్దకు పంపి ప్రజాపాలన దరఖాస్తులు స్వీకరించి సంక్షేమ కార్యక్రమాలు అందించామని మంత్రి తెలిపారు. 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ప్రతి వారం ఒక శాఖ ఆధ్వర్యంలో గ్రామాల నుంచి వచ్చిన సమస్యలను పరిష్కరిస్తూ ప్రజలకు మేలు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.పాలేరు నియోజకవర్గంలో ప్రతి మండలాన్ని మూడు క్లస్టర్లుగా విభజించి, ప్రతి క్లస్టర్ పరిధిలోని గ్రామ పంచాయతీలలో ప్రజా దర్బార్ నిర్వహిస్తూ ప్రజల సమస్యలను తెలుసుకుంటు న్నామని మంత్రి పేర్కొన్నారు. ప్రజా దర్బార్‌లో వచ్చిన ప్రతి న్యాయబద్ధమైన దరఖాస్తును గరిష్టంగా మూడు నెలల్లో పరిష్కరిస్తామని మంత్రి హామీ ఇచ్చారు.నేలకొండపల్లి మండలంలో వచ్చిన దరఖాస్తుల్లో దాదాపు 55 శాతం ఇందిరమ్మ ఇండ్ల కోసం వచ్చినవేనని తెలిపారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 4.5 లక్షల ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి, నిర్మాణ పురోగతి ఆధారంగా నిధులు విడుదల చేయడంతో ప్రజల్లో విశ్వాసం పెరిగిందని పేర్కొన్నారు.మే నెలలో రెండవ విడత, తదుపరి విడతల్లో కూడా అర్హులైన పేదలకు ఇండ్లు అందిస్తామని తెలిపారు. ధరణి కారణంగా ఏర్పడిన భూ సమస్యలను భూభారతి ద్వారా పరిష్కరించే ప్రయత్నం జరుగు తోందని, సాదా బైనమా దరఖాస్తులను పరిష్కరిస్తామని మంత్రి తెలిపారు.ఆసరా పెన్షన్, రేషన్ కార్డులు, రోడ్లు, డ్రైనేజీ వంటి సమస్యలపై వచ్చిన దరఖాస్తులను క్రమపద్ధతిలో పరిష్కరిస్తామని తెలిపారు.ప్రజలు తొందరపడకుండా ప్రశాంతంగా దరఖాస్తులు సమర్పించాలని, ప్రతి ఒక్కరి దరఖాస్తును స్వీకరించి పరిష్కారం కోసం చర్యలు తీసుకుంటామని మంత్రి భరోసా ఇచ్చారు. సుబ్లేడు గ్రామానికి నూతన పోలీస్ స్టేషన్ మంజూరుకు ప్రభుత్వ అనుమతి తీసుకొని త్వరలోనే శంకుస్థాపన చేస్తామని తెలిపారు.

**ఖమ్మం పోలీస్ కమీషనర్ సునీల్ దత్ మాట్లాడుతూ**

ప్రజాదర్బార్ కార్యక్రమం ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న ముఖ్యమైన కార్యక్రమమని తెలిపారు. అన్ని శాఖల అధికారులు ప్రజల వద్దకే వచ్చి సమస్యలు స్వీకరిస్తున్నారని చెప్పారు. కొన్ని సమస్యలు వెంటనే, మరి కొన్ని కొంత సమయం తీసుకున్నప్పటికీ ప్రతి సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. కార్యక్రమం ప్రశాంతంగా నిర్వహించేందుకు ప్రజలు పోలీసులకు సహకరించాలని సూచించారు.

**అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజ మాట్లాడుతూ**

ఉదయం నేలకొండపల్లి మండలంలో ప్రజా దర్బార్ విజయవంతంగా నిర్వహిం చామని, ప్రస్తుతం తిరుమలాయ పాలెం మండలంలో కొనసాగుతోందని తెలిపారు. ఫిర్యాదుల పరిష్కారం మంచి పరిపాలనకు సూచిక అని పేర్కొన్నారు. ప్రతి అర్జీపై ఫాలోఅప్ చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్, మండల ప్రత్యేక అధికారి, వివిధ శాఖల ఉన్నతాధికారుకు, జిల్లా అధికారులు, ఆర్డీఓ శ్రీనివాస్, తహసీల్దార్, ఎంపీడీఓ, వివిధ గ్రామాల సర్పంచులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణలో మ్యాపింగ్ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలి

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి తేళ్ల విజయ్ / మీడియా టుడే,ఏప్రిల్ 25, 2026:**
ప్రత్యేక సమగ్ర ఓటర్ల జబితా సవరణలో మ్యాపింగ్ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రాములు, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు, ప్రత్యేక ఉప పాలనాధికారి చంద్రకళ లతో కలిసి అన్ని మండలాల తహసిల్దార్లు, ఎన్నికల విభాగం అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో మ్యాపింగ్ శాతాన్ని పెంపొందించడం అత్యవసరమని తెలిపారు. అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించిన 2002 ఓటర్ల జాబితాలు ఓటర్ సర్వీస్ పోర్టల్‌లో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. జిల్లా, మండల స్థాయి అధికారులు తమ పరిధిలో పనిచేస్తున్న ఉద్యోగులు (రెగ్యులర్, ఒప్పంద, పొరుగు సేవలు, దినసరి, ఇతరులు), వారి కుటుంబ సభ్యులు తాము నమోదు చేయబడిన పోలింగ్ కేంద్రాలకు సంబంధించిన బూత్ స్థాయి అధికారులను సంప్రదించి 2002 ఓటర్ల జాబితాలో ఎన్నికల మ్యాపింగ్ ప్రక్రియను పూర్తి చేసేందుకు తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఫారం 6, 7, 8 ద్వారా అందిన దరఖాస్తులను నిబంధనల ప్రకారం పరిశీలించి త్వరగా పరిష్కరించాలని, మరణించిన, ఇతర ప్రాంతాలకు మారిన ఓటర్ల వివరాలను గుర్తించి ఎన్నికల సంఘం నిబంధనలకు లోబడి పరిశీలించి వివరాలను ధ్రువీకరించి తొలగించాలని/ సవరించాలని తెలిపారు. ఒకే నియోజకవర్గంలో చిరునామా మార్చుకున్న ఓటర్లకు నోటీసులు జారీ చేసి సరైన చిరునామాలో ఓటు నమోదు చేయాలని, ఇతర నియోజకవర్గాలు మారిన ఓటర్లను ప్రస్తుత జాబితా నుండి తొలగించాలని తెలిపారు. జిల్లాలో డబుల్ ఓటర్లను గుర్తించి తొలగించాలని, ఓటరు జాబితా సమగ్ర సవరణ కార్యక్రమం పై ప్రజలలో అవగాహన కల్పించేందుకు దినపత్రికలు, స్థానిక ఛానల్లలో స్క్రోలింగ్ నిర్వహించాలని తెలిపారు. మున్సిపల్, గ్రామీణ ప్రాంతాలలో చెత్త సేకరణకు ఉపయోగించే వాహనాల ద్వారా టామ్ టామ్ ప్రచారం నిర్వహించి ఓటర్లను చైతన్యపరచాలని తెలిపారు. జిల్లాలో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని అధికారులు సమన్వయంతో కృషిచేసి విజయవంతం చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ఎన్నికల విభాగం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా బిల్లు వ్యతిరేక శక్తులకు గుణపాఠం తప్పదు

## మహిళా బిల్లును అడ్డుకోవడం అంటే మహిళలను అవమానపర్చటమే



**మీడియా టుడే మధిర:**
చట్టసభలో భారత దేశ మహిళలకు 33% మహిళా బిల్లును ప్రవేశ పెడితే కాంగ్రెస్ పార్టీ అడ్డుకోవడం అవివేకమని బిజెపి నాయకులు దుయ్యబట్టారు.ఎర్రుపాలెం లోని బిజెపి అధికార ప్రతినిధి పుల్లరా యాదవ్ ఆధ్వర్యంలో శనివారం సమీక్ష సమావేశంలో నిర్వహించి నాయకులు మాట్లాడుతూ భారతదేశ ప్రధానమంత్రి మోడీ చట్టసభలలో భారతదేశ మహిళలకు 33% మహిళా బిల్లును ప్రవేశపెట్టడం జరిగిందని దానిని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కూడా అభ్యంతరం వ్యక్తం చేశారని విచారం వ్యక్తం చేశారు. మహిళలుఈ రిజర్వేషన్ బిల్లు ను అడ్డుకున్న ప్రతి పార్టీ నాయకులకు ఒక గుణపాఠం నేర్పాలని పిలుపునిచ్చారు. మహిళా బిల్లును అడ్డుకోవడం అంటే మహిళలందరినీ అవమానపరిచినట్టేనని దీనిని ఎర్రుపాలెం మండల బిజెపి కమిటీ తీవ్రంగా ఖండించింది. కార్యక్రమంలో మాజీ జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ, మండల సీనియర్ బిజెపి నాయకులు నూతక్కి నరసింహారావు, ఖమ్మం జిల్లా బిజెపి ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి దేవరకొండ కోటేశ్వరావు, బిజెపి సీనియర్ నాయకులు హనుమల సురేష్, మండల అధ్యక్షుడు కామినేని కృష్ణారావు, గరికపాటి పురుషోత్తం, కన్నా రామకృష్ణ, ధనుంజయ శర్మ, కృష్ణారెడ్డి, నర్సిరెడ్డి, రాము గౌడ్, సీనియర్ నాయకులు ఈశ్వరయ్య, మోహన్ రావు, ఆచారావ్, తలసాని రాంబాబు తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణలో జనగణన కార్యకలాపాల తొలి దశ స్వీయ గణన

## (SE) సౌకర్యంపై తెలంగాణ జనగణన డైరెక్టర్ కార్యాలయం పత్రికా సమావేశాన్ని నిర్వహించింది.




**బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, ఏప్రిల్ 25:**
తెలంగాణలో జనగణన కార్యకలాపాల తొలి దశ ఒ స్వీయ గణన (రాజు) సౌకర్యంపై ఏఎెశేవశ్రీఖఅస్త్రుఖు కార్యాలయం పత్రికా సమావేశాన్ని నిర్వహించింది.ఈ సమావేశంలో శ్రీమతి భారతి హోలికేరి,ఐఏఎస్, ఛీఫ్ ప్రిన్సిపల్ సెన్సెస్ ఆఫీసర్, డైరెక్టర్, శ్రీ ఆర్.వి. కర్ణన్,జీహెచ్ఎంసీ కమీషనర్ పాల్గొన్నారు.జీహెచ్ఎంసీ ఆన్లైన్ పరిధిలో గృహాల లిస్టింగ్ ఒ డిజిటల్ జనగణనపై జీహెచ్ఎంసీ కమిషనర్ శ్రీ ఆర్.వి. కర్ణన్ వివరాలు వెల్లడించారు. 61 ఛార్జీలు కవరేజ్ 25 వేల పైచిలుకు అధికారులు పాల్గొంటున్నారు.ముఖ్యమైన తేదీలు,స్వీయ గణన: ఏప్రిల్ 26 – మే 10, 2026,గృహ గణన ఒ అధికారుల సందర్శనలు తరువాత షెడ్యూల్ ప్రకారం స్వీయ గణన సులభం.ఎలాంటి డాక్యుమెంట్లు లేదా ఫోటోలు అవసరం లేదు.ఆన్లైన్లో 27 ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వాలి.మరిన్ని 6 ప్రశ్నలు రెండో దశలో అధికారులు నమోదు చేస్తారుశ్రీమతి భారతి హోలికేరి

**ఒక చారిత్రాత్మక మైలురాయి**
తెలంగాణ ఏర్పాటుకు తరువాత తొలి జనగణన.మొదటిసారి డిజిటల్ జనగణన.2022 పార్లమెంట్ చట్టం ద్వారా చట్టబద్ధత.

**ముఖ్య సూచనలు:**
మొబైల్ నంబర్,భాష,కుటుంబ పెద్ద వివరాలు నమోదు చేసిన తరువాత మార్చడం కుదరదు.జియోఫెన్సింగ్ పరిమితులు లేవు.భారత్లో ఎక్కడ ఉన్నా స్వీయ గణన చేయవచ్చు.

**హెల్ప్లైన్:**
1855 ఉదయం 10 నుండి సాయంత్రం 6 వరకు అందుబాటులో ఉంటుంది.స్వీయ గణన చేసిన తర్వాత:ప్రతి ఇంటిని అధికారులు సందర్శించి పూర్తి ఒ కచ్చితమైన డేటా సేకరిస్తారు.కచ్చితత్వంపై ప్రత్యేక దృష్టి.సిబ్బందికి విస్తృత శిక్షణ,డూప్లికేషన్ నివారణకు చర్యలు ఒ సరైన ఫాలో–అప్.సమావేశంలో భాగంగా జనగణన పై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు అధికారులు పోస్టర్ విడుదల చేశారు.

# కరపత్రం ఆవిష్కరణ

**రాయికల్–మీడియా టుడే–ఏప్రిల్ 25:**



రాయికల్ మండలం భూపతిపూర్ గ్రామంలో హిందు సంఘాల ఆధ్వర్యంలో శనివారం హిందూ సమ్మేళన కరపత్రం అవిష్కరించారు. ఈ నెల 28న సాయంత్రం 6నుండి రాత్రి 9గంటల వరకు శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో బృంద భజనలు, గోపూజ, హనుమాన్ చాలీసా పఠనం ఉంటుందని..అందరు భాగస్వాములవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుర్రం భావన, నాయకులు గుర్రం మహేందర్ గౌడ్, జక్కుల చంద్రశేఖర్, ఏనుగు ముత్యం రెడ్డి, అన్నవేని వేణు, హిందూ సమ్మేళన సభ్యులు సంకోజి మహేష్, ఏలేటి రమేష్, జక్కుల ప్రసాద్, ఏనుగు గంగారెడ్డి, జక్కుల సాగర్, నూకల గంగాధర్, జగన్, మూర్తి, రమేష్, నర్సారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

## ఉద్యోగుల సంఘం మండల అధ్యక్షుడు షేక్ రహీమ్ తుల్లా



నేలకొండపల్లి మండల పరిధిలోని రాయిగూడెం గ్రామంలో శనివారం ప్రజా దర్బార్ కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హాజరయ్యారు.నేలకొండపల్లి మండలం పరిధిలోని గ్రామపంచాయతీ కార్యాలయాల్లోలో పనిచేస్తున్న కార్మికులు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూమంత్రిపొంగులేటిశ్రీనివాస్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. కార్మికులందరికీ ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని. బిఎఫ్.ఈఎంఐ. వంటి సౌకర్యాలను కల్పించాలని నెలకు 18.500 రూపాయల జీతం ఇవ్వాలని. ప్రభుత్వ ఉద్యోగులు మాదిరిగా ప్రతి నెల ఒకటవ తేదీన జీతాలు ఇవ్వాలని వారు వినతి పత్రంలో పేర్కొన్నారు.మంత్రి స్పందించితన సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని రహీం తుల్లా చెప్పారు.వినతి పత్రం అందజేసిన వారిలో పొట్ట పెంజర బాబు.నామవరపు నాగేశ్వరరావు. సైదులు.తోళ్ళ వీరబాబు. జిల్లపల్లి వీరబాబు.నూకల శ్రీకాంత్. నేలకొండపల్లి టౌన్ అధ్యక్షుడు మామిడి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు. రావిగుడంలో జరుగుతున్న ప్రజాదర్భార కార్యక్రమంలో రెవెన్యూ మరియు గృహ నిర్మాణ శాఖ మంత్రివర్యులు శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారికి గ్రామపంచాయతీ కార్మికులు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. అందులోనే అంశాలు 1,ఖీ జువీ× సౌకర్యం కల్పించాలని ఉద్యోగ భద్రత కల్పించాలని 18,500 శాలరీ అమలు చేయాలని ప్రభుత్వ ఉద్యోగులు మాదిరిగా ప్రతినెల ఒకటో తారీఖున జీతాలు ఇవ్వాలని మంత్రి గారిని కోరడం జరిగింది ఇందుకు మంత్రివర్యులు సానుకూలంగా స్పందించి త్వరలోనే మీ సమస్యను పరిష్కారం చేస్తారని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల అధ్యక్షులు షేక్ రహమతుల్లా కార్యవర్గ సభ్యులు పొట్ట పెంజరబాబు.నామవరపు నాగేశ్వరావు,సైదులు,తోళ్ల వీరబాబు.జిల్లపల్లి వీరబాబు నూకల శ్రీకాంత్ నేలకొండపల్లి టౌన్ అధ్యక్షులు మామిడి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

# ఆర్టీసీ సమ్మె విరమణతో ఆసిఫాబాద్ బస్టాండ్లో సంబరాలు

## కార్మికులతో కలిసి ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క

**కొమురం భీమ్ ఆసిఫాబాద్ ప్రతినిధి, ఏప్రిల్25 ( మీడియా టుడే )**
తెలంగాణ రాష్ట్రంలో ఆర్టీసీ కార్మికుల సమ్మె విరమణ నేపథ్యంలో కుమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లాలో సంబరాలు వెల్లివిరిశాయి. జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క శనివారం ఆసిఫాబాద్ బస్టాండ్ను సందర్శించి ఆర్టీసీ కార్మికులతో కలిసి ఆనందం పంచుకున్నారు. ఈ సందర్భంగా వారికీ శుభాకాంక్షలు తెలిపిన సుగుణక్క, ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతించారు. కార్మికుల సమస్యలను ప్రభుత్వం సానుకూలంగా పరిష్కరించడం అభినందనీయమని అన్నారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ నేతృత్వంలో జరిగిన చర్చల ఫలితంగా సమస్య పరిష్కారం సాధ్యమైందని పేర్కొన్నారు. కార్మికులకు 11 శాతం పీఆర్సీ మంజూరు చేయడం, ప్రభుత్వంలో ఆర్టీసీ విలీనంపై కమిటీ ఏర్పాటు చేయడం, గుర్తింపు సంఘాల ఎన్నికలకు అంగీకరించడం వంటి నిర్ణయాలు చారిత్రాత్మకమని తెలిపారు. అనంతరం గ్రంథాలయ చైర్మన్ అనిల్ కుమార్, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఇరుకుల్ల మంగ, మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు తదితరులతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి సుగుణక్క పాలాభిషేకం నిర్వహించి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే, ఆత్మహత్య చేసుకున్న



నర్సంపేట ఆర్టీసీ డ్రైవర్ శంకర్ గౌడ్కు నివాళులర్పించి కుటుంబానికి సానుభూతి వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం పట్టించుకోని సమస్యలను కాంగ్రెస్ ప్రభుత్వం కొద్ది నెలల్లోనే పరిష్కరించిందని సుగుణక్క వ్యాఖ్యానించారు. కార్మికులు సంతోషంగా విధుల్లో చేరడం సంతోషకరమని, ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా బస్సులు యథావిధిగా నడపాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్లు, జిల్లా కాంగ్రెస్ నాయకులు, ఆర్టీసీ జేఏసీ ప్రతినిధులు, కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పశువైద్యులు "ప్రజల ఆహారం ఆరోగ్యానికి " సంరక్షకులు

## ప్రపంచ పశువైద్యదినోత్సవ ఉత్సవాల్లో డా బి శ్రీనివాసరావు




**కోదాడ, ఏప్రిల్ 25 (మీడియా టుడే)–** సూర్యాపేట జిల్లా కేంద్రంలో జిల్లా పశు వైద్యాధికారుల సర్వీసు అసోసియేషన్ నిర్వహించిన ప్రపంచ పశువైద్య దినోత్సవ ఉత్సవాల్లో పాల్గొని పశు వైద్యులకు సందేశమిచ్చిన జిల్లా పశు వైద్య మరియు పశు సంవర్ధక అధికారి డా బి శ్రీనివాసరావు. సభనుద్దేశించి ప్రసంగిస్తూ జపాన్ లోని టోక్యో నగరం వేదికగా పశువైద్య సేవలు , ప్రాముఖ్యత సమాజ ఆరోగ్య పరిరక్షణ లో ప్రముఖ పాత్ర పై ప్రపంచ వ్యాప్తంగా ప్రతి సంవత్సరం ఏప్రిల్ మాసం చివరి శనివారం రోజున ప్రజలకు అవగాహన కల్పించే నిమిత్తం ప్రపంచ పశువైద్య దినోత్సవం నిర్వహించడం జరుగుతుంది అన్నారు. అందులో భాగంగా ఈరోజున పశు వైద్యులు ప్రజల ఆహారం మరియు ఆరోగ్యం నకు సంరక్షకులు అనే నినాదంతో ప్రపంచ పశు వైద్య వేడుకలు జరుగుతున్నాయి అన్నారు. అసిస్టెంట్ డైరెక్టర్ డా పి పెంటయ్య మాట్లాడుతూ జనాభాలో నూటికి 98.7 శాతం మంది పశు ఉత్పత్తులైన పాలు, మాంసం, గుడ్లు వాటి ఉపాత్పత్తులను ఆహారంగా తీసుకుంటున్నారు అన్నారు ప్రపంచంలో ఏటా 682 మిలియన్ల మంది కల్తీ ఆహారంతో వ్యాధుల భారిన పడుతుండగా అందులో 75 శాతం పైగా పశు ఉత్పత్తుల ఆహారం ద్వారానే రోగాలు ప్రబలుతున్నాయన్నారు.అలాగే జంతువులనుండి మనుషులకి నేరుగా సంక్రమించే అంటు వ్యాధులు ఏటా ఒక బిలియన్ వరకు నమోదు అవుతున్నాయని, మిలియన్ల కొద్ది మరణాలు కూడా సంభవిస్తున్నాయి అన్నారు జంతు సాంక్రమిక వ్యాధుల్లో 60 శాతం కొత్త కొత్త వ్యాధులే అనగా రేబీస్,కోవిడ్–19, ఎబోలా ఇన్ఫ్లుఎంజా లాంటివి ఉన్నావని , 5 సంవత్సరాల లోపు పిల్లలో సాల్మొనెల్లా వంటి బాక్టీరియా తో విరోచనాలు లాంటివి నమోదు అవుతున్నాయి అన్నారు. ఇంత పెద్ద మొత్తంలో ప్రజలు జబ్బున పడితే సమాజంలో పని దినాలు తగ్గడం ఆర్థికంగా నష్టం ఒక వైపు మరోవైపు జబ్బు పడిన జంతువుల నష్టం పెంపకం దారులకు నష్టం అన్నారు. ప్రజలకు సరిపడా ఆహార ఉత్పత్తులు లేనప్పుడే పాలు గుడ్లు మాంసం కల్తీ జరుగుతుందని, దీనిని అరికట్టి ప్రజలకు ఆరోగ్యకరమైన ఆహారం అందించి అందరినీ ఆరోగ్యంగా ఉంచాలంటే పశువుల ఆరోగ్యం బాగుండాలని వాటి ఉత్పాత్తుల నాణ్యతపై పశువైద్యులకి పర్యవేక్షణాధికారులు ఉండాలని అన్నారు. పశువుల నుండి ప్రజలకు వ్యాధులు సోకకుండా సకాలంలో టీకాలు, నట్టల పేల గోమార్ల నివారణ చేపట్టాలని అన్నారు. పశువైద్యులంతా అంకిత భావంతో పని చేస్తే పశు ఆరోగ్యం , ప్రజలకు మంచి ఆహారం ఆరోగ్యం అందించడం సాధ్యమే అన్నారు గడ్డి పల్లి పశువైద్యాధికారి డా వై జయసుధ మాట్లాడుతూ ఇంట్లో పిల్లలకు తల్లి అందించే ఆహారాన్ని క్షేత్ర స్థాయి ఫారం నుండి డైనింగ్ టేబిల్ వరకు ఆరోగ్యంగా అందించే పశువైద్యులు అమ్మతో సమానం అన్నారు పెన్ పహాడ్ మండలం అనంతారం పశువైద్యులు డా యర్రం శెట్టి కిరణ్ రచించి రికార్డ్ చేయించిన పశువైద్య సేవల గీతాన్ని జిల్లా పశువైద్యాధికారి ఆవిస్కరించారు అనంతరం శాఖలో సుదీర్ఘ కాలం సేవలు అందించిన జాయింట్ డైరెక్టర్ డా వద్దేవోయిన కృష్ణని వేడుకల సందర్భంగా ఘనంగా సన్మానించారు. ప్రపంచ పశువైద్య దినోత్సవం వేడుకల్లో భాగంగా నిర్వహించిన ఆటలపోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు కార్యక్రమములో అసిస్టెంట్ డైరెక్టర్ లు డా కే సత్యనారాయణ , డా బి వెంకన్న, డా బి రవి ప్రసాద్, పశు వైద్యుల సర్వీస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు డా కే శ్రీనివాస్ రెడ్డి, మరియు పాలక వర్గం , జిల్లా పశువైద్యులు పాల్గొన్నారు

# అర్హులైన పాత్రికేయులకు ప్రభుత్వ నిబంధన ప్రకారం అక్రిడిటేషన్ కార్డులు మంజూరు చేస్తాం

## జిల్లా కలెక్టర్ జిల్లా మీడియఅక్రిడిటేషన్ కమిటీచైర్మన్ - రాహుల్ శర్మ

**జయశంకర్ భూపాలపల్లి మీడియా టుడే జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 25**
జిల్లాలోని అర్హులైన పాత్రికేయులకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం అక్రిడిటేషన్ కార్డులు మంజూరు చేయనున్నట్లు జిల్లా కలెక్టర్, జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ చైర్మన్ రాహుల్ శర్మ తెలిపారు.శనివారం ఐడీఓసీ కార్యాలయంలో జిల్లా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు కలెక్టర్ను కలిసి మొక్కను అందజేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజలకు ప్రభుత్వం మధ్య సమాచార వారధులుగా పాత్రికేయులు కీలక పాత్ర పోషిస్తారని,జిల్లా అభివృద్ధిలో భాగస్వాములు కావాలని సూచించారు.అక్రిడిటేషన్ కార్డుల జారీ ప్రక్రియను పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించాలని ఆయన ఆదేశించారు. 2026--2028 సంవత్సరాలకు చెల్లుబాటు అయ్యే అక్రిడిటేషన్ కార్డుల కోసం ఆన్లైన్ దరఖాస్తులను నిబంధనల ప్రకారం క్షుణ్ణంగా పరిశీలించి, అర్హత కలిగిన జర్నలిస్టులకు కార్డులు జారీ చేయాలని తెలిపారు.ఈ సందర్భంగా డీపీఆర్వో ఆన్లైన్ దరఖాస్తుల ప్రక్రియపై వివరాలు వెల్లడించారు. దరఖాస్తుల పరిశీలనలో సంస్థ గుర్తింపు పత్రం, విద్యార్హతలు



తదితర అంశాలను సమగ్రంగా పరిశీలించాలనికలెక్టర్ సూచించారు .జిల్లాలో ఇప్పటివరకు మీడియా ప్రతినిధుల నుంచి 330 ఆన్లైన్ దరఖాస్తులు అందాయని, వాటిని ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం పరిశీలించాలని డీపీఆర్వోను ఆదేశించారు.ఈ సమావేశంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, డీపీఆర్వో శీలం శ్రీనివాస్, అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు క్యాతం సతీష్ కుమార్, మంతెన సమ్మయ్య, ఎర్రం సతీష్ కుమార్, మోబిన్ అహ్మద్, జి.సారేశ్వరరావు, పాలకుర్తి మధు తదితరులు పాల్గొన్నారు. సామంతుల శ్యామ్ ప్రసాద్, జల్దీ రమేష్,మహమ్మద్ షమీ, అజ్మీర డాకు నాయక్ సమావేశానికి హాజరు కాలేకపోయారు అని ఆయన తెలిపారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు



**రాయికల్-మీడియా టుడే-ఏప్రిల్ 25:**
రాయికల్ మండలం ఇటిక్యాల, తాట్లవాయి, ఆల్యానాయక్ తాండ గ్రామాలలో పేదరిక నిర్మూలన సంస్థ ఎస్ఈఆర్పి-డిఆర్డిఏ ఆధ్వర్యంలో శనివారం వరి ధాన్యము కొనుగోలు కేంద్రాలు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు కొనుగోలు కేంద్రాలలో దాన్యం విక్రయించాలని సూచించారు. ఈ కార్యక్రమాలలో సర్పంచులు నీరటి శ్రీనివాస్, ఆకుల మల్లేశం, లావుడ్యా జ్యోతి సంతోష్, ఆత్మ చైర్మన్ కాటిపల్లి గంగారెడ్డి, ఎపిఎం నరహరి, ఆర్ఐ పద్మయ్య, సీసీలు లావణ్య, సుజాత, ఏఈలు, జిపిఓలు, పంచాయతీ కార్యదర్శులు, వివోఏలు, వివో కార్యవర్గ సభ్యులు, కమిటీ మెంబర్లు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## చెక్ డ్యాములలో పేరుకుపోయిన ఇసుకను శాస్త్రీయ పద్ధతిలో తొలగించడం ద్వారా నీటి నిలువ సామర్థ్యాన్ని పెంచడంతోపాటు జలాల పునర్వ్యవస్థీకరణ దోహద పడుతుంది

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**జయశంకర్ భూపాలపల్లి మీడియా టుడే ఏప్రిల్ 25**
చెక్‌డ్యామ్‌లలో పేరుకుపోయిన ఇసుకను శాస్త్రీయ పద్ధతిలో తొలగించడం ద్వారా నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచడంతో పాటు భూగర్భ జలాల పునర్వ్యవ స్థీకరణకు దోహదపడుతుందని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలి పారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధ్యక్షతన మైనింగ్ శాఖ ఆధ్వర్యంలో శనివారం ఐడిఓసి కార్యాలయంలో జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశంలో మల్హర్‌రావు మండలంలోని వివిధ చెక్‌డ్యామ్‌లలోని ఇసుకను డీ-సిల్టింగ్ ద్వారా తొలగించే అంశాలపై విస్తృతంగా చర్చించారు. వల్లంకుంట గ్రామం వద్ద అడవిసోమనపల్లి చెక్‌డ్యామ్, మల్లారం గ్రామంలోని చిన్న ఓదెల చెక్‌డ్యామ్, తాడిచెర్ల గ్రామంలోని గోపాల్‌పూర్, ఖమ్మంపల్లి చెక్‌డ్యామ్‌లలో ఇసుక తొలగింపుపై సంబంధిత శాఖల అధికారులకు దిశానిర్దేశం చేశారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని, సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. అలాగే, ఇసుక తవ్వకాల ప్రక్రియలో ప్రభుత్వ మార్గదర్శకాలు కచ్చితంగా పాటించాలని, అక్రమ రవాణా నివారణకు కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, మైనింగ్ ఏడీ జయరాజ్, డిపిఓ శ్రీలత, పెద్దపల్లి టిజిఎండిసి పిఓ విష్ణు వర్ధన్, ఇరిగేషన్ డీఈఈ రమేష్,ఆర్ డబ్ల్యూ ఎస్ ఏఈ వినీత్, ఎన్విరాన్మెంటల్ ఏఈ అభిషేక్ తదితరులు పాల్గొన్నారు.

## నర్సక్కపేట గ్రామంలో పేదలకు ప్రతి ఒక్కరికీ 10 కిలోల బియ్యం అందజేత

### సర్పంచ్ బెంధ్రం శంకరమ్మ



**ఇల్లంతకుంట మండల రిపోర్టర్ : మీడియా టుడే , ఏప్రిల్ 25**
నర్సక్కపేట గ్రామంలో పేదలకు ఉచితంగా ప్రతి ఒక్కరికి ప్రతి నెల 10 కేజీల బియ్యం అందజేస్తున్న సర్పంచ్ బెంద్రం శంకరమ్మ సర్పంచ్ మాట్లాడుతూ.. గ్రామంలో నీరు పేదలకు ప్రతీ ఒక్కరికీ ప్రతి నెల 10 కిలోల జైశ్రీరామ్ బియ్యం ఐదు సంవత్సరాల పాటు అందజేయడం జరుగుతుందన్నారు నన్ను గెలిపించిన ప్రజల ఋణం తీర్చుక్కుంటున్నాను అని అన్నారు నేను చెప్పిన ప్రతి హామి నెరవేర్చుతానన్నారు, బియ్యం పంపిణీ సహాయ కార్యక్రమంలో మాజి సర్పంచ్ ముత్యం.తిరుపతి ఉప్పులేటి.ప్రశాంత్, బద్దంతిరుపతి రెడ్డి, దయాల.శేఖర్, రాగటీ తిరుపతి లబ్దిదారులు, పాల్గొన్నారు

## నేడు నేలకొండపల్లి మండలంలో పాలేరు మాజీ శాసనసభ్యుడు ఉపేందర్ రెడ్డి పర్యటన

### మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య



**నేలకొండపల్లి ఏప్రిల్ 25 మీడియా టుడే**
నేలకొండపల్లి మండలంలో ఆదివారం పాలేరు మాజీ శాసనసభ్యుడు కందాల ఉపేందర్ రెడ్డి పలు కార్యక్రమాలలో పాల్గొంటారని నేలకొండపల్లి మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు పున్నం బ్రహ్మయ్య తెలిపారు. ఉదయం8:00 గంలకు నేలకొండపల్లి మండలం కొంగర గ్రామంలో జరుగే శ్రీ ముత్యాల పరమేశ్వర పోతురాజు దేవత ప్రతిష్టమహోత్సవ కార్యక్రమానికి. తిరుమలాపురం గ్రామానికి చెందిన బాణోతు జయ లక్ష్మి- రామారావు కుమార్తె ఉత్పల ఎస్ వి ఎస్ ఫంక్షన్ హాల్ లో (శాంతినగర్ ) జరిగే వివాహ కార్యక్రమానికి హాజరైనూతన వధూవరులను ఆశీర్వదిస్తారని. 9 గం.లకు నేలకొండపల్లి మండలం కొత్త కొత్తూరు గ్రామానికి చెందిన పొడుగు శ్రీను కుమారుడు వివాహానికి హాజరై నూదన వధూవరులను ఆశీర్వదిస్తారని. 9:30 గం.లకు నేలకొండపల్లి బీసీ కాలనీలో జరుగు అలంకరణ పంచకట్టు కైలాసపు రేణుకుమార్ కుమార్తె కుమారుడు వేడుకకు హాజరై చిన్నారులను ఆశీర్వదిస్తారని బ్రహ్మయ్య చెప్పారు . ఈ కార్యక్రమానికి నేలకొండపల్లి మండలంలోని ప్రజా ప్రతినిధులు పార్టీ అనుబంధ సంఘాల నాయకులు సకాలంలో హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని బ్రహ్మయ్య కోరారు.

# వైద్య కళాశాల వైద్య విద్యార్థుల వసతి భవనం హాస్టల్ పనులను వేగవంతం చేయాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**భూపాలపల్లి మీడియా టుడే ఏప్రిల్ 25**
జిల్లాలో నిర్మాణం జరుగుతున్న వైద్య కళాశాల, వైద్య విద్యార్థుల వసతి భవనం (హాస్టల్) పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సంబంధిత అధికారులను ఆదేశించారు .శనివారం ఐడిఓసిలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆర్ అండ్ బి, వైద్య కళాశాల ప్రిన్సిపల్, ప్రధాన ఆసుపత్రి పర్యవేక్షకులు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి, టీజీఎంఐడీసీ ఇంజినీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నిర్మాణ పనులకు సంబంధించి బిల్లులు పెండింగ్‌లో లేవని, చెల్లింపులు సక్రమంగా జరుగుతున్నప్పటికీ పనులు ఆలస్యమవ్వడం సరికాదన్నారు. పనుల్లో వేగం పెంచేందుకు లేబర్మొబిలైజేషన్‌ను పెంచాలని సూచించారు. ఈ విద్యా సంవత్సరపు వైద్య అడ్మిషన్లు పూర్తి అయి విద్యార్థులు కళాశాలకు రానున్న నేపథ్యంలో, అప్పటికి అన్ని నిర్మాణ పనులు పూర్తిచేయాలని స్పష్టం చేశారు. ముఖ్యంగా బెడ్స్, ఫర్నిచర్ తదితర మౌలిక సదుపాయాల ఏర్పాటులో ఎలాంటి జాప్యం జరగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేసి పనులను నిర్దేశిత కాలపరిమితిలో పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, ఆర్ అండ్ బి ఈఈ రమేష్, వైద్య కళాశాల ప్రిన్సిపల్ డా వెంకటేశ్వరరావు, జిల్లా ప్రధాన ఆసుపత్రి పర్యవేక్షకులు డా రాజేంద్రప్రసాద్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా మధుసూదన్, టిజి ఎం ఎస్ ఐడిసి ఏఈ రవి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రైతుసంఘంరాష్ట్ర కమిటీ సభ్యునిగారెండవసారి ఎన్నికైన గుడవర్తి



**నేలకొండపల్లి ఏప్రిల్ 25 మీడియా టుడే**
తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యునిగా నేలకొండపల్లి మండల పరిధిలోని అనాసాగరం గ్రామానికి చెందిన గుడవర్తి నాగేశ్వరరావు రెండోసారి ఏకగ్రీవంగాఎన్నికయ్యారు. గత మూడు రోజులుగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో జరిగిన తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర మహాసభల సందర్భంగా రాష్ట్ర నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా గుడవర్తి నాగేశ్వరరావు మాట్లాడుతూ తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో జరిపిన పోరాటాల ఫలితంగాఅనేక సమస్యలనుపరిష్కరించుకోగలిగామన్నారు. బిజెపి తీసుకొచ్చిన మూడు నల్ల చట్టాలను తిప్పి కొట్టిన ఘనత ఆల్ ఇండియా కిసాన్ సభ (తెలంగాణ రైతు సంఘం)కే దక్కిందన్నారు. రాష్ట్రంలో రైతులు ఎదుర్కొంటున్న రైతు రుణమాఫీ, క్వింటా ధాన్యానికి 500 రూపాయల బోనస్, రైతు భరోసా, ధాన్యం మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల ఏర్పాటు వంటి అనేక సమస్యలపై ఉద్యమించి కొంతమేర ఫలితాలు సాధించామన్నారు. భవిష్యత్తులో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై మరిన్ని పోరాటాలకు అవసరమైన కార్యాచరణను రూపొందించిఉద్యమిస్తామన్నారు. తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలోచేపట్టేపోరాటాలు,ఉద్యమాలలో రైతులు,వ్యవసాయ కార్మికులు, ప్రజలంతా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. గుడవర్తి నాగేశ్వరరావు ఏకగ్రీవ ఎన్నిక పట్ల పలు పార్టీల నాయకులు, ప్రజాసంఘాల బాధ్యులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

# మే 11 నుండి జిల్లాలో తొలి విడత జనాభా గణన

### జిల్లా కలెక్టర్ హరిత



**కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్25( మీడియా టుడే )**
జిల్లాలో మొదటి విడత జనాభా గణన ప్రక్రియను విజయవంతం చేసేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ హరిత తెలిపారు. శనివారం సమీకృత కలెక్టరేట్ మందిరంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ 2027 మే 11 నుండి జిల్లావ్యాప్తంగా జనాభా గణన ప్రారంభం కానున్న నేపథ్యంలో జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉందన్నారు. ఈ ప్రక్రియలో భాగంగా ప్రజలు తమ వివరాలను స్వయంగా నమోదు చేసుకునేందుకు ఏప్రిల్ 26 నుండి మే 10 వరకు 'స్వీయ గణన' అవకాశం కల్పించినట్లు కలెక్టర్ పేర్కొన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు, విద్యావంతులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు సాధారణ ప్రజలు ఆన్‌లైన్ పోర్టల్‌లో తమ వివరాలను నమోదు చేసుకుని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ప్రజలు https://se.census.gov.in పోర్టల్‌లో లాగిన్ అయి సులభంగా వివరాలు నమోదు చేసుకోవచ్చని సూచించారు. జిల్లావ్యాప్తంగా ఈ ప్రక్రియ నిర్వహణ కోసం మొత్తం 1689 ఇళ్ల బ్లాకులను గుర్తించామని, క్షేత్రస్థాయిలో విధుల నిర్వహణకు 994 మంది ఎన్యుమరేటర్లను, 174 మంది సూపర్ వైజర్లను నియమించినట్లు కలెక్టర్ వివరించారు. జనాభా గణనపై ప్రజల్లో అవగాహన కల్పించడంలో ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు చురుకైన పాత్ర పోషించాలని, స్వీయ గణన విధానం అందరికీ తెలిసేలా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

# నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి

### 141వ మేడేను జయప్రదం చేయండి- మోడెం మల్లేశం, AIFTU (qÖ«) రాష్ట్ర అధ్యక్షులు



**వరంగల్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 25,మీడియా టుడే.**
నర్సంపేటలోని వ్యవసాయ మార్కెట్‌లో పనిచేస్తున్న అన్నం రాజు కోర్టు హమాలీ కార్మికులు 25 మంది ~ా×ఖీఖ (న్యూ) కార్మిక సంఘంలో చేరిన సందర్భంగా మిల్ అండ్ హమాలీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశానికి అన్నం రాజు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర అధ్యక్షులు మోడెం మల్లేశం మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం అమలు చేయడానికి ప్రయత్నిస్తున్న నాలుగు లేబర్ కోడ్‌లు కార్మిక వర్గానికి తీవ్ర అన్యాయం చేస్తున్నాయని విమర్శించారు. సంవత్సరాలుగా పోరాడి సాధించుకున్న కార్మిక హక్కులను ఈ కోడ్‌ల ద్వారా తొలగించి, కార్పొరేట్ మరియు బహుళజాతి కంపెనీల ప్రయోజనాలకు అనుకూలంగా చట్టాలను మారుస్తున్నారని అన్నారు. దేశ సంపద కొద్దిమంది చేతుల్లో కేంద్రీకృతమవుతోందని, దీనివల్ల ఆర్థిక అసమానతలు పెరిగి సాధారణ ప్రజల జీవన పరిస్థితులు దెబ్బతింటున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు సంస్థలకు అప్పగిస్తూ, కార్పొరేట్ శక్తులకు మద్దతు ఇస్తోందని విమర్శించారు. అలాగే, సంక్షేమ పథకాల కేటాయింపులను తగ్గించడం వల్ల పేద, మధ్య తరగతి ప్రజల జీవన ప్రమాణాలు దిగజారుతున్నాయని తెలిపారు. ప్రజాస్వామిక హక్కులపై ఆంక్షలు పెరుగుతున్నాయని, సోషల్ మీడియాలో అభిప్రాయాలు వ్యక్తం చేసిన వారిపై కూడా దాడులు జరుగుతున్నాయని పేర్కొన్నారు. రాష్ట్రంలో బీడీ కార్మికులు, హమాలీలు, భవన నిర్మాణ కార్మికులు, గ్రామపంచాయతీ, మిషన్ భగీరథ, కాంట్రాక్ట్ మరియు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు తగిన వేతనాలు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని, అసంఘటిత రంగ కార్మికులకు చట్టబద్ధ హక్కులు కల్పించాలని డిమాండ్ చేశారు. పరిశ్రమలలో కనీస సౌకర్యాలు లేకపోవడం, కాలుష్యం కారణంగా కార్మికులు అనారోగ్యాలకు గురవుతున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. కార్మికుల హక్కుల కోసం పోరాటాలను అణచివేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో, మే 1న జరగనున్న ట141వ అంతర్జాతీయ కార్మిక దినోత్సవం (మేడే)లిను ఘనంగా నిర్వహించాలని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో AIFTU (qÖ«) అనుబంధ నాయకులు బొల్లెమైన రమేష్, ఆముదాల రమేష్, ఓర్సు రాజేందర్, పాకాల మజ్జు, నాగరాజు, సమ్మయ్య, సురేష్, రాములు, సదయ్య, శ్రీకాంత్, కుమారస్వామి, రాజేష్, సునీల్, హనీష్ కుమార్, రవి, సురేందర్, లింగన్న, వెంకన్న, పట్టా వెంకన్న, ఐత కుమార్, మల్సూర్, పున్నం రాజు, మూడు లక్ష్మణ్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రొఫెసర్ కోదండరామ్‌ను ఎమ్మెల్సీగా గుర్తించడం పట్ల హర్షం

### -ఎమ్మెల్సీ కోదండరామ్ ను అభినందించిన గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం నేతలు



**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**
ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన అప్పటి జేఏసీ చైర్మన్ ప్రొఫెసర్ కోదండరామ్ ఎమ్మెల్సీగా గుర్తించి ఎంపిక కావడం పట్ల ఉమ్మడి ఖమ్మం, మహబూబాబాద్ జిల్లాల గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పిట్టల నాగేశ్వరరావు,అనంతారపు వెంకటాచారిలు హర్షం వ్యక్తం చేశారు. శనివారం హైదరాబాదులోని ప్రొఫెసర్ కోదండరాం ఇంట్లో ఆయనను గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పిట్టల నాగేశ్వరరావు,అనంతారపు వెంకటాచారి,ఉపాధ్యక్షులు నారపోగు సుదర్శన్ లు కలిసి ఎమ్మెల్సీగా ఎంపిక కాబడిన ఉద్యమ నేత కోదండరామ్ ను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కొరకు జేఏసీ చైర్మన్గా వ్యవహరించి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన కోదండరాం సార్ ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలోని ప్రభుత్వం ఎమ్మెల్సీగా ఎంపిక చేయడం హర్షించదగ్గ విషయం అన్నారు. అలాగే మారుమూల ప్రాంతాలలో నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి వైద్య సేవలు అందిస్తున్న గ్రామీణ వైద్యులకు ఏరా మెడికల్ బోర్డు ద్వారా శిక్షణ ఇచ్చి సర్టిఫికెట్లు అందజేయాలని ప్రభుత్వంతో చర్చలు జరుపుతున్న తరుణంలో ప్రొఫెసర్ కోదండరాం ఎమ్మెల్సీగా ఎంపిక కావడం సంతోషించదగ్గ విషయం అన్నారు. నిజాయితీగా పనిచేసే నేతకు కాంగ్రెస్ పార్టీ పదవినివ్వడం ఎమ్మెల్సీ కోదండరామ్ యొక్క గొప్పతనం అన్నారు. గ్రామీణ వైద్యుల సమస్యలను పూర్తిస్థాయిలో పరిష్కరించేందుకు ప్రభుత్వం దృష్టికి ఎమ్మెల్సీ కోదండరాం తీసుకుపోయి వారి సమస్యలను పూర్తిస్థాయిలో పరిష్కరించాలని ఆకాంక్షించారు.

# హిందూ సమ్మేళనం సభ జయప్రదానికి విస్తృత ఏర్పాట్లు

**- హిందూ సంఘాల ఆధ్వర్యంలో గ్రామ గ్రామాన ప్రచారం**

**మారుమూల ప్రాంతాల్లోని తండాల్లో ప్రజల స్పందన**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో వాసు,ఏప్రిల్25(మీడియా టుడే):** కొత్తగూడెం పట్టణంలోని ప్రకాశం స్టేడియం గ్రౌండ్లో నిర్వహించ తలపెట్టిన హిందూ సమ్మేళనం సభను జయప్రదం చేసేందుకు హిందూ సంఘాల కార్యకర్తలు విస్తృత ప్రచార కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ముఖ్యంగా జిల్లా నలుమూలలల్లో ఉన్న గ్రామీణ ప్రాంతాలతో పాటు తండాలలో కూడా హిందూ సంఘాల కార్యకర్తలు నాయకులు ఇంటింటికి తిరిగి సమ్మేళనానికి సంబంధించి కరపత్రాలను ప్రతి ఒక్కరికి అందజేస్తున్నారు. ముఖ్యంగా విశ్వహిందూ పరిషత్, ఆర్ఎస్ఎస్, బజరంగ్ దళ్, బిజెపి, ఆ పార్టీకి అనుబంధంగా ఉన్న విద్యార్థి,ఉద్యోగ, మహిళ సంఘాల ఆధ్వర్యంలో ఇంటింటికి తిరిగి కరపత్రాలు అందిస్తూ మహాసభకు సంబంధించి వివరాలను ప్రతి ఒక్కరికి వివరిస్తున్నారు. హిందువుల ఐక్యత అందుకు అవసరమైన సంఘటనలను కూడా వివరిస్తున్నారు. ఇదిలా ఉండగా సింగరేణి కార్మిక వాడల్లోను, కొత్తగూడెం ఏరియా, సింగరేణి కార్పొరేట్ ఏరియాలలో హిందూ సంఘాల ఆధ్వర్యంలో ప్రచార కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. అంతేగాక జిల్లా కేంద్రమైన కొత్తగూడెం పట్టణంలోని డైలీ కూలీల అడ్డాలోనూ, వ్యవసాయ కార్మిక వర్గం అడ్డంలోనూ, రైతుల ఇళ్ల వద్దకు వెళ్లి కరపత్రాలు పంపిణీ చేసి సభ నిర్వహిస్తున్న విషయాలను ప్రతి ఒక్కరికి వివరిస్తున్న సంఘటనలు కనిపిస్తున్నాయి. ప్రతి ఇంట్లోనూ చిన్న పెద్ద అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరికి కరపత్రం అందిస్తూ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న హిందూ సమ్మేళనానికి ప్రతి ఒక్కరు తమ వంతు కర్తవ్యంగా హాజరై మద్దతు తెలపాలని కోరుతున్నారు.



హిందూ బంధువులు భక్తిశ్రద్ధలతో ఆరాధించే దేవాలయాలను కూలగొడుతూ అవమానిస్తున్నారని ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఉండేందుకు హిందువులు ఐక్యంగా నిలవాలన్న జయంతోనే ఈ సమ్మేళనాన్ని నెరవేస్తున్నట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. అలాగే హిందూ సమ్మేళన సభను జయప్రదం చేసేందుకు వీలుగా ఈనెల 23వ తేదీన జిల్లా కేంద్రమైన కొత్తగూడెంలోని వనవాసి పరిషత్ కార్యాలయ ఆవరణలో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి బిజెపి, ఆర్ఎస్ఎస్, విశ్వహిందూ పరిషత్, బజరంగ్దళ్, ఆర్ఎస్ఎస్ వంటి హిందూ భావజాలం కలిగిన సంస్థలకు సంబంధించి ప్రముఖులు పాల్గొని చర్చించుకోవడం జరిగింది. ఈనెల 26వ తేదీన జరుపు తలపెట్టిన హిందూ సమ్మేళనం సభను జయప్రదం చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఈ సమావేశం కోరింది.అంతేగాక 4ప్రచార వాహనాలను ఏర్పాటుచేసిప్రచారం నిర్వస్తున్నారు. ఈ సమ్మేళనంలో హనుమాన్ చాలీసా పారాయణ కార్యక్రమం ఉంటుందని నిర్వాహకులు పేర్కొన్నారు.

# తిమ్మారెడ్డి గూడెం దేవాలయ ప్రతిష్టాపన మహోత్సవాలకు మాజీ మంత్రి హరీష్ రావుని ఆహ్వానించిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు

**ఉత్సవాలకు హాజరవుతానన్న మాజీ మంత్రి హరీష్ రావు**



**మునగాల,ఏప్రిల్ 25 (మీడియా టుడే)–:** మండల పరిధిలోని తిమ్మారెడ్డిగూడెం గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ పార్వతి సమేత రామలింగేశ్వర స్వామి దేవాలయ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరుకావాలని మాజీ మంత్రి, బిఆర్ఎస్ పార్టీ శాసనసభ ఉపనేత తన్నీరు హరీశ్ రావు ని ఆహ్వానిస్తూ శనివారం హైదరాబాదులోని ఆయన నివాసంలో కోదాడ మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తొగరు రమేష్ లతో దేవాలయ కమిటీ చైర్మన్ మల్ రెడ్డి ప్రతాపరెడ్డి, తిమ్మారెడ్డి గూడెం గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఆయనకు ఆహ్వాన పత్రికను అందించడం జరిగింది, ఈ సందర్భంగా దేవాలయ కమిటీ చైర్మన్ మల్ రెడ్డి ప్రతాపరెడ్డి మాట్లాడుతూ, తిమ్మారెడ్డి గూడెం గ్రామంలో నూతనంగా నిర్మించిన పార్వతి సమేత రామలింగేశ్వర స్వామి దేవాలయ ప్రతిష్టాపన మహోత్సవాలు మే 4 వ తేదీ సోమవారం నుండి 6వ తేదీ బుధవారం వరకు నిర్వహించడం జరుగుతుందని, 6వ తేదీన దేవాలయం నందు స్వామి వారి నూతన విగ్రహాల ప్రతిష్టాపన కార్యక్రమం మరియు మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నామని, ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరు కావలసిందిగా మాజీ మంత్రి ,బిఆర్ఎస్ పార్టీ శాసనసభ ఉపనేత తన్నీరు హరీష్ రావును ఆహ్వానిస్తూ వారికి నేడుశుభ ఆహ్వాన పత్రికను అందించడం జరిగిందని, వారు తప్పకుండా గ్రామంలో జరిగే స్వామివారి విగ్రహ ప్రతిష్టాపన మహోత్స కార్యక్రమాలకు హాజరవుతానన్నారని ఆయన తెలిపారు, ఈ కార్యక్రమంలో గ్రామ బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు గోవింద రెడ్డి, నరేశ్, సీతారామ రెడ్డి, సత్తిరెడ్డి, సత్యనారాయణ రెడ్డి,షేక్ సైదా తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలోజనగణనకార్యక్రమాన్ని సమర్ధవంతంగా నిర్వహించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలి

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**జయశంకర్ భూపాలపల్లి మీడియా టుడే జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 25** జిల్లాలో జనగణన కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించేందుకు అవసరమైన చర్యలు చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. జనగణన కార్యక్రమంలో భాగంగా మొదటి దశ అయిన గృహ లెక్కింపు మరియు గృహ వసతి గణన11.05.2026 నుండి 09.06.2026 వరకు నిర్వహించబడనుందని తెలిపారు.ఈ ప్రక్రియకు ముందుగా ప్రజలకు సౌలభ్యం కల్పించేందుకు స్వీయ లెక్కింపు సదుపాయాన్నిhttps se.census. gov.in వెబ్ పోర్టల్ ద్వారా 26.04.2026నుండి 10.05.2026 వరకు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు.జిల్లా ప్రజలందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకొని తమ గృహ, కుటుంబ వివరాలను స్వయంగా నమోదు చేసుకోవాలని ఆయన సూచించారు.ఈ సందర్భంగా ప్రజలుఇంటి సభ్యుల వివరాలను స్వయంగా నమోదుచేసు కోవడానికి ఇది సులభమైన మరియు వేగవంతమైన విధానమని అన్నారు. మొబైల్ ఫోన్, కంప్యూటర్ లేదా ఇంటర్నెట్ సౌకర్యం ఉన్న ఏ పరికరం ద్వారానైనా నమోదు చేసుకోవచ్చుని సూచించారు.నమోదు పూర్తయిన తర్వాత ఒక యూనిక్ కోడ్ వస్తుందని, దీనిని తదుపరి గణనాధికారి కి చూపించాలన్నారు. స్వీయ లెక్కింపులో పాల్గొనడం ద్వారా జనగణన ప్రక్రియ



వేగవంతం అవుతుందని తెలిపారు.జిల్లాలోని ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ ఉద్యోగులు,యువత,మహిళా సంఘాలు ,స్వయంసహాయక సంఘాలు,బ్యాంకు ఉద్యోగులు, ప్రభుత్వ రంగ ఉద్యోగులు, ఇతర వర్గాల ప్రజలు ఈ కార్యక్రమంలో ఉత్సాహంగాపాల్గొని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. జిల్లాప్రజలందరూ 26.04.2026 నుండి 10.05.2026 వరకు స్వీయ లెక్కింపులో తప్పనిసరిగా పాల్గొని జనగణన 2027 కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సూచించారు.

# ఆర్టీసీ విలీనంపై హర్షం ప్రకటించిన జర్రిపోతుల అంజిని



**నేలకొండపల్లి ఏప్రిల్ 25 మీడియా టుడే** తెలంగాణ ఆర్టీసీ కార్మికుల దశాబ్దాల కలను నెరవేరుస్తూ ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడం,11% పీఆర్సీ ప్రకటించడంతో పాటు అన్ని డిమాండ్లను నెరవేర్చిన రాష్ట్ర ప్రభుత్వానికి తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి జెర్రిపోతుల అంజని.కృతజ్ఞతలుతెలిపారు. ఆర్టీసీ కార్మికుల సమస్యలను పరిష్కరించి నందుకు తెలంగాణరాష్ట్రముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ల కు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఆర్టీసీ కార్మిక సోదరులకు ఇది చరిత్రత్మకమైన రోజుగా అంజని అభివర్ణించారు. ఆర్టీసీ కార్మికులను మోసం చేసిన గత పాలకుల కళ్ళు తెరిపించిన రోజు అనిఅన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవ,డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సహకారం, రవాణా మంత్రి పొన్నం ప్రభాకర్ కృషితో నేడు ఆర్టీసీ విలీనం, 11%పీఆర్సీసాకారమైందన్నారు . ఇది కార్మిక పక్షపాత ప్రభుత్వానికి నిదర్శనం.దశాబ్దాలుగా కన్నీళ్లు పెట్టుకున్న ఆర్టీసీ కుటుంబాల్లో నేడుకాంగ్రెస్ప్రభుత్వంవెలుగులు. నింపిందని.కార్మికుల ఉసురు పోసుకున్న వాళ్లకు ఇది చెంపపెట్టు అని అన్నారు.మా ప్రభుత్వం ఎప్పుడూ కార్మికుల పక్షానే ఉంటుందని అన్నారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం అంటే కార్మికులకు ఉద్యోగ భద్రత.11% పీఆర్సీ అంటే వారి పిల్లల భవిష్యత్తు. వారి కుటుంబ భవిష్యత్తు బాగుంటుందని అంజని చెప్పారు.

# రాజన్న గోశాలకు వరిగడ్డి వితరణ

**ఏఎస్సై దేవేందర్ రెడ్డి - 342 గడ్డి కట్టలు అందజేత**



**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మీడియా టుడే , ఏప్రిల్ 25:** వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం గోశాలలోని మూగజీవాల పట్ల గంభీరావుపేట పోలీస్ స్టేషన్ ఏఎస్సై గూడ దేవేందర్ రెడ్డి తన మానవత్వాన్ని చాటుకున్నారు.శనివారం ఆయన గోశాలను సందర్శించి, పశువుల మేత కోసం సుమారు 342 వరిగడ్డి కట్టలను విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ.. నోరు లేని మూగజీవాలను సంరక్షించుకోవాల్సిన బాధ్యత సమాజంలో ప్రతి ఒక్కరిపై ఉందన్నారు .ముఖ్యంగా వేసవి కాలంలో పశువులకు ఆహారం, నీటి ఎద్దడి కలగకుండా చూడాలని, తన వంతు చిన్న సహాయంగా ఈ వరిగడ్డిని అందజేసినట్లు తెలిపారు.గతంలో కూడా పలుమార్లు గోశాలకు వితరణ చేసినట్లు ఆయన గుర్తు చేస్తూ, శక్తి ఉన్నవారు గోశాలల నిర్వహణకు తమ వంతు సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. పోలీస్ అధికారిగా విధి నిర్వహణలో ఉంటూనే, సామాజిక స్పృహతో ఆయన చేసిన ఈ కార్యక్రమాన్ని పలువురు అభినందించారు.

# భారత కీర్తిని ప్రపంచానికి చాటిన కీత శ్రీనివాసరావు

**పెరిక సంఘం జిల్లా నాయకులు పత్తిపాటి జనార్దన్ రావు**



**కోదాడ, ఏప్రిల్ 25 (మీడియా టుడే)–:** "సాధనమున పనులు సమకూరుదు ధరలోన" అనే సూక్తిని నిజం చేస్తూ, తెలంగాణ రాష్ట్రంలోని సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్ మండలానికి సమీపంలోని కరక్కాయల గూడెం గ్రామానికి చెందిన శ్రీ కీత శ్రీనివాసరావు ప్రపంచ స్థాయిలో అద్భుత ప్రతిభను ప్రదర్శించారు.థాయిలాండ్ దేశంలో ఏప్రిల్ 17 నుండి 19 వరకు జరిగిన వరల్డ్ మాస్టర్స్ ఛాంపియన్‌షిప్––2026 అంతర్జాతీయ పోటీలలో భారతదేశానికి ప్రాతినిధ్యం వహిస్తూ, తన జట్టుకు సారథ్యం వహించారు. అథ్లెటిక్స్, యోగా, స్విమ్మింగ్ అనే మూడు విభిన్న విభాగాల్లో పాల్గొని మూడు గోల్డ్ మెడల్స్ మరియు ఒక బ్రాంజ్ మెడల్ సాధించి దేశానికి గర్వకారణమయ్యారు.బాల్యం నుంచే స్విమ్మింగ్ పై ఆసక్తిబాల్యం నుంచే స్విమ్మింగ్ పై మక్కువ పెంచుకున్న ఆయన, కరక్కాయల గూడెం పెద్ద కలవా మరి ఊరి బావులుబేతవోలు చెరువు, నర్సాపూర్ చెరువు, మట్టపల్లి కృష్ణానది, వేదాద్రి కృష్ణానందిబాసర గోదావరి, రాజమండ్రి గోదావరి, కొవ్వూరు గోదావరి, విజయవాడ కృష్ణా నదుల్లో స్విమ్మింగ్ లో నైపుణ్యం సాధించారు. అనంతరం ఉస్మానియా విశ్వవిద్యాలయంలో జాతీయ అంతర్జాతీయ స్విమ్మర్ ల తో పోటీ పడి విజయం సాధించి స్విమ్మింగ్ కోచ్‌గా సేవలందించారు. యోగాసనాల్లో అద్భుత ప్రతిభస్విమ్మింగ్ తో పాటు యోగాసనాల్లో కూడా అసాధారణ ప్రతిభ కనబరిచిన కేఎస్ రావు సర్టిఫికెట్ కోర్స్ ఇన్ యోగ జి ఆర్ ఆర్‌సిడి ఈ లో పీజీ డిప్లొమా, తెలుగు యూనివర్సిటీ లో పూర్తి చేసిప్రస్తుతం నాగార్జున యూనివర్సిటీ లో ఎమ్మెస్సీ యోగ చేస్తున్నారు. నీటి మీద కూడా యోగాసనాలు చేయగల అరుదైన నైపుణ్యం కలిగిన ఆయన, లండన్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం సంపాదించారు. కఠిన సాధన – విజయానికి పునాదిప్రతిరోజూ ఉదయం 3 గంటలకు లేచి కోదాడ నుండి బేతవోలు వరకు ప్రయాణించి చెరువుల్లో ఈత సాధన, అనంతరం గంటన్నర పాటు యోగాసనాలు, తిరిగి మధ్యాహ్నం ప్రాక్టీస్ ఈ కఠోర సాధన ఆయన విజయానికి మూలం.

**అనుకోని అవరోధం తల్లి అనారోగ్యం**

అంతర్జాతీయ పోటీలకు సన్నద్ధమవుతున్న సమయంలో ఆయన తల్లి శ్రీమతి కీత జానకమ్మ తీవ్రమైన అనారోగ్యం కలిగింది. కోదాడ నుంచి హైదరాబాద్ వరకు పలు ఆసుపత్రుల్లో చికిత్స చేయించాల్సి వచ్చింది.ఈ సమయంలో ఆయన పూర్తిగా తల్లికి సేవ చేయడంలో నిమగ్నమయ్యారు. సరైన ఆహారం, నిద్ర లేకపోయినా బాధ్యతను వదల్లేదు.అయినా కూడా జగ్గయ్యపేటలో జరిగిన స్విమ్మింగ్ పోటీల్లో గురువు పాండు రంగారావు ప్రోత్సాహమ్ తో పాల్గొని 1 గోల్డ్ 2 సిల్వర్ 1 బ్రాంజ్‌మెడల్స్ సాధించడం ఆయన పట్టుదలకు నిదర్శనం. మొక్కవోని ధైర్యం అద్భుత విజయంసుమారు 20 రోజులు ప్రాక్టీస్ లేకపోయినా, తనపై నమ్మకం కోల్పోకుండా థాయిలాండ్‌లో జరిగిన పోటీల్లో పాల్గొని:5000మీ స్పీడ్ వాక్ లో గోల్డ్ ఒ 100 మీ స్ప్రింట్ లో బ్రాంజ్స్విమ్మింగ్‌లో 100మీ ఫ్రీ స్టైల్ లో గోల్డ్‌యోగాలో గోల్డ్‌మొత్తంగా 3 గోల్డ్ ౦ 1 బ్రాంజ్ మెడల్స్ సాధించారు. ప్రపంచ స్థాయిలో అరుదైన రికార్డుఅథ్లెటిక్స్, యోగా, ఈత అనే మూడు విభిన్న రంగాల్లో ఒకే వ్యక్తి ప్రతిభ చూపడం ప్రపంచ స్థాయిలో చాలా అరుదైన విషయం. ఇది ఒక ప్రత్యేక రికార్డుగా నిలిచింది. ప్రేరణాత్మక సందేశం"దృఢ సంకల్పం ఉంటే ఎన్ని అవరోధాలు వచ్చినా అధిగమించవచ్చు. సాధన చేస్తే అసాధ్యం అనేది ఏదీ లేదు" అని ఆయన తెలిపారు. మారుమూల గ్రామం నుంచి ప్రపంచ వేదిక వరకు ఎదిగిన ఆయన ప్రయాణం ప్రతి యువతకు ప్రేరణ.మరియు తాను పుట్టిన కరక్కాయలగూడెం గ్రామ గౌరవాన్ని ఆంతర్జాతీయమ్ లో నిలబెట్టడం అద్భుతమైన ఫీల్ గా భావిస్తున్నారు. ఈ సందర్భంగా పెరికి సంఘం జిల్లా నాయకులు శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో పెరిక సంఘం జిల్లా నాయకులు బొలిశెట్టి కృష్ణయ్య, బత్తిని కృష్ణ, బచ్చు అశోక్, కోదాడ గ్రంథాలయ మాజీ చైర్మన్ రహీం తదితరులు పాల్గొన్నారు.

Printed, Published, Editor and owned by K.Koteshwar Rao, Ph.9052477378,#6-1-106, 1st Floor, shop No. 13&14&, near Post office Khairatabad, Hyderabad-04, T.S. RNI No. APTEL/2013/54465, Volme: 12, Issu:103

## నడిగూడెంలో పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ గారికి మైనార్టీ నాయకులు ఘన స్వాగతం

**నడిగూడెం, ఏప్రిల్ 25 ( మీడియా టుడే):**



సామాజిక పోరాట యోధుడు, పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ గారికి నడిగూడెం మండల కేంద్రంలో ఘన సన్మానం జరిగింది. సిరిపురంలో జరగనున్న బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి వెళ్తున్న క్రమంలో, నడిగూడెం వద్ద ఆయనకు స్థానిక మైనార్టీ నాయకులు శాలువతో సత్కరించారు .ఇట్టి కార్యక్రమంలో . ఎస్ కే నజిరుద్దీన్.మహమ్మద్ రఫీ ఎస్కే జానీ తదితరులు పాల్గొన్నారు

## చక్రు తండలో రాత్రి వేళ బంగారు గొలుసు దొంగతనం

**మీడియా టుడే (మహబూబాబాద్ జిల్లా ఏప్రిల్ 25)**

మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం పరిధిలోని చక్రు తండ గ్రామంలో రాత్రి వేళ దొంగతనం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన లకావత్ ద్వాలి (50), భర్త పిచ్యా, వ్యవసాయం చేసుకుంటూ జీవిస్తున్న ఆమె 24వ తేదీ రాత్రి భోజనం అనంతరం ఇంటి బయట మిర్చి పంటకు కాపలాగా మంచం వేసుకుని నిద్రించింది.ఈ క్రమంలో 25వ తేదీ తెల్లవారుజామున సుమారు 1 గంట సమయంలో అనుమానాస్పద శబ్దం వినిపించడంతో లేచి చూసింది. ఆ సమయంలో గుర్తు తెలియని వ్యక్తి అక్కడి నుంచి పారిపోతుండగా గమనించింది. వెంటనే తన మెడలో ఉన్న రెండు వరుసల బంగారు పుస్తెల తాడు గల్లంతైనట్లు గుర్తించింది.ప్రాథమిక సమాచారం ప్రకారం, ఒక వ్యక్తి సంఘటనా స్థలం నుంచి పారిపోతుండగా, సమీప రోడ్డుపై మరో వ్యక్తి ఉండగా ఇద్దరూ కలిసి పరారైనట్లు తెలుస్తోంది. దొంగిలించబడిన బంగారు పుస్తెల తాడు సుమారు 2 తులాలు 5 గ్రాముల బరువుగా అంచనా వేస్తున్నారు.ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. నిందితులను గుర్తించేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి, సమీప ప్రాంతాల్లో సీసీటీవీ ఫుటేజీలను పరిశీలిస్తున్నారు.రాత్రి సమయంలో అపరిచిత వ్యక్తుల సంచారంపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద వ్యక్తులు గమనించినట్లయితే వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని గూడూరు ఎస్ ఐ గిరిదర్ రెడ్డి సూచించారు.

## విద్యాసభల పోస్టర్ ఆవిష్కరణ



**నడిగూడెం ,ఏప్రిల్ 25 (మీడియా టుడే):**

ఈ నెల 30 వ తేదీన హైదరాబాద్ లో జరగనున్న విద్యాసభల పోస్టర్ ను ఆవిష్కరించడం జరిగినది కార్యక్రమం లో TPTF జిల్లా అధ్యక్షులు రాపర్తి రామనర్సయ్య విశ్రాంత ఉపాధ్యాయులు యం డి జానిమియా యం డి మౌలానా శ్రీనివాసరెడ్డి ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## నడిగూడెంలో జనాభా లెక్కల లో భాగంగా ఎన్యుమరేటర్లకు ముగిసిన శిక్షణ



**నడిగూడెం, ఏప్రిల్ 25 ( మీడియా టుడే):**

మండలంలోని ప్రభుత్వ ఉద్యోగులకు 2027 జనాభా లెక్కల పై అవగాహన సదస్సు జరిగింది ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సూరయ్య మాట్లాడుతూ ప్రభుత్వ శాఖలలో పనిచేసే ఉద్యోగులందరూ తమతోపాటు తమ కుటుంబ సభ్యుల వివరాలు అన్నింటిని తేదీ: 26.04.2026 నుండి 10.05.2026 లోగా గవర్నమెంట్ వెబ్సైట్ ద్వారా పొందుపరచుకోవాలని తాసిల్దార్ సూరయ్య చెప్పారు, భారత ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా నిర్వహించబోయే జనాభా లెక్కలను విజయవంతం చేయాలని వారు కోరారుత్వరలో జరగబోయే జనాభా లెక్కల పై అవగాహన చేపట్టవలసిన చర్యలు విధివిధానాలపైన ట్రైనర్ రామదాసు శిక్షణ ఇచ్చారు ఈ కార్యక్రమంలో నడిగూడెం తాసిల్దార్ సూరయ్య, ఎంపీడీవో మల్సూర్ నాయక్, ట్రైనర్స్ రామదాసు, రంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# వరల్డ్ వెటర్నరీ డే

### ముఖ్యఅతిథిగా టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి

**మీడియా టుడే ఖమ్మం ఆర్సీ :**

ఖమ్మం : వరల్డ్ వెటర్నరీ డే సందర్భంగా శ్రీ కృష్ణ గోశాల గొల్లగూడెం లో తెలంగాణ నాన్ గెజిటెడ్ వెటర్నరీ అసోసియేషన్ 4 క్లాస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా ఏర్పాటు చేయడమైనది జరిగింది. ఈ కార్యక్రమంలో టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ ... నోరులేని జంతువులకు పశుసంవర్ధక శాఖ అధికారులు సిబ్బంది చేస్తున్న సేవ ఎంతో గొప్ప దని, ముందస్తుగా సీజన్ బట్టి అనేక రకమైన టీకాలు, వేయించి వాటి ఆరోగ్య సంరక్షణ కొరకు పాటుపడు తున్నారు అన్నారు.4 క్లాస్ జిల్లా అధ్యక్షులు బిక్కు మాట్లాడుతూ మానవాళికి జంతువుల నుండి సంక్రమించే జోనటిక్ వ్యాధుల పట్ల ప్రత్యేకమైన శిబిరాలు ఏర్పాటుచేసి మీరందిస్తున్న సేవలు మరవరానివన్నారు.గోశాల నిర్వహకులు హనుమం తరావు మాట్లాడుతు అంటువ్యాధులు జిల్లా, రాష్ట్ర సరిహద్దులు దాటి వ్యాప్తి చెందకుండా, వీరు చేస్తున్న సేవ అభినందనీయం అని తెలియ చేస్తూ, జంతు సంక్షేమ అభివృద్ధి కొరకు పాటుపడుతున్న ప్రతి ఒక్కరికి వరల్డ్ వెటర్నరీస్ డే శుభాకాంక్షలు,అని తెలియజేశారు. టి ఎన్ జి వి ఏ , 4 క్లాస్




సంఘం తరపునుండి గోశాలకు దాన కట్టలు,ఫీడ్ సప్లిమెంట్స్ అందించి ,నిర్వాహ కులకు శాలువతో సత్కరించుట జరిగింది. ఈ కార్యక్రమంలో టీఎన్జీవోస్ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీధర్ సింగ్ , 4 క్లాస్ సెక్రటరీ వెంకటరమణ, పట్టణ సహ అధ్యక్షులు రఫీ, పాల్గొన్నారు. కార్యక్రమం ఏర్పాటు చేసినటువంటి టి ఎన్ జి వి ఏ జిల్లా అధ్యక్షులు డివి .సత్యనారాయణ ,సెక్రటరీ విజయరాణి, అసోసియేట్ ప్రెసిడెంట్ వాల్యా నాయక్, ట్రెజరర్ నాగేంద్ర కుమార్, జిల్లా బాధ్యులు, సభ్యులు మరియు 4 క్లాస్ జిల్లా అధ్యక్షులు ఇమ్రాన్ ఖాన్, ట్రెజరర్ గిరి, అవుట్సోర్సింగ్ 4 క్లాస్ జిల్లా అధ్యక్షులు సుధాకర్ పాల్గొన్నారు.

## వేసవి శిక్షణ శిబిరాలను విద్యార్థులందరూ సద్వినియోగం చేసుకోవాలీ

**- జిల్లా కలెక్టర్ రాజర్షిషా**

**మీడియా టుడే జిల్లా ప్రతినిధి ఆదిలాబాద్ ఏప్రిల్ 25**

వేసవి శిక్షణ శిబిరాలను విద్యార్థులందరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా బాల కేంద్రం ఆధ్వర్యంలో విద్యార్థుల కోసం నిర్వహించనున్న ఉచిత వేసవి శిక్షణ శిబిరం పోస్టర్లను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ నెల 27 నుండి మే 30 వరకు ప్రతిరోజు సాయంత్రం 4:30 నుండి 7:30 గంటల వరకు ఈ శిక్షణ తరగతులు జరుగుతాయని, కూచిపూడి, జానపద నృత్యం, చిత్రలేఖనం, సంగీతం (లలిత, కర్ణాటక, హిందూస్తానీ), వాయిద్య పరికరాలు (తబల, హార్మోనియం, పియానో), కుట్లు-అల్లికలు మరియు మెహందీ వంటి అంశాలపై శిక్షణా అందించడం జరుగుతుందన్నారు. 5 నుండి 16 సంవత్సరాల లోపు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాల విద్యార్థులు ఈ సువర్ణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు. అనంతరం గత సంవత్సం అక్టోబర్ 5వ తేదీన చెన్నైలోని సివెట్ కళాశాల మైదానంలో వరల్డ్ కరాటే మాస్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ కరాటే విన్యాసాల్లో ఆదిలాబాద్ జిల్లాకు చెందిన మాస్టర్లు మిట్టు దత్తు, గాజుల జగన్నాథ్ రుషి పాల్గొని, 45 నిమిషాల పాటు నిరంతరాయంగా పంచ్‌లు




కురిపించి గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో చోటు సంపాదించినందుకు గాను గిన్నిస్ బుక్ మెమంటోను కలెక్టర్ వారికి అందజేసి ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో ఇంటర్మీడియట్ అధికారి గణేష్ జాదవ్, బాల కేంద్రం ప్రతినిధులు మెట్టు రవి, ఇతర ట్రైనర్ లు, తదితరులు పాల్గొన్నారు.

## నేడుటి ఆర్‌పి ఆధ్వర్యంలో చలో ఇందిరా పార్క్" జరిగే కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

**టిఆర్‌పి జిల్లా అధ్యక్షులు- రవి పటేల్**




**భూపాలపల్లి మీడియా టుడే ఏప్రిల్ 25**

తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఆధ్వర్యంలో "చలో ఇందిరా పార్క్" కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిస్తూ, విద్య హక్కు చట్టం 2009 అమలు కోసం హైదరాబాద్ ఇందిరా పార్క్‌లో భారీ స్థాయిలో ధర్నా నిర్వహించబడుతుందని టిఆర్పి జిల్లా అధ్యక్షులు రవి పటేల్ తెలిపారు . ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అధ్యక్షత వహించనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థుల తల్లిదండ్రులు లక్షలాదిగా హాజరుకానున్నారు.ఈ నేపథ్యంలో భూపాలపల్లి జిల్లా నుండి కూడా భారీగా తరలిరావాలని తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా అధ్యక్షుడు రవి పటేల్ పిలుపునిచ్చారు.ప్రస్తుతం ఎల్కేజీ సీటు పొందాలంటే లక్షల రూపాయలు ఖర్చు చేయాల్సిన పరిస్థితి నెలకొంది. పుస్తకాలు, యూనిఫామ్, బెల్ట్, బూట్లు తదితరాల పేరుతో అధిక ఫీజులు వసూలు చేస్తూ ప్రైవేట్ విద్యాసంస్థలు తల్లిదండ్రులను దోచుకుంటున్నాయి అని ఆయన అన్నారు. ఈ భారాన్ని భరించలేక ప్రజలు అప్పులపాలు అవుతూ, తమ ఆస్తులు అమ్ముకునే దుస్థితి ఏర్పడింది తెలిపారు.ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఈ విద్యా దోపిడీ ఇప్పటికే ఆగిపోయేదని,కానీ పాలకుల అండదండలతో విద్యా మాఫియా రెచ్చిపోతుందని రవి పటేల్ విమర్శించారు. విద్య హక్కు చట్టం--2009ను పూర్తిగా అమలు చేస్తే సామాన్యుడి బిడ్డ కూడా కార్పొరేట్ పాఠశాలలో ఉచితంగా చదువుకునే అవకాశం లభిస్తుందని,ప్రైవేట్ పాఠశాలల ఫీజులపై నియంత్రణ ఏర్పడుతుందని ,విద్యా వ్యవస్థలోజవాబుదారితనం పెరుగు తుందని తెలిపారు.తెలంగాణ సమాజం ఇకనైనా మేల్కొని,పిల్లల విద్య కోసం అప్పులపాలు కావడం ఆపాలని ఆయన పిలుపునిచ్చారు. "చదువు అమ్ముకునే వస్తువు కాదు ఇది ప్రతి బిడ్డ హక్కు" అని స్పష్టం చేశారు.తెలంగాణలో వెంటనే విద్య హక్కు చట్టం అమలు చేయాలని, ప్రైవేట్ విద్యా దోపిడిని అరికట్టాలని, పేదవారి పిల్లలకు నాణ్యమైన ఉచిత విద్య అందే వరకు ఈ పోరాటం కొనసాగుతుందని తెలిపారు.అందువల్ల విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద ఎత్తున నేడు ఉదయం 9 గంటలకు హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద జరిగే ధర్నాకు హాజరై విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. మన హక్కులను సాధించాలంటే మరో ఉద్యమం తప్పదని,అందరం కలసి పోరాడాలని రవి పటేల్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు ఇనుగాల ప్రణయ్ రాజ్, మడే సంతోష్, వైద్య లక్ష్మణ్, రామ్ చరణ్, రేణుకుంట్ల సునీల్, లక్ష్మణ్ బన్నీ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాజకీయాల్లో కొత్త అధ్యాయానికి శ్రీకారం

**- కల్వకుంట్ల కవితకు మద్దతుగా హరి బోలి నుంచి జన ప్రవాహం**

**- రాకేష్ గైక్వాడ్ పిలుపుతో ఉప్పొంగిన ప్రజా శక్తి - కొత్త పార్టీతో మార్పుల దిశగా నిర్ణాయక అడుగులు**

**ఉప్పల్, ఏప్రిల్ 25 (మీడియా టుడే ప్రతినిధి):**

హరి బోలి డివిజన్ నుంచి రాకేష్ గైక్వాడ్ ఆధ్వర్యంలో కల్వకుంట్ల కవిత నాయకత్వంలో నిర్వహించిన పార్టీ ఆవిర్భావ సభకు భారీగా ప్రజలు తరలివచ్చారు. మేడ్చల్ జిల్లా మునిరాబాద్‌లోని అద్వేయ కన్వెన్షన్‌లో జరిగిన ఈ సభ ఉత్సాహభరితంగా సాగింది.ఈ సందర్భంగా రాకేష్ గైక్వాడ్ మాట్లాడుతూ, తెలంగాణ ఆడబిడ్డగా పేరుగాంచిన కవిత ఆధ్వర్యంలో ఏర్పడుతున్న కొత్త పార్టీ ప్రజల ఆశయాలకు ప్రతిరూపంగా నిలుస్తుందని తెలిపారు. బడుగు, బలహీన వర్గాలకు అండగా నిలిచే నాయకత్వానికి ప్రజలు మద్దతు ఇవ్వాలని పిలుపునిచ్చారు.తెలంగాణ రాజకీయాల్లో త్వరలోనే మార్పుల గాలి వీచనుందని, ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఈ కొత్త రాజకీయ ప్రయాణం ముందుకు సాగుతుందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో అనిల్ కుమార్, రాజు, కుమార్, నితిన్, రవికుమార్, నవీన్, మాణిక్, దయానంద్, కృష్ణ, సాయి, షండే, అర్చన, గణేష్, దివ్యవాణి, అరుణ తదితరులు పాల్గొన్నారు.



# 'తెలంగాణ రాష్ట్ర సేన' ఆవిర్భావం

కవిత సంచలన నిర్ణయం

**టీఆర్ఎస్ 'పాంచజన్యం' హామీలు - ఉచిత విద్య, ఉచిత వైద్యం నుంచి 4 లక్షల ఉద్యోగాల దాకా ప్రకటన**

**బీఆర్ఎస్‌పై ఘాటు విమర్శలు - సామాజిక తెలంగాణ లక్ష్యంగా కొత్త పార్టీ**

**కేసీఆర్ నాయకత్వంపై అసంతృప్తి - రాజకీయాల్లో కొత్త అజెండా**






**మీడియా టుడే,మేడ్చల్ జిల్లా ప్రతినిధి, (ఏప్రిల్ 25):**
తెలంగాణ రాజకీయాల్లో కీలక పరిణామం చోటుచేసుకుంది. మాజీ ఎంపీ కల్వకుంట్ల కవిత కొత్త రాజకీయ పార్టీని ప్రకటించారు. "తెలంగాణ రాష్ట్ర సేన"గా నామకరణం చేసిన ఈ పార్టీని మేడ్చల్ జిల్లా మునీరాబాద్‌లో నిర్వహించిన భారీ సభలో అధికారికంగా ప్రకటించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణలోని అన్ని జిల్లాలనుంచి జాగృతి కార్యకర్తలు, శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

**ఉద్యమ స్ఫూర్తి... జాగృతి పాత్ర ప్రశంస:**
కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడిన కవిత, తెలంగాణ ఉద్యమంలో ఎదుర్కొన్న కష్టాలను గుర్తు చేశారు. తెలంగాణ జాగృతి ఉద్యమకారులు కష్టకాలంలో కాగడా వలె వెలుగునిచ్చారని, సాంస్కృతిక విలువలను కాపాడి తెలంగాణ భావజాలాన్ని నిలబెట్టారని పేర్కొన్నారు.

**బీఆర్ఎస్‌పై తీవ్ర విమర్శలు:**
రాష్ట్ర ఆవిర్భావం తర్వాత ప్రజలు ఆశించిన లక్ష్యాలు నెరవేరలేదని కవిత ఆవేదన వ్యక్తం చేశారు. మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు నాయకత్వంపై తీవ్ర విమర్శలు గుప్పిస్తూ, "ఆనాటి కేసీఆర్ వేరు... ఇప్పటి కేసీఆర్ మారిపోయారు" అని వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ ప్రజల ఆకాంక్షలను అర్థం చేసుకోలేకపోయిందని ఆరోపించారు.

**ప్రజా సమస్యలపై ఆవేదన:**
"తెలంగాణ వస్తే సంకెళ్లు తెగిపోతాయని అనుకున్నాం... కానీ రైతులకు బేడీలు పడ్డాయి. ఇసుక దందా వల్ల దళితులు నష్టపోయారు" అంటూ ప్రభుత్వ విధానాలను తీవ్రంగా విమర్శించారు.

**తప్పులకు క్షమాపణ... కొత్త దిశగా ప్రయాణం:**
పాత పాలనలో తాను కూడా భాగస్వామ్యమని అంగీకరించిన కవిత, ప్రజలను క్షమించాలని కోరారు. "క్షమాపణతో సరిపోదు... ఇకపై సామాజిక తెలంగాణ కోసం కష్టపడాలి" అంటూ తన సంకల్పాన్ని వ్యక్తం చేశారు.

**టీఆర్ఎస్ 'పాంచజన్యం' హామీలు:**
తెలంగాణలోని మూడు ప్రధాన పార్టీలు అధర్మం, అవినీతి, బంధుప్రీతితో నిండిపోయాయని ఆరోపించిన కవిత, వాటిపై "పాంచజన్యం" పూరిద్దామని ప్రకటించారు. ప్రస్తుతం తమ పార్టీనే ప్రధాన ప్రతిపక్షమని, రాబోయే రెండేళ్లలో అధికారంలోకి వస్తామని ధీమా వ్యక్తం చేశారు. వచ్చే ఎన్నికల్లో అన్ని నియోజకవర్గాల్లో పోటీ చేస్తామని, జీహెచ్ఎంసీ, ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లోనూ పోటీ చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ఐదు ప్రధాన హామీలను ప్రకటించారు: ఉచిత విద్య ఉచిత వైద్యం రైతే రాజు 4 లక్షల ఉద్యోగాలు సామాజిక తెలంగాణ

**సామాజిక తెలంగాణ లక్ష్యం:**
"పోరాటం మాత్రమే కాదు... రాజకీయ అధికారంతోనే ప్రజలకు నిజమైన న్యాయం చేయగలం" అని కవిత పేర్కొన్నారు. బీఆర్ఎస్ ఆత్మను కోల్పోయిందని, అందుకే తెలంగాణ రాష్ట్ర సేన ఆవిర్భవించిందన్నారు.

**'అమ్మ'లా పాలన చేస్తా:**
తెలంగాణలోని ప్రజలందరికీ తాను అమ్మలా సేవ చేయాలనుకుంటున్నానని కవిత తెలిపారు. అమ్మతనంతో పాలన చేస్తేనే ప్రజల సమస్యలను అర్థం చేసుకుని పరిష్కరించవచ్చని పేర్కొన్నారు.

**భాజపాపై ఘాటు విమర్శలు... సవాల్**
భాజపా తెలంగాణ హక్కుల విషయంలో విఫలమైందని ఆరోపించిన కవిత, ఎంపీల మౌనంపై ప్రశ్నించారు. భద్రాచలం పరిధిలోని గ్రామాల సమస్యపై కేంద్రాన్ని నిలదీశారు. మూడు ప్రధాన పార్టీలపై అలుపెరగని పోరాటానికి సిద్ధం కావాలని కవిత పిలుపునిచ్చారు. సామాజిక తెలంగాణ సాధన కోసం కార్యకర్తలంతా ఐక్యంగా పనిచేయాలని సూచించారు.

# మీడియా విశ్వసనీయతే లక్ష్యం

**అక్రిడిటేషన్‌లో పారదర్శకతకు కట్టుబాటు - అదనపు కలెక్టర్ డి. విజయేందర్ రెడ్డి**

**నకిలీ ధ్రువపత్రాలపై కఠిన చర్యలు - అర్హులకే అక్రిడిటేషన్ కార్డులు జారీ**

**మీడియా టుడే,మేడ్చల్ జిల్లా ప్రతినిధి (ఏప్రిల్, 25):**
మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ మందిరంలో శనివారం నూతన మీడియా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులతో జిల్లా అదనపు కలెక్టర్ డి. విజయేందర్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇటీవల ఎన్నికైన కమిటీ సభ్యులకు ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, అర్హులైన వారికి మాత్రమే అక్రిడిటేషన్ కార్డులు జారీ చేయాలని స్పష్టం చేశారు. ప్రభుత్వం జారీ చేసిన 252 జి.ఓ ప్రకారం అన్ని నియమ నిబంధనలు కచ్చితంగా పాటించాలని ఆదేశించారు. మీడియా ప్రతినిధులు ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు సమర్థవంతంగా చేరవేయడంలో కీలక పాత్ర పోషిస్తారని పేర్కొన్నారు. కమిటీ సభ్యులు బాధ్యతాయుతంగా వ్యవహరించి మీడియా వ్యవస్థపై ప్రజల విశ్వాసాన్ని మరింత పెంపొందించాలని ఆకాంక్షించారు. అక్రిడిటేషన్ ప్రక్రియ పారదర్శకంగా, సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలని, అన్ని అంశాల్లో కమిటీ సభ్యులతో సమన్వయం పాటిస్తూ ముందుకు సాగాలని సూచించారు. అక్రిడిటేషన్ కోసం ఎవరైనా నకిలీ ధ్రువపత్రాలు సమర్పిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. అంతకుముందు కమిటీ సభ్యులు తమ అనుభవాలను పంచుకుంటూ అక్రిడిటేషన్ ప్రక్రియను మరింత




సమర్థవంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు పలు సూచనలు చేశారు. అనంతరం కమిటీ సభ్యులు అదనపు కలెక్టర్ డి. విజయేందర్ రెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మీడియా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు కళ్లేపల్లి రవిచంద్ర, ఎం. మోతే వెంకట్ రెడ్డి, గడ్డమీది బాలరాజు, రామారావు, ప్రసాద్, సిహెచ్. భూపాల్, రాజేష్ రెడ్డి, యూసుఫ్ దిన్, అబుద్ స్వామి, జిల్లా పౌర సంబంధాల అధికారి స్వర్ణలత, నాగాంజలి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అతివేగ కారు ఢీకొని మేస్త్రికి తీవ్ర గాయాలు



**మీడియా టుడే (మహబూబాబాద్ జిల్లా ఏప్రిల్ 25)**
మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం పరిధిలో రోడ్డు ప్రమాదం చోటుచేసుకుని ఒక వ్యక్తి తీవ్రంగా గాయపడిన ఘటన వెలుగులోకి వచ్చింది. కొల్లాపురం గ్రామానికి చెందిన చలమల్ల వెంకటేశ్వర్లు (40), వృత్తి రీత్యా మేస్త్రి, తన ద్విచక్ర వాహనం (టూ07నూ7280) పై గూడూరు నుండి స్వగ్రామానికి వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. మధ్యాహ్నం సుమారు 12:30 గంటల సమయంలో గూడూరు సబ్‌స్టేషన్ సమీపంలో వెనుక నుండి వచ్చిన టూ03-జుశ-0227 నంబరు గల ఎరుపు రంగు మారుతి బెలినో కారు అతివేగంగా, నిర్లక్ష్యంగా నడపడంతో వెంకటేశ్వర్లు ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో వెంకటేశ్వర్లు కిందపడిపోయి తలకు తీవ్ర గాయాలు అయ్యాయి. వెంటనే స్థానికులు ఆయనను గూడూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ప్రాథమిక చికిత్స అందించారు. అనంతరం వైద్యుల సూచన మేరకు మెరుగైన చికిత్స కోసం మహబూబాబాద్‌లోని ధరణి హాస్పిటల్‌కు తరలించారు. ప్రమాదానికి కారణమైన కారును నడిపిన వ్యక్తిని భూక్య కిషన్ (తండ్రి: శివరాం), హనుమకొండ నివాసిగా గుర్తించారు. ఈ ఘటనపై వెంకటేశ్వర్లు భార్య లతా ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## "ఎంఎన్ఆర్ఈజీఏ బచావో - మోడీ హటావో" నినాదంతో గ్రామాల్లో ఉధృతమవుతున్న ఉద్యమం



**వరంగల్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 25,మీడియా టుడే.**
మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి' హామీ పథకం (ఎంఎన్ఆర్ఈజీఏ) పేరును "వీబీ-గ్రామ్ జీ"గా మార్చే ప్రయత్నంపై దేశవ్యాప్తంగా వ్యతిరేక స్వరాలు వెల్లువెత్తుతున్న నేపథ్యంలో, కాంగ్రెస్ నాయకుడు Rahul Gandhi పిలుపు మేరకు రాష్ట్రంలో ఉద్యమం వేగం పెరుగుతోంది. ఈ క్రమంలో కేకేసీ రాష్ట్ర చైర్మన్ కౌశల్ సమీర్ ఆదేశాల మేరకు రాష్ట్ర జాయింట్ సెక్రటరీ తుమ్మ రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో, మున్న జానీ, అబ్దుల్ జిలాని తదితర నాయకులు మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండలంలోని పెద్ద నాగారం, కొములంచ, నర్సింహులపురం బంజారా, దాసు తండా, గోల్ తండా గ్రామాల్లో విస్తృత పర్యటన నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సభలను నిర్వహించి, ఉపాధి హామీ పథకాన్ని పరిరక్షించాలని కోరుతూ తీర్మానాలు ఆమోదింపజేశారు. అలాగే ఉపాధి హామీ కూలీల నుండి పెద్దఎత్తున సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ యూత్ కాంగ్రెస్ నాయకుడు సంతోష్, పెద్ద నాగారం ఉప సర్పంచ్ రమేష్, బాబూరావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన తుమ్మ రాజశేఖర్ రెడ్డి, కేంద్రంలో ఉన్న ప్రధాని ఛీుతీవఅతీు వీశీఅఱ నాయకత్వంలోని Bharatiya Janata Party ప్రభుత్వం పేదల సంక్షేమ పథకాలను క్రమంగా బలహీనపరుస్తోందని విమర్శించారు. ఉపాధి హామీ చట్టం పేరును మార్చడం కేవలం రూపాంతరం కాదని, దాని అసలు లక్ష్యాన్ని దెబ్బతీయడానికి చేస్తున్న ప్రయత్నమని ఆరోపించారు "ఎంఎన్ఆర్ఈజీఏ వంటి పథకాలు గ్రామీణ భారతానికి ప్రాణాధారం. అలాంటి పథకాన్ని పేరు మార్చడం, నిధులు తగ్గించడం, కూలీలకు పనులు తగ్గించడం వారి జీవనాధారంపై తీవ్ర ప్రభావం చూపుతుంది" అని అన్నారు. అలాగే కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా విధానాలు అమలు చేస్తూ పేదల హక్కులను హరించడంపై మండిపడ్డారు. ప్రజలను మతాల పేరుతో విడదీసి రాజకీయ లాభాలు పొందే ప్రయత్నాలు దేశ ఐక్యతకు ముప్పని హెచ్చరించారు. ఈ నేపథ్యంలో "ఎంఎన్ఆర్ఈజీఏ బచావో మోడీ హటావో" నినాదంతో గ్రామస్థాయిలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని నాయకులు స్పష్టం చేశారు. గ్రామ సభ తీర్మానాలు, కూలీల సంతకాల సేకరణ ద్వారా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తామని తెలిపారు.

## మాతృ మరణాల నివారణే లక్ష్యం

**డీఎంహెచ్ఓ డా. సీ. ఉమా గౌరి**

**మూడు కేసుల సమీక్ష - వైద్య సిబ్బందికి స్పష్టమైన మార్గదర్శకాలు**



**మీడియా టుడే,మేడ్చల్ జిల్లా ప్రతినిధి (ఏప్రిల్ 25):**
జిల్లాలో మాతృ మరణాలను పూర్తిగా అరికట్టే దిశగా జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ కట్టుదిట్టమైన చర్యలకు శ్రీకారం చుట్టింది. ఈ నేపథ్యంలో శనివారం జిల్లా కలెక్టరేట్ లోని డీఎంహెచ్ఓ కార్యాలయంలో నిర్వహించిన మాతృ మరణాల సమీక్ష సమావేశానికి డీఎంహెచ్ఓ డా. సీ. ఉమా గౌరి అధ్యక్షత వహించారు.

**మూడు ఘటనల లోతైన విశ్లేషణ**
మాతృ మరణాలపై నిర్వహించిన ఈ సమీక్ష (మాతృ మరణాల పరిశీలన)లో ఉప్పల్ పీహెచ్‌సీ పరిధిలోని అమీనా బేగం, శ్రీరంగవరం పీహెచ్‌సీ పరిధిలోని సమీనా ఖాతూన్, కుత్బుల్లాపూర్ పీహెచ్‌సీ పరిధిలోని ఆలమ్ జహాన్ కేసులను విడివిడిగా పరిశీలించారు. ప్రతి కేసులో చోటుచేసుకున్న పరిస్థితులను సమగ్రంగా విశ్లేషిస్తూ, లోపాలను గుర్తించి నివారణ చర్యలపై విస్తృతంగా చర్చించారు.

**ముందస్తు జాగ్రత్తలకే ప్రాధాన్యం**
ఈ సందర్భంగా డా. సీ. ఉమా గౌరి మాట్లాడుతూ, గర్భిణీ స్త్రీలకు సమయానికి వైద్య సేవలు అందించడం అత్యంత కీలకమని పేర్కొన్నారు. ప్రమాద సూచనలను ముందుగానే గుర్తించడం, రిఫరల్ సేవలను సమర్థంగా అమలు చేయడం ద్వారా మాతృ మరణాలను గణనీయంగా తగ్గించవచ్చని తెలిపారు.

**హై రిస్క్ కేసులపై ప్రత్యేక దృష్టి**
ప్రతి పీహెచ్‌సీ, యూపీహెచ్‌సీ కేంద్రాల్లో ప్రసవ అంచనా తేదీ (ఈడీడి) క్యాలెండర్ తప్పనిసరిగా అమలు చేయాలని ఆదేశించారు. హై రిస్క్ గర్భిణీలను ఎరుపు గుర్తుతో గుర్తించి రోజువారీ పర్యవేక్షణ చేయాలని స్పష్టం చేశారు. మాతా శిశు సంరక్షణ కార్డుల ద్వారా గర్భిణీల ఆరోగ్య పరిస్థితిని క్రమం తప్పకుండా పరిశీలిస్తూ, రక్తహీనత వంటి సమస్యలను ముందుగానే గుర్తించి తక్షణ చికిత్స అందించాలని సూచించారు.

**గృహ సందర్శనలతో సేవల మెరుగుదల**
గృహ సందర్శనల ద్వారా గర్భిణీలకు మెరుగైన వైద్య సేవలు అందించడం, పోషకాహారం, సాధారణ ప్రసవాలపై అవగాహన కల్పించడం ద్వారా మాతృ మరణాలను నివారించవచ్చని డీఎంహెచ్ఓ స్పష్టం చేశారు. జిల్లాలో వైద్య సిబ్బంది అంతా సమన్వయంతో పనిచేసి మాతృ మరణాల నివారణలో కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో కార్యక్రమ అధికారి డా. గీతా, ఉప జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి డా. సత్యవతి, గైనకాలజీ నిపుణురాలు డా. మాధవిలత, ఉప జిల్లా ఎపిడెమియాలజీ అధికారి వసంత, సునందతో పాటు పీహెచ్‌సీ వైద్యాధికారులు డా. స్వర్ణలత, డా. ప్రతిభ గాయత్రి, డా. సౌశీల్య, పర్యవేక్షకులు, ఆరోగ్య సహాయకులు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

Printed, Published, Editor and owned by K.Koteshwar Rao, Ph.9052477378,#6-1-106, 1st Floor, shop No. 13&14&, near Post office Khairatabad, Hyderabad-04, T.S. RNI No. APTEL/2013/54465, Volme: 12, Issu:103